

KADILIMCHE VAARTHA Telugu daily

# కదిలించే వార్త

తెలుగు దినపత్రిక

TV6 NATIONAL NEWS CHANNEL

బ్యూరో చీఫ్ జోడు రమేష్ కుమార్, కడప జిల్లా, అన్నమయ్య జిల్లా సంపుటి : 11 సంచిక : 264 బుధవారం 23 సెప్టెంబర్ 2026 పేజీలు 8 వెల : 05

Published From Kadapa : Circulated at | Ananthapuram | Tirupati | Vishakapatnam | Tadepalligudem | Guntur | Kurnool | Nellore | Srikakulam | Rajamahendravaram | Vijayawada | Ongole | Chittore | Khammam | Hyderabad | Mahabubnagar

# ఆర్థిక కేంద్రంగా కుప్పం అభివృద్ధి



- ఎకనామిక్ హబ్‌గా కుప్పాన్ని అభివృద్ధి చేస్తాం
- కుప్పం అభివృద్ధిలో మరో మైలురాయి..
- దాదర్--పుదుచ్చేరి ఎక్స్‌ప్రెస్‌కు అదనపు హాల్ట్ ప్రారంభించిన చంద్రబాబు
- మొత్తంగా కుప్పంలో దాదర్--పుదుచ్చేరి, వాస్కోడగామ--వేళంగిణి ఎక్స్‌ప్రెస్ రైళ్లకు హాల్ట్‌ల ప్రారంభంతో రైల్వే సౌకర్యాల విస్తరణలో మరో ముందడుగు

**కుప్పం**

కుప్పం ప్రజలకు రైల్వే ప్రయాణ సౌకర్యాలను మరింత మెరుగుపరిచే దిశగా మరో కీలక అడుగు పడింది. దాదర్–పుదుచ్చేరి ఎక్స్‌ప్రెస్‌కు కుప్పంలో అదనపు హాల్ట్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రారంభించారు. ఈ సందర్భంగా రైల్వే స్టేషన్‌లో ప్రయాణికులతో మాట్లాడిన సీఎం.. వారి సమస్యలు, విజ్ఞప్తులను స్వీకరించారు. భవిష్యత్తులో మరిన్ని రైళ్లకు హాల్ట్‌లు కల్పించడంతో పాటు కుప్పాన్ని ఆర్థిక, పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తామని వెల్లడించారు. కుప్పం ప్రజలకు రైల్వే ప్రయాణ - మిగతా3లో

## పార్లమెంట్‌లో కొత్త రికార్డు

- 40 రోజులైనా ముగియని సెషన్
- కేంద్రం ప్లాన్ ఏంటి?
- ఆగస్టు 13న నిరవధికంగా వాయిదా పడ్డ లోక్‌సభ, రాజ్యసభ
- సాధారణంగా మూడు, నాలుగు రోజుల్లోనే ప్రొరోగ్ అయ్యే సమావేశం
- 40 రోజులుగా అధికారికంగా ముగింపు ప్రకటన లేకపోవడం ఇదే తొలిసారి





## ఉగ్రవాదంపై ప్రకటనలు కావు చర్యలు ముఖ్యం

- పాకిస్థాన్‌పై భారత్ కీలక వ్యాఖ్యలు
- బంగ్లాదేశ్‌తో సంబంధాలపైనా ప్రకటన
- సరిహద్దు ఉగ్రవాదానికి సంబంధించి భారత విదేశాంగ శాఖ కీలక వ్యాఖ్యలు

# అక్టోబర్ 1న తుది జాబితా




- మున్సిపల్ ఎన్నికల రిజర్వేషన్ల కోసం గుర్తింపు ప్రక్రియ
- 9 రోజుల పాటు నిర్వహణ
- మున్సిపల్ ఎన్నికలకు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మహిళా ఓటర్ల రిజర్వేషన్ల కోసం గుర్తింపు ప్రక్రియ
- రేపట్నుంచి నుంచి 9 రోజుల పాటు ప్రక్రియ నిర్వహణకు మున్సిపల్ శాఖ ఉత్తర్వులు జారీ

**అమరావతి**

ఆంధ్రప్రదేశ్‌లో మున్సిపల్ ఎన్నికల నిర్వహణ దిశగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మహిళా ఓటర్ల రిజర్వేషన్ల గుర్తింపు ప్రక్రియ రేపటి (సెప్టెంబర్ 23) నుంచి ప్రారంభం కానుంది. ఈ మేరకు మున్సిపల్ శాఖ ముఖ్యకార్యదర్శి సురేశ్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. తొలి విడతగా రాష్ట్రంలోని 12 నగరపాలక సంస్థలు, 29 మున్సిపాలిటీలు/నగర - మిగతా3లో



# టీడీపీకి సేవే లక్ష్యం

- డేట్, టైమ్ ఫిక్స్ చేసుకొని మాట్లాడుకుందాం.. మంత్రి నారా లోకేశ్ సవాల్
- ఎక్కడున్నా పట్టుకొచ్చి జైల్లో వేస్తామని హెచ్చరిక..
- డీఎస్సీ, ఏపీపీఎస్సీ, కల్తీ మద్యంపై చర్చకు సిద్ధమని వెల్లడి
- 150 రోజుల్లో 16 వేల టీచర్ పోస్టులు భర్తీ చేశామన్న లోకేశ్
- కార్యకర్తల కోసం ప్రమాద బీమా, రూ.175 కోట్ల సాయం

**అమరావతి**

ఉపాధ్యాయులపై దాడికి పాల్పడిన వారిలో ఏ ఒక్కరినీ వదిలిపెట్టబోమని టీడీపీ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేశ్ స్పష్టం చేశారు. ఏపీలోనే కాదు.. అండమాన్, ఆస్ట్రేలియాలో ఉన్నా పట్టుకొచ్చి జైల్లో వేస్తామని హెచ్చరించారు. తనపై కోపం ఉంటే నేరుగా తనతో తేల్చుకోవాలని అన్నారు. డేట్, టైమ్ ఫిక్స్ చేసుకుని మాట్లాడుకుందామని చెప్పారు. డీఎస్సీతో పాటు ఏపీపీఎస్సీ, కల్తీ మద్యంపై కూడా చర్చిద్దామని సవాల్ చేశారు. తమది నీతి, నిజాయతీలతో బతికిన కుటుంబమని లోకేశ్ అన్నారు. చంద్రబాబుపై తప్పుడు కేసులు పెట్టి 53 రోజులు జైలులో పెట్టారని చెప్పారు. ఆయనపై పెట్టిన ఒక్క కేసు కూడా నిలబడలేదని పేర్కొన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడే భయపడలేదని, ఇప్పుడు ఎందుకు భయపడతామని ప్రశ్నించారు. జగన్‌పై విమర్శలు చేస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు. ఐదేళ్లలో ఒక్క డీఎస్సీ ప్రకటించలేదని, ఒక్క జాబ్ క్యాలెండర్ ఇవ్వలేదని లోకేశ్ విమర్శించారు. బాబు తొలి సంతకం డీఎస్సీపైనే చేశారని తెలిపారు. దాన్ని ముందుకు సాగనీయకుండా వైసీపీ నాయకులు 300 కేసులు వేశారని చెప్పారు. 150 రోజుల్లో 16 వేల టీచర్ పోస్టులు భర్తీ చేశామని పేర్కొన్నారు. వారికి అమరావతిలో - మిగతా3లో




## భారత్- ఒపెక్ చమురు బంధం మరింత బలోపేతం

- ఢిల్లీలో ఉన్నత స్థాయి చర్చలు విజయవంతం!
- ఢిల్లీలో విజయవంతంగా ముగిసిన భారత్
- ఒపెక్ 7వ ఉన్నత స్థాయి ఇంధన చర్చలు
- చమురు మార్కెట్లో స్థిరత్వం, ఇంధన భద్రతపై సమావేశం
- పరస్పర సహకారానికి అంగీకారం!



## రామమందిరంలో 105 సార్లు విరాళాల చోరీ



## కోస్తాంధ్రకు భారీ వర్ష ముప్పు

హెచ్చరికలు జారీ చేసిన హోంమంత్రి

బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం ముప్పు పొంచి ఉండటంతో రాష్ట్ర విపత్తుల నిర్వహణ శాఖ అప్రమత్తమైంది

కోస్తాంధ్రలో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉండటంతో ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టింది.

**అమరావతి**

బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం ముప్పు పొంచి ఉండటంతో రాష్ట్ర విపత్తుల నిర్వహణ శాఖ అప్రమత్తమైంది. కోస్తాంధ్రలో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉండటంతో ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టింది. రాష్ట్ర హోంమంత్రి అనిత పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారు. ప్రభావిత జిల్లాల అధికార యంత్రాంగాన్ని హై అలర్ట్‌లో ఉంచాలని ఆదేశాలు జారీ చేశారు. పశ్చిమ మధ్య, దానిని ఆనుకుని ఉన్న వాయువ్య బంగాళాఖాతంలో ప్రస్తుతం వాయుగుండం కొనసాగుతోంది. ఇది రానున్న 24 - మిగతా3లో

# కూటమి మరింత బలంగా ఉండాలి



- అధికారంలోకి వచ్చాక నాయకుల్లో వేడి తగ్గింది
- కాకినాడ జిల్లా పిఠాపురంలో డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ రెండోరోజు పర్యటించారు
- పిఠాపురంలో రూ.1,500 కోట్లతో అభివృద్ధి పనులకు పవన్ శ్రీకారం
- పిఠాపురం భహిరంగ సభలో ఉపముఖ్యమంత్రి పవన్
- 'పిఠాపురంలో శాశ్వత డంపింగ్ యార్డుకు పరిష్కారం చూపాం
- రోజుకు 72 లక్షల లీటర్ల సామర్థ్యంతో 2 ఎస్‌పీటీల నిర్మాణం చేపట్టాం.

**కాకినాడ**

కాకినాడ జిల్లా పిఠాపురంలో డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ రెండో రోజు పర్యటించారు. ఇందులో భాగంగా రూ.1500 కోట్లతో పలు అభివృద్ధి పనులను ఆయన శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. మంగళవారం ఉదయాన్నే పవన్ తన పర్యటనను ప్రారంభించారు. తొలుత గొల్లప్రోలు మండలం చేబ్రోలులోని శ్రీసీతారామ స్వామి ఆలయాన్ని దర్శించుకున్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం పలు పథకాల లబ్ధిదారుల కు సంబంధిత పత్రాలను అందజేశారు. ఆ తర్వాత ఆర్ఆర్‌బీహె చ్ఆర్ మైదానంలో నిర్వహించిన 'పిఠాపురం నిండుగా.. అభివృద్ధి పండుగ' బహిరంగ సభలో పవన్ పాల్గొన్నారు. 30 మంది మత్స్యకారులకు రక్షణ పరికరాలు అందించారు. నివాస గృహాల క్రమబద్ధీకరణ పట్టాలను లబ్ధిదారులకు అందజేశారు. మత్స్యకారులకు లైఫ్ జాకెట్లు పంపిణీ చేశారు. పదో తరగతిలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ల్యాప్‌టాప్‌లు, విద్యార్థులకు బ్యాగులు ఇచ్చారు. స్వయం సహాయక సంఘాలకు రుణాల చెక్కులు అందించారు. రైతు సంఘం నాయకులు పవన్ కల్యాణ్‌ను కలిసి కృతజ్ఞతలు తెలిపి, నాగలిని - మిగతా3లో

# టీడీపీకి సేవే లక్ష్యం

-మొదటిపేజీ తరువాయి

అపాయింట్‌మెంట్ లెటర్లు ఇచ్చామని అన్నారు. అబద్ధానికి ప్యాంటు, షర్టు వేస్తే వచ్చే రూపమే జగన్ అంటూ లోకేశ్ వ్యాఖ్యానించారు. నిజం చెబితే తల వెయ్యి ముక్కలు అవుతుందనే శాపం ఆయనకు ఉందంటూ విమర్శించారు. 2019 ఎన్నికలకు ముందు నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీల్లో ఏ ఒక్కటీ నెరవేర్చలేదన్నారు. ఇప్పుడు వచ్చి డీఎస్సీలో అవినీతి జరిగిందని ఆరోపిస్తున్నారని చెప్పారు.

టీడీపీలో తెలుగు యువత, తెలుగు మహిళ, తెలుగు విద్యార్థి వంటి అనుబంధ విభాగాలు ఉన్నాయని లోకేశ్ తెలిపారు. ప్రజలకు సేవ చేయడమే తమ నాయకత్వ లక్ష్యమని చెప్పారు. పరిటాల శ్రీరామ్ లాంటి యువ నాయకత్వం పార్టీలో ఉందన్నారు. వైసీపీ నాయకత్వానికి, టీడీపీ నాయకత్వానికి తేడాను ప్రజలు గమనించాలని కోరారు. ఎన్టీఆర్, చంద్రబాబు నేర్పిన క్రమశిక్షణతోనే పార్టీ ముందుకు సాగుతోందన్నారు.

### పార్టీ కార్యకర్తలకు ప్రాధాన్యం

కార్యకర్తే అధినేత నినాదాన్ని ఆచరణలో అమలు చేస్తున్నామని లోకేశ్ చెప్పారు. కార్యకర్తల త్యాగాలను చంద్రబాబు మరువరని అన్నారు. కార్యకర్తల కోసం ప్రమాద బీమా తీసుకొచ్చామని తెలిపారు. రూ.175 కోట్లు కార్యకర్తలకు అందించి ఆదుకున్నామని చెప్పారు. కార్యకర్తల ఆరోగ్యాన్ని చూసుకునే బాధ్యత తనదేనని పేర్కొన్నారు.

### పనిచేస్తే పదవులు వస్తాయి

పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనే వారిని గుర్తిస్తామని లోకేశ్ తెలిపారు. కార్యకర్తలు తాము చేస్తున్న కార్యక్రమాలను మై టీడీపీ యాప్‌లో అప్‌డేట్ చేయాలని సూచించారు. ప్రజల చుట్టూ తిరిగితే పదవులు వెదుక్కుంటూ వస్తాయని అన్నారు. పనిచేయకుండా పదవులు రావాలంటే కుదరదని స్పష్టం చేశారు. పార్టీ ఇచ్చే ప్రతి కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు.

### అప్పర్ పెన్నార్ రైతులకు పరిహారం

కూటమి ప్రభుత్వం ప్రాజెక్టులను ఒక్కొక్కటిగా పూర్తి చేస్తూ వెళ్తోందని లోకేశ్ చెప్పారు. అప్పర్ పెన్నార్ రైతులకు పరిహారం అందజేస్తామని తెలిపారు. ఇరిగేషన్ మంత్రితో మాట్లాడి నిధులు కేటాయిస్తామని అన్నారు. రాప్తాడు ప్రాంతానికి పరిశ్రమలు, ఉద్యోగాలు రావాల్సిన అవసరం ఉందన్నారు. పెట్టుబడులు తీసుకురావడంలో స్థానిక నాయకత్వానికి కూడా బాధ్యత ఉందని చెప్పారు.

### అనంతపురంలో సేవాభావం

అనంతపురం జిల్లాలో సేవాభావం ఉందని లోకేశ్ అన్నారు. లేపాక్షి, నెట్టికంటి ఆంజనేయస్వామి ఆలయం, ప్రశాంతి నిలయం ఉన్న నేలగా అనంతపురాన్ని ప్రస్తావించారు. ఆర్‌డీటీ దశాబ్దాలుగా ప్రజలకు సేవలు అందిస్తోందన్నారు. సేవ చేయాలనే భావన తమలో ఉందని చెప్పారు. అందుకే ఎన్టీఆర్ అనంతపురం జిల్లాను సొంతం చేసుకున్నారని పేర్కొన్నారు.

### పరిటాల కుటుంబంతో అనుబంధం

పరిటాల కుటుంబంతో తమ కుటుంబానికి దశాబ్దాల అనుబంధం ఉందని లోకేశ్ తెలిపారు. అన్యాయం జరిగిన చోట ఎదురొడ్డి నిలబడటం ఇరు కుటుంబాల ధ్యేయమని చెప్పారు. భూస్వాములతో పోరాడి నిరుపేదలకు భూమి పంచారని పరిటాల శ్రీరాములయ్యను గుర్తుచేశారు. పరిటాల రవీంద్ర ఫ్యాక్షన్‌కు ఫుల్‌స్టాప్ పెట్టారని అన్నారు. ఉమ్మడి అనంతపురంలో పలువురు కార్యకర్తలను కోల్పోయామని తెలిపారు.

### రాప్తాడులో కార్యకర్తలకు అండగా

2019 నుంచి 2024 వరకు రాప్తాడులో టీడీపీ కేడర్‌ను ఇబ్బంది పెట్టారని లోకేశ్ ఆరోపించారు. తప్పుడు కేసులు బనాయించారని చెప్పారు. తనపై 23 కేసులు పెట్టారని తెలిపారు. పార్టీ కేడర్‌పై పెట్టిన తప్పుడు కేసులను తొలగించే బాధ్యత తనదేనన్నారు. ఇప్పటికే 80 శాతం తప్పుడు కేసులు తొలగించామని చెప్పారు. కేసులు బనాయించారని చెప్పారు. తనపై 23 కేసులు పెట్టారని తెలిపారు. పార్టీ కేడర్‌పై పెట్టిన తప్పుడు కేసులను తొలగించే బాధ్యత తనదేనన్నారు. ఇప్పటికే 80 శాతం తప్పుడు కేసులు తొలగించామని చెప్పారు.

# ఆర్థిక కేంద్రంగా కుప్పం అభివృద్ధి

-మొదటిపేజీ తరువాయి

సౌకర్యాలను మరింత మెరుగుపరిచే దిశగా మరో కీలక అడుగు పడింది. దాదర్--పుదుచ్చేరి ఎక్స్‌ప్రెస్‌కు కుప్పంలో అదనపు హాల్ట్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రారంభించారు. ఈ సందర్భంగా రైల్వే స్టేషన్‌లో ప్రయాణికులతో మాట్లాడిన సీఎం.. వారి సమస్యలు, విజ్ఞప్తులను స్వీకరించారు. భవిష్యత్తులో మరిన్ని రైళ్లకు హాల్ట్‌లు కల్పించడంతో పాటు కుప్పాన్ని ఆర్థిక, పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తామని వెల్లడించారు.

### కుప్పంలో దాదర్--పుదుచ్చేరి ఎక్స్‌ప్రెస్‌కు అదనపు హాల్ట్

కుప్పం ప్రాంత ప్రజల చిరకాల ఆకాంక్ష నెరవేరింది. రైలు నంబర్ 11005 దాదర్--పుదుచ్చేరి ఎక్స్‌ప్రెస్‌కు కుప్పంలో అదనపు హాల్ట్ కల్పించారు. ఈ హాల్ట్‌ను సీఎం చంద్రబాబు ప్రారంభించి పచ్చజెండా ఊపారు. అదేవిధంగా వాస్కోడ గామ--వేళంగిణి ఎక్స్‌ప్రెస్ రైలు హాల్ట్‌ను కూడా ప్రారంభిం చారు. ఈ అదనపు హాల్ట్‌లతో కుప్పం ప్రజలకు ఇతర ప్రాంతాలకు రాకపోకలు సాగించడం మరింత సులభం కానుంది. ప్రయాణికులకు మెరుగైన రైలు కనెక్టివిటీ అందించడంతో పాటు స్థానిక అవసరాలకు అనుగుణంగా రైల్వే సేవలను విస్తరించేందుకు ఈ చర్యలు దోహదపడనున్నాయి. చంద్రబాబు నాయుడు స్టేషన్‌లో ప్రయాణికులతో మాట్లాడారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పలువురు ప్రయాణికుల నుంచి విజ్ఞప్తులను స్వీకరించారు. అనంతరం మీడియాతో చంద్రబాబు మాట్లాడుతూ కుప్పంలో ప్రస్తుతం 59 రైళ్లకు హాల్ట్‌లు ఉన్నాయని తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని రైళ్లకు హాల్ట్‌లు కల్పించేలా ప్రయత్నాలు చేస్తున్నామని వెల్లడించారు.

### కుప్పాన్ని ఎకనామిక్ హబ్‌గా అభివృద్ధి చేస్తాం

కుప్పం ప్రాంతం క్రమంగా ఎకనామిక్ హబ్‌గా అభివృద్ధి చెందుతోందని చంద్రబాబు తెలిపారు. రైల్వే కనెక్టివిటీని మరింత మెరుగుపరచడం ద్వారా ఈ ప్రాంతానికి ఆర్థికంగా కొత్త అవకాశాలు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు. కుప్పాన్ని ఇతర ప్రాంతాలతో అనుసంధానించి, రాబోయే రోజుల్లో పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని చెప్పారు. మెరుగైన రవాణా సౌకర్యాలు అందుబాటులోకి వస్తే పర్యాటక రంగం అభివృద్ధికి కూడా అవకాశం ఉంటుందని వివరించారు. కుప్పం ప్రాంతంలో రైల్వే సంబంధిత మౌలిక సదుపాయాల అభివృద్ధిపైనా కీలక విషయాలను వెల్లడించారు. గుడిపల్లి రైల్వే స్టేషన్ సమీపంలో రైల్వే ఓవర్ బ్రిడ్జి (ఆర్వోబీ) నిర్మాణానికి భూసేకరణ ప్రక్రియ చేపడుతున్నట్లు తెలిపారు. డీకే పల్లి చెరువు సమీపంలో కూడా ఆర్వోబీ నిర్మాణానికి ప్రతిపాదనలు



పంపిస్తున్నట్లు వెల్లడించారు. ఈ ప్రాజెక్టులు ముందుకు సాగితే స్థానిక ప్రజల రాకపోకలకు మరింత సౌకర్యం కలగనుంది.

బెంగళూరు--చెన్నై నాలుగు వరుసల రైల్వే లైన్: బెంగళూరు--చెన్నై మధ్య నాలుగు వరుసల రైల్వే లైన్ త్వరలోనే అందుబాటులోకి వస్తుందని చంద్రబాబు తెలిపారు. ఈ రైల్వే కనెక్టివిటీ కుప్పం ప్రాంతానికి కూడా ప్రయోజనం చేకూర్చే అవకాశం ఉందని పేర్కొన్నారు. అలాగే కుప్పం నుంచి చిత్తూరుకు రైల్వే కనెక్టివిటీ కల్పిస్తే నేరుగా తిరుపతికి వెళ్లేందుకు అవకాశం ఏర్పడుతుందని వివరించారు. ఈ దిశగా కనెక్టివిటీని మెరుగుపరచడం ద్వారా ప్రయాణికులకు మరిన్ని సౌకర్యాలు అందించవచ్చని తెలిపారు.

కుప్పం ప్రాంతం నుంచి రైల్ కార్గో రవాణాకు కూడా పెద్దఎత్తున అవకాశాలు ఉన్నాయని సీఎం పేర్కొన్నారు. పొగురుపల్లి సమీపంలోని డ్రై పోర్టును రైల్వే కనెక్టివిటీతో అనుసంధానించి కార్గో రవాణాను మెరుగుపరుస్తామని వెల్లడించారు. దీంతో సరకు రవాణాకు మెరుగైన అవకాశాలు కల్పించడంతో పాటు ప్రాంతీయ ఆర్థిక కార్యకలాపాలకు ప్రోత్సాహం లభించే అవకాశం ఉంది. రాబోయే రోజుల్లో రైల్వే కనెక్టివిటీని మరింత విస్తరించే దిశగా ప్రయత్నాలు చేస్తున్నట్లు చంద్రబాబు తెలిపారు. సమీప భవిష్యత్తులో బెంగళూరు నుంచి అమరావతికి వందే భారత్ రైళ్లను నడిపేలా కృషి చేస్తామని వెల్లడించారు. ఈ ప్రతిపాదన కార్యరూపం దాలిస్తే బెంగళూరు, ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి మధ్య ప్రయాణ సౌకర్యాలు మరింత మెరుగుపడే అవకాశం ఉంటుంది.

### కుప్పం అభివృద్ధికి రైల్వే కనెక్టివిటీ కీలకం

మొత్తంగా కుప్పంలో దాదర్--పుదుచ్చేరి, వాస్కోడగామ--వేళంగిణి ఎక్స్‌ప్రెస్ రైళ్లకు హాల్ట్‌ల ప్రారంభంతో రైల్వే సౌకర్యాల విస్తరణలో మరో ముందడుగు పడింది. అదనపు హాల్ట్‌లు, ఆర్వోబీల ప్రతిపాదనలు, కార్గో రవాణా, ఇతర ప్రాంతాలతో రైల్వే అనుసంధానం వంటి అంశాలపై ప్రభుత్వం దృష్టి సారిస్తోంది. కుప్పాన్ని ఆర్థిక కేంద్రంగా, పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో రవాణా మౌలిక సదుపాయాలను మెరుగుపరిచే ప్రయత్నాలు కొనసాగు తున్నాయి. ఈ చర్యలు అమలులోకి వస్తే స్థానిక ప్రజలకు ప్రయాణ సౌకర్యాలతో పాటు వ్యాపార, ఆర్థిక కార్యకలా పాలకు కూడా కొత్త అవకాశాలు ఏర్పడే అవకాశం ఉంది.మౌలిక సదుపాయాలను మెరుగుపరిచే ప్రయత్నాలు కొనసాగు తున్నాయి. ఈ చర్యలు అమలులోకి వస్తే స్థానిక ప్రజలకు ప్రయాణ సౌకర్యాలతో పాటు వ్యాపార, ఆర్థిక కార్యకలా పాలకు కూడా కొత్త అవకాశాలు ఏర్పడే అవకాశం ఉంది.

# లోకల్ పోల్స్‌కు కాంగ్రెస్ రెడీ...

**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో సుదీర్ఘకాలంగా సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న కాంగ్రెస్ పార్టీ, రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను వేదికగా చేసుకుని పూర్వవైభవం సాధించేందుకు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల సారథ్యంలో పార్టీని క్షేత్రస్థాయి నుంచి పునర్నిర్మించే క్రమంలో 10 మంది సీనియర్ నేతలతో కూడిన రాష్ట్ర స్థాయి మానిటరింగ్ కమిటీ ని ఏర్పాటు చేయడం ఆసక్తికరంగా మారింది. ఈ కమిటీకి సీడబ్ల్యూసీ సభ్యుడు, మాజీ పీసీసీ చీఫ్ ఎన్. రఘువీరారెడ్డిని ఛైర్మన్‌గా, మాజీ కేంద్ర మంత్రి జేడీ శీలంను కన్వీనర్‌గా నియమించడం ద్వారా కాంగ్రెస్ తన పాత కాపులను, అనుభవజ్ఞులను మళ్లీ ప్రధాన స్రవంతిలోకి తెచ్చేందుకు తగిన వేదికను సిద్ధం చేసింది.ఈ తాజా నియామకాల్లో ప్రధానంగా ఆకట్టుకుం టున్న అంశం రఘువీరారెడ్డి రీ-ఎంట్రీ. రాష్ట్ర విభజన అనంతరం అత్యంత క్లిష్టమైన పరిస్థితుల్లో పీసీసీ అధ్యక్షుడిగా పార్టీని నడిపిన ఆయన, గత కొంతకాలంగా ప్రత్యక్ష రాజకీయాలకు దూరంగా ఉంటూ ఆధ్యాత్మిక, వ్యవసాయ కార్యక్రమాలకే పరిమితమయ్యారు. అయితే, రాయలసీమతో పాటు రాష్ట్రవ్యాప్తంగా వివాదరహిత నాయకుడిగా, సౌమ్యుడిగా ఆయనకున్న మంచి పేరును వాడుకోవాలని ఏఐసీసీ భావించింది. బిసి, యాదవ సామాజిక వర్గానికి చెందిన సీనియర్ నేతగా, ఉమ్మడి ఏపీలో కీలక మంత్రిత్వ శాఖలు నిర్వహించిన రఘువీరారెడ్డి నాయకత్వం.. సైలెంట్‌గా ఉన్న పాత కాంగ్రెస్ శ్రేణుల్లో నూతన ఉత్సాహాన్ని నింపే అవకాశం ఉంది.ఈ 10 మంది సభ్యుల కమిటీ ప్రాథమిక విధి కేవలం టికెట్ల కేటాయింపు లేదా కార్యాలయ వ్యవహారాలకే పరిమితం కాదు. సీడబ్ల్యూసీ సభ్యుడు గిడుగు రుద్రరాజు, మాజీ కేంద్ర మంత్రులు పల్లంరాజు, కిల్లి కృపారాణి,



తులసిరెడ్డి, షేక్ మస్తాన్ వలి వంటి దిగ్గజాలతో కూడిన ఈ బృందం త్వరలోనే జిల్లాల పర్యటనలకు శ్రీకారం చుట్టనుంది. గత కొన్నేళ్లుగా వైసీపీ, టీడీపీల వైపు వెళ్లిన ద్వితీయ శ్రేణి నేతలను, కాంగ్రెస్‌తో అనుబంధం ఉన్న పాత కుటుంబాలను పరామర్శించడం, తీవ్ర అసంతృప్తితో ఉన్న క్షేత్రస్థాయి శ్రేణులను తిరిగి సొంత గూటికి రప్పించడమే ఈ కమిటీ ప్రధాన లక్ష్యంగా కనిపిస్తోంది.రాజకీయ సమీకరణాల పరంగా చూస్తే, ప్రస్తుతం ఏపీలో తీవ్రమైన అధికార-ప్రతిపక్ష పోరు నెలకొంది. ఓవైపు వైఎస్ఆర్‌సీపీ తమ అభ్యర్థులను నిలబెట్టేందుకు కష్టపడుతున్న తరుణంలో, మరోవైపు కూటమి ప్రభుత్వంపై ఉండే సహజ వ్యతిరేకతను లేదా తటస్థ ఓటు బ్యాంకును ఆకర్షించడానికి కాంగ్రెస్‌కు ఇది అనుకూల సమయం. స్థానిక సంస్థల పోరులో పంచాయతీ, మండల, మున్సిపల్ స్థాయిలో బహుముఖ పోటీని సృష్టించడం ద్వారా, రాష్ట్రంలో కనీసం 10 నుండి 15 శాతం ఓటు బ్యాంకును తిరిగి సాధించవచ్చని పార్టీ అంచనా వేస్తోంది.

వైఎస్సార్ వారసత్వం కార్డ్‌ను షర్మిల వాడుతుండగా, పాత కాంగ్రెస్ పునాదుల ను రఘువీరా బృందం బలోపేతం చేసే ప్రయత్నం చేస్తోంది.కాంగ్రెస్ బాటలో సవాళ్లు తక్కువగానేమీ లేవు. క్షేత్రస్థాయిలో పార్టీకి ఆర్థికంగా, అంగబలంతో అండగా నిలిచే నాయకత్వం దాదాపు కనుమరుగైంది. ఎన్నికల నిర్వహణ వ్యయం విపరీతంగా పెరిగిన నేపథ్యంలో, గెలుపు గుర్రాలను వెతికి పట్టుకోవడం ఈ కమిటీకి అతిపెద్ద అగ్నిపరీక్ష. అలాగే రఘువీరారెడ్డి సుదీర్ఘ విరామం తర్వాత క్షేత్రస్థాయిలో ఎంతవరకు పర్యటించి, నేతలలో ఆత్మవిశ్వాసాన్ని నింపగలరనేది కూడా కీలకం. ఏది ఏమైనా, సరైన వ్యూహం లేకుండా ఎన్నికలకు వెళ్లే విధానానికి స్వస్తి పలికి, ముందుగానే పక్కా కసరత్తు ప్రారంభించడం కాంగ్రెస్ సాధించిన సానుకూల పరిణామంగానే చెప్పాలి. రఘువీరారెడ్డి నేతృత్వంలోని ఈ హైపవర్ కమిటీ ఏపీ కాంగ్రెస్‌కు ఎంతవరకు సంజీవని గా మారుతుందో వేచి చూడాలి. అధికారంలో ఉన్న కూటమిని, ప్రధాన ప్రతిపక్షమైన వైఎస్ఆర్‌సీపీని తట్టుకుని స్థానిక పోరులో స్థానాలు గెలుచుకుంటేనే 2029 సార్వత్రిక ఎన్నికల నాటికి ఏపీలో కాంగ్రెస్ పునరుజ్జీవనానికి పునాది పడుతుంది.కూటమిని, ప్రధాన ప్రతిపక్షమైన వైఎస్ఆర్‌సీపీని తట్టుకుని స్థానిక పోరులో స్థానాలు గెలుచుకుంటేనే 2029 సార్వత్రిక ఎన్నికల నాటికి ఏపీలో కాంగ్రెస్ పునరుజ్జీవనానికి పునాది పడుతుంది.

## కూటమి మరింత బలంగా ఉండాలి

-మొదటిపేజీ తరువాయి

బహుమతిగా అందజేశారు. అనంతరం బహిరంగ సభలో పవన్ మాట్లాడారు.

ఉప్పాడ తీరంలో సముద్రపు కోత సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ తెలిపారు. 323 కోట్ల రూపాయలతో రక్షణ గోడ నిర్మాణానికి కేంద్రం అనుమతి ఇచ్చిందన్నారు. అమృత్ భారత్ స్కీమ్ కింద 35 కోట్లతో పిఠాపురం రైల్వే స్టేషన్ అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. మరో నాలుగు నెలల్లో తన క్యాంపు కార్యాలయాన్ని పిఠాపురానికి మార్చనున్నట్లు ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తెలిపారు. 'పిఠాపురం నిండుగా.. అభివృద్ధి పండుగ' కార్యక్రమంలో పాల్గొన్న ఆయన బహిరంగసభ వేదికగా జనసేన నేతలను ఉద్దేశించి కీలక వ్యాఖ్యలు చేశారు. అధికారంలోకి వచ్చాక నాయకుల్లో వేడి తగ్గిందంటూ చురకలు అంటించారు. అదే సమయంలో కూటమి మరింత బలంగా ఉండాలని ఆకాంక్షించారు. నాయకుల ఆకాంక్షల కన్నా ప్రజల అవసరాలకు ముందు ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు.

'పిఠాపురంలో శాశ్వత డంపింగ్ యార్డుకు పరిష్కారం చూపాం. రోజుకు 72 లక్షల లీటర్ల సామర్థ్యంతో 2 ఎస్పీటీల నిర్మాణం చేపట్టాం. రూ.225 కోట్లతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మిస్తున్నాం. రూ.34 కోట్లతో ఆలయాల అభివృద్ధి, పునరుద్ధరణ పనులు ప్రారంభించాం. రూ.2 కోట్లతో కుంతీ మాధవస్వామి ఆలయ కోనేరును పునరుద్ధరించాం. మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ వాహనాలను ఏర్పాటు చేస్తున్నాం. 40 టన్నుల తడి చెత్తను శుభ్రం చేసే ప్లాంట్లు అందుబాటులోకి తీసుకొస్తున్నాం.'

సభలో పాల్గొనడానికి ముందే ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గంలో 9 కోట్ల 59 లక్షల రూపాయలతో ఆధునీకరించిన నాగులపల్లి సమగ్ర రక్షిత తాగునీటి పథకాన్నిప్రారంభించారు. యూ.కొత్తపల్లి మండలంలోని సమగ్ర మంచినీటి సరఫరా కేంద్రం వద్ద ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించారు. పథకం వివరాలను అధికారులు ఉప ముఖ్యమంత్రికి వివరించారు. పిఠాపురం నియోజకవర్గంలోని పలు గ్రామీణ ప్రాంతాలకు తాగునీటి అవసరాలు తీర్చేలా ఈ పథకాన్ని అందుబాటులోకి తీసుకొచ్చారు. పిఠాపురం రూరల్ మండలాల పరిధిలోని సుమారు 52 ఆవాసాల్లో 97 వేల మందికి పూర్తి స్థాయిలో తాగునీరు అందించేలా పథకాన్ని ఆధునీకరించారు. మార్గమధ్యంలో కొండేవారంలో ఇంటింటికీ ఏర్పాటు చేసిన కుళాయి కనెక్షన్‌ను కూడా ఉప ముఖ్యమంత్రి పరిశీలించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు పంతం నానాజీ, బత్తుల బలరామకృష్ణ, జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్, ఆర్‌డబ్ల్యూఎస్ ఇంజినీరింగ్ చీఫ్ గాయత్రి దేవి, చీఫ్ ఇంజినీర్ హరి రామ్ నాయక్‌తో పాటు అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

### స్వామివారి ప్రాతఃకాల సేవ

చేబ్రోలులోని శ్రీ సీతారామస్వామి వారిని దర్శించుకున్నారు. ఏకాదశి వ్రతాచరణలో భాగంగా ఉదయం స్వామివారి ప్రాతఃకాల సేవలో పాల్గొన్నారు. రాములవారికి అష్టోత్తరాలతో పూజలు నిర్వహించారు. ఆలయానికి వచ్చిన పవన్?కి ఆలయ అర్చకులు, అధికారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ఆలయ అర్చకులు వేదాశీర్వచనాలు, తీర్థప్రసాదాలు అందజేశారు. సార్వత్రిక ఎన్నికల ప్రచార సమయంలో చేబ్రోలు శ్రీ సీతారామస్వామి వారి ఆలయం సమీపంలో సభ నిర్వహించిన విషయం తెలిసిందే. మరోసారి స్వామివారిని దర్శించుకోవడం ప్రాధాన్యత సంతరించుకుంది. విజయం అనంతరం ఆలయ అభివృద్ధికి రెండు విడతలుగా దాదాపు రూ.90 లక్షల నిధులు మంజూరు చేయించారు. ఆ నిధులతో ఆలయంలో కాలక్షేప మండపం, రథశాల, అన్నదానం కోసం హాలు, యాగశాల నిర్మాణంతో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు.

## అక్టోబర్ 1న తుది జాబితా

-మొదటిపేజీ తరువాయి

పంచాయతీలలో 9 రోజుల పాటు ఈ ప్రక్రియ కొనసాగనుంది. రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికలకు కీలకమైన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మహిళా ఓటర్ల రిజర్వేషన్ల కోసం గుర్తింపు ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. రేపట్నుంచి నుంచి 9 రోజుల పాటు ఈ ప్రక్రియ నిర్వహణకు మున్సిపల్ శాఖ ఉత్తర్వులు ఇచ్చింది. 12 నగరపాలక సంస్థలు, 29 మున్సిపాలిటీలు, నగర పంచాయతీలలోఈ ప్రక్రియను చేపడతారు. 23 నుంచి 25 వరకు. ఎస్సీ, ఎస్టీ, మహిళా ఓటర్ల గుర్తింపు ప్రక్రియను వార్డుల వారీగా బూత్ స్థాయి అధికారులు నిర్వహిస్తారు. 26న ఈ జాబితాలు ఆయా మున్సిపల్ వార్డులలో ముసాయిదాగా ప్రకటిస్తారు. 27, 28 తేదీలలో ముసాయిదా ఓటర్ల గుర్తింపుపై వచ్చిన అభ్యంతరాలను స్వీకరిస్తారు.

29, 30 తేదీలలో వీటిని పరిశీలించి క్షేత్ర స్థాయిలో ఏమైనా దిద్దుబాట్లు ఉంటే పూర్తి చేస్తారు. అక్టోబర్ 1న ఎస్సీ, ఎస్టీ, మహిళా ఓటర్ల గుర్తింపునకు సంబంధించి తుది జాబితాను ప్రకటిస్తారు. బీసీ ఓటర్ల విషయంలోనూ ఇదే రకంగా గుర్తింపు ప్రక్రియను నిర్వహిస్తారు. విశాఖ రీజియన్?లో జీవీఎమ్?సీతో సహా 4, రాజమహేంద్రవరం రీజియన్?లో విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ సహా 7, గుంటూరు రీజియన్?లో 9, అనంతపురం రీజియన్?లో 21 మున్సిపాలిటీలు, నగర పాలక సంస్థల్లో తొలి విడత కింద ఈ ఓటర్ల గుర్తింపు ప్రక్రియను పూర్తి చేయాలని ప్రభుత్వం ఉత్తర్వుల్లో వివరించింది. ఈమేరకు మున్సిపల్ శాఖ ముఖ్యకార్యదర్శి సురేశ్? కుమార్ ఉత్తర్వులు వెలువరించారు.

### తూర్పు గోదావరిలో పరిస్థితి ఇలా

అమలాపురం పట్టణంలో మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి ఓటర్ల జాబితాల ప్రచురణ ప్రక్రియ పూర్తయింది. మొదట ఫొటోతో కూడిన ఓటర్ల జాబితాను విడుదల చేయగా, ఆ తర్వాత పోలింగ్ కేంద్రాలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మహిళా ఓటర్ల వంటి వర్గాల వారీగా తుది జాబితాలను ప్రచురించారు. ఈ జాబితాలను కమిషనరేట్‌కు పంపారు. అక్కడ రిజర్వేషన్ కేటగిరీలు ఖరారు చేస్తారు. పట్టణంలోని ఆశావహ అభ్యర్థులు చైర్‌పర్సన్, వార్డు కౌన్సిలర్ పదవులకు సంబంధించిన రిజర్వేషన్ కేటాయింపుల ప్రకటన కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

## కోస్తాంధ్రకు భారీ వర్ష ముప్పు

-మొదటిపేజీ తరువాయి

గంటల్లో మరింత బలపడనుంది. తీవ్ర వాయుగుండంగా మారే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ స్పష్టం చేసింది. వాయుగుండం సెప్టెంబర్ 23 రాత్రి నుంచి 24వ తేదీ తెల్లవారుజామున తీరం దాటే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ తెలిపారు. విశాఖపట్నం, ఒడిశాలోని గోపాల్‌పూర్ మధ్య ఇది తీరం దాటుతుందని అంచనా వేస్తున్నారు.

### ఉత్తరాంధ్రపై ప్రత్యేక దృష్టి

వాయుగుండం ప్రభావంతో రేపు, ఎల్లుండి కోస్తాంధ్రలో భారీ వర్షాలు కురవనున్నాయి. ముఖ్యంగా ఉత్తరాంధ్ర జిల్లాలపై దీని తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉంది. దీంతో ఉత్తరాంధ్ర ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హోంమంత్రి అనిత సూచించారు. విపత్తుల నిర్వహణ సంస్థ, ఆర్టీజీఎస్ అధికారులు నిరంతరం సమన్వయం చేసుకుంటూ ప్రజలకు ఎప్పటికప్పుడు వాతావరణ హెచ్చరికలు జారీ చేయాలని ఆమె ఆదేశించారు.

### మత్స్యకారులకు హెచ్చరికలు

సముద్రం అల్లకల్లోలంగా మారనున్న నేపథ్యంలో మత్స్యకారులు ఎవరూ వేటకు వెళ్లవద్దని ప్రభుత్వం హెచ్చరించింది. తమ పడవలు, వలలను సురక్షిత ప్రాంతాల్లో భద్రపరుచుకోవాలని సూచించింది. లోతట్టు ప్రాంతాల ప్రజల భద్రతపై అధికారులు దృష్టి సారించారు. అవసరమైతే వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు ముందస్తుగా ఏర్పాట్లు చేస్తున్నారు. విపత్కర పరిస్థితులను ఎదుర్కొనేందుకు, సహాయక చర్యల కోసం ఎస్‌డీఆర్‌ఎఫ్ బృందాలను ఎల్లవేళలా సిద్ధంగా ఉంచాలని హోంమంత్రి అధికారులను ఆదేశించారు.

### ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు

భారీ వర్షాల వల్ల వాగులు, వంకలు పొంగిపొర్లే ప్రమాదం ఉంది. అలాంటి ప్రదేశాలు, కాజ్‌వేల వద్ద వెంటనే హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి రాకపోకలను కట్టడి చేయాలని అధికారులకు ఆదేశాలు అందాయి. బలమైన ఈదురుగాలులు వీచే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. ఈదురుగాలుల సమయంలో భారీ వృక్షాలు, భారీ హోర్డింగులు, శిథిలావస్థకు చేరిన పాత భవనాల వద్ద ప్రజలు ఉండకూడదని ప్రభుత్వం స్పష్టం చేసింది. విపత్కర సమయాల్లో ప్రజలు అత్యవసర సహాయం కోసం 112, 1070, 18004250101 టోల్‌ఫ్రీ నంబర్లను సంప్రదించాలని అధికారులు సూచించారు.రాకపోకలను కట్టడి చేయాలని అధికారులకు ఆదేశాలు అందాయి. బలమైన ఈదురుగాలులు వీచే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. ఈదురుగాలుల సమయంలో భారీ వృక్షాలు, భారీ హోర్డింగులు, శిథిలావస్థకు చేరిన పాత భవనాల వద్ద ప్రజలు ఉండకూడదని ప్రభుత్వం స్పష్టం చేసింది. విపత్కర సమయాల్లో ప్రజలు అత్యవసర సహాయం కోసం 112, 1070, 18004250101 టోల్‌ఫ్రీ నంబర్లను సంప్రదించాలని అధికారులు సూచించారు.

# కమల్ అమృత్ వాణి-264



న్యాయమార్గే స్థితో నిత్యం స్వార్థం త్యక్త్వా నరోత్తమః।
సమత్వేన ప్రవర్తేత స లోకే గౌరవం లభేత్ ॥

తాత్పర్యం. న్యాయం అనేది మనిషి వ్యక్తిత్వానికి బలమైన పునాది. మనకు అనుకూలంగా ఉన్నప్పుడు ఒక న్యాయం,ఇతరులకు అనుకూలంగా ఉన్నప్పుడు మరో న్యాయం ఉండకూడదు. స్వార్థాన్ని పక్కనపెట్టి సమాన దృష్టితో వ్యవహరించాలి. ఎదుటివారి స్థానం, సంపద, పరిచయం చూసి న్యాయాన్ని మార్చకపోవడం నిజాయితీకి గుర్తు.న్యాయబద్ధమైన ప్రవర్తన నమ్మకాన్ని పెంచుతుంది. న్యాయాన్ని నిలబెట్టిన మనిషి గౌరవాన్ని సంపాదిస్తాడు.

✍ కమలేకర్ నాగేశ్వర్ రావు 'కమల్'

# ఆత్మీయ పలకరింపులు, జ్ఞాపకాలు, అభినందనల వీడ్కోలు సమావేశం

-జడ్పిటిసిమారెడ్డి లతా రెడ్డిలి



పులివెందుల కదిలించే వార్త సెప్టెంబర్ 22

కడప జిల్లా పరిషత్ కార్యాలయంలో జడ్పీటీసీల పదవీకాలం ముగియనున్న నేపథ్యంలో వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ ఆత్మీయ కార్యక్రమంలో పులివెందుల జడ్పీటీసీ మారెడ్డి లతా రెడ్డి పాల్గొన్నారు. జిల్లాలోని వివిధ మండలాల నుంచి జడ్పీటీసీలుగా ప్రజలకు ప్రాతినిధ్యం వహించిన సభ్యులతో కలిసి ఆమె ఈ కార్యక్రమంలో పాల్గొని, తమ పదవీకాలంలో ప్రజల కోసం చేసిన సేవలు, అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజలతో ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. ఈ సందర్భంగా జడ్పీటీసీల పదవీకాలంలో అందించిన సేవలను గుర్తుచేస్తూ అధికారులు, ప్రజాప్రతినిధులు అభినందనలు తెలిపారు. ఆత్మీయ పలకరింపులు, జ్ఞాపకాలు, అభినందనల మధ్య వీడ్కోలు సమావేశం జరిగింది.

# టీచర్లపై వైసీపీ మూకల దాడి సిగ్గుచేటు!

-గౌరవించాల్సిన టీచర్ల పై భూతులా?

-ఏపీ పద్మశాలి సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ పోతుల లక్ష్మీనరసింహులు

అనంతపురం, కదిలించే వార్త, సెప్టెంబర్ 22 :



విజయవాడ నిన్న టీచర్ల పై వైస్సార్సీపీ దాడి చేసిన నేపథ్యంలో ఈరోజు టీచర్ల కు సంఘీభావం తెలుపుతూ ఏపీ పద్మశాలి సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ పోతుల లక్ష్మీనరసింహులు ప్రెస్ నోట్ విడుదల చేయడం జరిగింది. సమాజానికి మార్గదర్శకులుగా గురుదేవోభవ అని నిత్యం గౌరవించాల్సిన ఉపాధ్యాయులపై వైసీపీ గూండాలు భూతులు మాట్లాడుతూ భౌతిక దాడులకు తెగబడటం అత్యంత హేయమైన చర్య అని ఏపీ పద్మశాలి సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ పోతుల లక్ష్మీనరసింహులు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. నిబంధనల ప్రకారం, స్వచ్ఛంగా ఉద్యోగాలు సాధించుకుని బాధ్యతగా విధి నిర్వహణలో ఉన్నావారిపై ఇలాంటి దాడులేంటని ప్రశ్నించారు. డిఎస్సి నియామకాలు పై చర్చకు రమ్మని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పిలిచారని, స్పోర్ట్ కోటా విషయమై రవినాయుడు సిద్ధమని అన్నారని, అయినా చర్చకు రావడానికి మొహం చెల్లక ఇలా గూండాగిరీ చేస్తూ గురువుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తారా అని నిలదీశారు. డీఎస్సిలో నిజంగా అక్రమాలు జరిగాయనుకుంటే వైసీపీ కోర్టుకు వెళ్లి ఎందుకు నిరూపించడం లేదని ప్రశ్నించారు. ఉపాధ్యాయులకు, ప్రభుత్వ ఉద్యోగులకు బీసీలుగా మేము ఎల్లప్పుడూ కొండంత అండగా నిలుస్తుందని సంఘీభావం తెలియజేశారు. వెంటనే దాడికి పాల్పడిన వైసీపీ గూండాలను అరెస్టు చేసి, ఉపాధ్యాయులకు, ప్రభుత్వ ఉద్యోగులకు పూర్తి భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని, పోలీసులను కోరారు. ఏపీ పద్మశాలి సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ పోతుల లక్ష్మీనరసింహులు

# యువతకు భవిష్యత్తుకు తెలుగుదేశం పార్టీ ఎల్లవేళలా అండగా

-యువతకు భరోసా- సమర్థత నాయకత్వం ప్రకాశవంతమైన భవిష్యత్తు కార్యక్రమం

-ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి





కడప- పులివెందుల కదిలించే వార్త సెప్టెంబర్ 22

యువత భవిష్యత్తుకు తెలుగుదేశం పార్టీ ఎల్లవేళలా అండగా నిలుస్తుందని ఎమ్మెల్సీ భూమి రెడ్డి రాంగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం, కడప యోగివేమన యూనివర్సిటీలో ఏర్పాటు చేసిన మొక్కలు నాటే కార్యక్రమంలో కమలాపురం ఎమ్మెల్యే పుత్తా క్రిష్ణచైతన్య రెడ్డి మరియు కడప జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చదిపిరాళ్ళ భూపేష్ సుబ్బరామిరెడ్డి తో ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి కలిసి పాల్గొన్నారు. అనంతరం విద్యార్థిని, విద్యార్థులతో కలిసి 'యువతకు భరోసా సమర్థత నాయకత్వం ప్రకాశవంతమైన భవిష్యత్తు' కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో యోగి వేమన యూనివర్సిటీ ఛాన్సలర్ జయరామిరెడ్డి ,టి ఎన్ ఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షులు తిరుమలేష్ , తెలుగు యువత అధ్యక్షులు, ఎల్లారెడ్డి, జీవీ. రమణ , యూనివర్సిటీ అధ్యాపకులు, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# 25న జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం

-1--19 ఏళ్ల పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ

వేంపల్లె సెప్టెంబరు 22 (కదిలించే వార్త):



మండలంలోని 1 నుంచి 19 సంవత్సరాల వయస్సు కలిగిన పిల్లలందరికీ ఈ నెల 25న జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేయనున్నట్లు తాళ్లపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ రాలం పూర్వజ తెలిపారు. కార్యక్రమ నిర్వహణపై వేంపల్లెలో మండల టాస్క్‌ఫోర్స్ సమావేశం నిర్వహించారు.మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు అందజేయనున్నట్లు తెలిపారు. మధ్యాహ్న భోజనం అనంతరం మాత్రలను పిల్లలతో మింగించాలని సూచించారు. నులిపురుగుల నివారణతో పాటు పిల్లల్లో రక్తహీనతను తగ్గించేందుకు ఈ కార్యక్రమం దోహదపడుతుందని పేర్కొన్నారు.తల్లిదండ్రులు తమ పిల్లలకు తప్పనిసరిగా ఆల్బెండజోల్ మాత్రలు వేయించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వైద్యాధికారి కోరారు. సమావేశంలో ఎంపీడీఓ కె. కుళ్లాయమ్మ, ఎమ్మార్వో శివశంకర్‌రెడ్డి, ఎంఈఓ వెంకటసుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూలి ముందుంటాం

బీటెక్ రవి పులివెందుల కదిలించే వార్త సెప్టెంబర్ 22

పులివెందుల టీడీపీ కార్యాలయంలో ప్రజా దర్బార్‌తో పాటు అందుబాటులో ఉన్న పార్టీ నాయకులు, కార్యకర్తలతో క్యాడర్ మీటింగ్‌ను పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి వచ్చిన సమస్యలు, వినతులను నేరుగా తెలుసుకుని, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలపై చర్చించారు. ప్రజలకు మరింత చేరువగా ఉంటూ, వారి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించే దిశగా పార్టీ శ్రేణులు పనిచేయాలని సూచించారు. అనంతరం రాబోయే మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలతో విస్తృతంగా చర్చించారు. వార్డు స్థాయి నుంచి పార్టీని మరింత బలోపేతం చేయడం, ప్రజలతో నిరంతరం మమేకం కావడం, ప్రభుత్వ





సంక్షేమ కార్యక్రమాలు మరియు అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం వంటి అంశాలపై దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# బాధితురాలిని పరామర్శించిన బహుజన చైతన్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు శివరామకృష్ణ

కదిలించే వార్త రాప్తాడు సెప్టెంబర్ 22:

శ్రీ సత్యసాయి జిల్లా రాప్తాడు మండలం గొర్లిదిండ్ల గ్రామంలో నాలుగు రోజుల క్రితం మహిళపై జరిగిన అత్యాచార యత్నం ఘటనను బహుజన చైతన్య వేదిక తీవ్రంగా ఖండించింది. ఘటనలో బాధితురాలు అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న బహుజన చైతన్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు, హైకోర్టు న్యాయవాది శివరామకృష్ణ తన బృందంతో కలిసి ఆసుపత్రికి వెళ్లి బాధితురాలిని, ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా బాధితురాలి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఘటనపై చట్టపరమైన చర్యలు సమర్థవంతంగా కొనసాగించాలని, బాధితురాలికి న్యాయం జరిగేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని శివరామకృష్ణ కోరారు. బాధిత కుటుంబం ఒంటరిగా భావించాల్సిన అవసరం లేదని, ప్రజా సంఘంగా బహుజన చైతన్య వేదిక ఎల్లప్పుడూ వారి వెంట ఉంటుందని ఆయన భరోసా





ఇచ్చారు. బాధితురాలి గౌరవం, గోప్యతను కాపాడుతూ అవసరమైన న్యాయపరమైన, మానవతా సహాయాన్ని అందించేందుకు తమ వేదిక కృషి చేస్తుందని తెలిపారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా మహిళల భద్రతకు సంబంధించి అధికారులు కఠినమైన చర్యలు తీసుకోవాలని బహుజన చైతన్య వేదిక డిమాండ్ చేసింది. ఈ కార్యక్రమంలో ఎస్సీ సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు చామలూరు రాజగోపాల్, ఎస్సీ జన సంఘం జాతీయ అధ్యక్షులు దాస్‌గానిపల్లి కుళ్లాయప్ప, రాయలసీమ ఉపాధ్యక్షులు చల్లాపల్లి ఈశ్వర్, మీడియా కోఆర్డినేటర్ చల్లాపల్లి హనుమంతు, గౌరవ సభ్యులు ఓబుళపతి తదితరులు పాల్గొన్నారు.

# చర్చలతోనే ఉద్యోగుల సమస్యల పరిష్కారం:

-ఏపీ ఎన్జీవోస్ సహ అధ్యక్షుడు పి. సుకుమార్, ఉద్యోగ ప్రతినిధి జి. నరేష్

పులివెందుల కదిలించే వార్త సెప్టెంబర్ 22

సమ్మెలు, ఆందోళనల అవసరం లేకుండా ప్రభుత్వం వద్ద జరిపిన చర్చల ద్వారానే ఉద్యోగులు, పెన్షనర్ల సమస్యలు, పరిష్కార మవుతున్నాయని ఏపీ ఎన్జీవోస్ పులివెందుల తాలూకా సహ అధ్యక్షుడు పి. సుకుమార్, ఉద్యోగ ప్రతినిధి జి. నరేష్ స్పష్టం చేశారు. స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. ?కడప పర్యటన విజయవంతం ఈ నెల 9న ఏపీ ఎన్జీవోస్ రాష్ట్ర అధ్యక్షులు అలపర్తి విద్యాసాగర్, ప్రధాన కార్యదర్శి డి.వి. రమణ కడప పర్యటనకు రాగా, పులివెందుల నుంచి భారీగా ఉద్యోగులు, మహిళా ఉద్యోగులు తరలివెళ్లారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన అందరికీ నాయకులు ధన్యవాదాలు తెలిపారు. ?రెండు డీఏల మంజూరు: జేఏసీ నాయకత్వం ముఖ్యమంత్రి తో జరిపిన చర్చలు ఫలించాయి. సీఎం ఇచ్చిన హామీ మేరకు ఉద్యోగులకు రావాల్సిన రెండు డీఏలను ప్రభుత్వం విడుదల చేసింది. ?సచివాలయ ఉద్యోగులకు ఏఏఎస్ (జీవో నం. 7):గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల చిరకాల డిమాండ్ అయిన 'ఆటోమేటిక్ అడ్వాన్స్‌మెంట్ స్కీమ్' అమల్లోకి వచ్చింది. 6 సంవత్సరాల సర్వీసు పూర్తయిన వారికి స్పెషల్ గ్రేడ్ స్కేల్ వర్తించేలా జీవో విడుదల కావడం సంతోషకరం. ?వృద్ధులకు అదనపు పెన్షన్ పెంపు (జీవో నం. 126): వృద్ధ పెన్షనర్లకు ప్రభుత్వం అందించే అదనపు పెన్షన్‌ను పెంచుతూ ఉత్తర్వులు



ఇచ్చింది: ?70 ఏళ్లు దాటిన వారికి: 7% నుంచి 10%కి పెంపు. ?75 ఏళ్లు దాటిన వారికి: 12% నుంచి 15%కి పెంపు. (గమనిక: 80 ఏళ్లు పైబడిన వారికి పాత శాతమే కొనసాగుతుంది) ఈ పెంపు డిసెంబర్ 2026 పెన్షన్ నుంచి అమలవుతుందని, పెరిగిన నగదు



01-01-2027న ఖాతాల్లో జమ అవుతుందని సుకుమార్, నరేష్ తెలిపారు

# పట్టణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వ కృషి

-20 కోట్ల రూపాయలతో పులివెందుల మున్సిపాలిటీలో అభివృద్ధి పనులు

-జిల్లా కలెక్టర్ డా శ్రీధర్ చెరుకూరి

పులివెందుల కదిలించే వార్త సెప్టెంబర్ 22

హైబ్రిడ్ యాన్యూటి మోడల్ విధానంలో రాష్ట్రంలో మౌలిక సదుపాయాల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని, 20 కోట్ల రూపాయలతో పులివెందుల మున్సిపాలిటీ అభివృద్ధికి అడుగులు పడుతున్నాయని జిల్లా కలెక్టర్ డాక్టర్ చెరుకూరి శ్రీధర్ పేర్కొన్నారు. హైబ్రిడ్ యాన్యుటి మోడల్ విధానంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 121 మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో 11,360 కోట్ల రూపాయలతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు మంగళవారం కుప్పం నుంచి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వర్చువల్ విధానంలో శంకుస్థాపన చేయగా అందులో భాగంగా పులివెందుల మున్సిపల్ టౌన్ హాల్ వేదికగా పులివెందుల మున్సిపాలిటీ పరిధిలో రూ. 20 కోట్ల వ్యయంతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనుల శంకుస్థాపన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా శ్రీధర్ చెరుకూరి మరియు పులివెందుల తెదేపా ఇంచార్జ్ బీటెక్ రవి పాల్గొని ప్రసంగిస్తూ పురపాలక సంఘ పరిధిలో 20 కోట్ల రూపాయలతో పట్టణ ప్రజల మౌలిక సదుపాయాల కల్పనకు చేపట్టనున్న పనులకు ఈ రోజు శంకుస్థాపన చేసుకోవడం జరిగిందని, ఈ నిధులను పురపాలక సంఘాల పరిధిలో తాగునీరు, డ్రైనేజి, రోడ్లు, లైటింగ్ వంటి మౌలిక సదుపాయాలకు వెచ్చించడం జరుగుతుందని, జిల్లా లోని 9 పురపాలక సంఘాల పరిధిలో గత ఆరు నెలల నుండి సుమారు రూ.1500 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని, అందులో కొన్ని పనులు పూర్తి కాగా,






మరికొన్ని పనులు జరుగుచుండగా, మరికొన్ని పనులు శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. ఈ నిధులతో పాటు పులివెందుల మున్సిపల్ పరిధిలో మరో 40 కోట్ల రూపాయలు పట్టణ అభివృద్ధి నిధులు, అలాగే 15వ ఆర్థిక సంఘం నిధుల నుండి మరో 11.9 కోట్ల రూపాయలతో పులివెందుల మున్సిపాలిటీ పరిధిలో పనులు జరుగుచున్నవని, రానున్న ఆరు నెలల కాలం లోపు ఈ పనులు పూర్తి చేసేలా చర్యలు చేపట్టడం జరిగిందని కలెక్టర్ వివరించారు. పులివెందుల ప్రాంత ప్రజలకు తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం కల్పించే లక్ష్యంతో రూ.480 కోట్ల అంచనా వ్యయంతో పులివెందుల నియోజక వర్గం, లింగాల మండలం, పార్నపల్లి గ్రామం వద్ద చేపడుతున్న పులివెందుల తాగునీటి సరఫరా పథకంను చేపట్టడం జరిగిందని, ఈ పథకం పనులు దాదాపుగా పూర్తి కావడం జరిగిందని, ఈ నెలాఖరు లోపు ఈ పథకాన్ని ప్రారంభించుకోవడం జరుగుతుందన్నారు. ఈ పథకం వలన 299 గ్రామాలతో పాటు పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలకు తాగునీటి అవసరాలు తీరనున్నట్లు కలెక్టర్ తెలిపారు. తాగునీటి సరఫరా గాని, పారిశుధ్య కార్యక్రమంలో గాని పులివెందుల మున్సిపాలిటీ ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా మున్సిపల్ శాఖ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం వుందని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మున్సిపల్ సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో పులివెందుల తెదేపా ఇంచార్జ్ బీటెక్ రవి, రెవిన్యూ డివిజనల్ అధికారి చిన్నయ్య, మున్సిపల్ కమీషనర్ తనూజ, మాజీ జడ్పీటీసీ సభ్యులు పొరెడ్డి ప్రభాకర్ రెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ అమర్నాథ్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, మరియు ఇతర తెదేపా నేతలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు ఇబ్బందులు స్థానిక సమస్యలు , వాటి పరిష్కారానికి ప్రాధాన్యత





-యర్రగుడిపల్లి, నాగులకట్ట ప్రాంతాల్లో యూజీడీ, తాగునీటి సమస్యల పరిష్కారానికి చర్యలు

-వైఎస్ మనోహర్ రెడ్డి

పులివెందుల కదిలించే వార్త సెప్టెంబర్ 22

పులివెందుల పట్టణంలోని యర్రగుడిపల్లి, నాగులకట్ట తదితర వీధుల్లో నెలకొన్న యూజీడీ తాగునీటి సమస్యలను పరిష్కరించేందుకు తక్షణ చర్యలు చేపడతామని వైఎస్ మనోహర్ రెడ్డి తెలిపారు. వివరాల్లోకి వెళితే, ఇటీవల కురిసిన వర్షాలకు శ్రీనివాస హాల్ వెనుక వైపు ఉన్న కాలనీలోని కొన్ని ఇళ్లలోకి వర్షపు నీరు చేరడంతో, వైఎస్ మనోహర్ రెడ్డి స్థానిక నాయకులతో కలిసి ఆయా ప్రాంతాల్లో పర్యటించి పరిస్థితిని పరిశీలించారు. స్థానిక ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వర్షపు నీరు నిలిచిపోకుండా, భవిష్యత్‌లో ఇళ్లలోకి నీరు చేరకుండా డ్రైనేజీ, యూజీడీ వ్యవస్థను పరిశీలించి అవసరమైన శాశ్వత చర్యలు చేపట్టేందుకు మున్సిపల్ అధికారులతో సమన్వయం చేస్తామని ఆయన తెలిపారు. అదేవిధంగా ఆయా ప్రాంతాల్లో తాగునీటి సమస్యలను కూడా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా స్థానిక సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తామని వైఎస్ మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పులివెందుల పట్టణ అధ్యక్షుడు హాల్ గంగాధర్ రెడ్డి, పులివెందుల పట్టణ ఉపాధ్యక్షుడు పార్నపల్లి కిషోర్, మాజీ వైస్ చైర్మన్ హాఫీజ్, మాజీ కౌన్సిలర్ పురుషోత్తం, మాజీ కో-ఆప్షన్ సభ్యుడు చంద్రమౌళి, వైసీపీ నాయకులు కొల్ల భాస్కర్, సాలవేముల బాబు, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి విద్యార్థికి నాణ్యమైన, పరిశుభ్రమైన, భోజనం అందించాలి

-స్మార్ట్ కిచెన్లతో మధ్యాహ్న భోజన పథకంలో నూతన అధ్యాయం..

-జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి.

పులివెందుల, కదిలించే వార్త సెప్టెంబర్, 22 :

ప్రతి విద్యార్థికి నాణ్యమైన, పరిశుభ్రమైన, వేడివేడి భోజనం అందించడమే లక్ష్యంగా.. గతంలో వంట ఏజెన్సీల నిర్వహణలో ఎదురైన లోపాలను అధిగమిస్తూ.. జిల్లాలో అమలు చేస్తున్న సెంట్రలైజ్డ్ స్మార్ట్ కిచెన్ వ్యవస్థ మధ్యాహ్న భోజన పథకంలో గుణాత్మక మార్పుకు నాంది పలుకుతోందని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అన్నారు. మంగళవారంవారం పులివెందుల మున్సిపల్ పాఠశాలలో నూతనంగా అమలులోకి తీసుకువచ్చిన సెంట్రలైజ్డ్ స్మార్ట్ కిచెన్ వ్యవస్థ నిర్వహణ, అమలు తీరును జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పరిశీలించారు. ఈ సందర్భంగా అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దే లక్ష్యంతో అత్యాధునిక సెంట్రలైజ్డ్ స్మార్ట్ కిచెన్ వ్యవస్థను అమలు



చేస్తున్నామని తెలిపారు. గతంలో మధ్యాహ్న భోజన పథకం చిన్నచిన్న వంట ఏజెన్సీల నిర్వహణలో ఉండడంతో పరిశుభ్రత, ఆహార నాణ్యత, పరిమాణం, సమయానికి సరఫరా వంటి అంశాల్లో కొన్ని సమస్యలు ఎదురయ్యేవని అన్నారు. ఆ పరిస్థితులకు పూర్తిగా



స్వస్తి పలికేలా జిల్లాలో వినూత్నంగా సెంట్రలైజ్డ్ స్మార్ట్ కిచెన్ విధానాన్ని ప్రవేశపెట్టామని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంట విద్యా శాఖాధికారులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పులివెందుల మున్సిపాలిటీ కి నిధులు అంటూ కల్లబొల్లి మాటలే

-చంద్రబాబు కు పులివెందుల అంటే ఈర్ష్య,

-ఉన్న వాటిని తొలగించడం తప్పా కొత్తగా చేసింది ఏమీ లేదు

-పులివెందుల లో ఎప్పుడు ఎన్నికలు వచ్చినా ప్రజలంతా వైయస్ కుటుంబం వైపే మొగ్గు

పులివెందుల కదిలించే వార్త సెప్టెంబర్ 22

హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ అనేది కేవలం చంద్రబాబు ఎన్నికల స్టంట్ మాత్రమే దాని వలన పులివెందుల మునిసిపాలిటీ కి ఒరిగేది శూన్యం అని పులివెందుల వైసీపీ నాయకులు పేర్కొన్నారు. మంగళవారం జగన్ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, పబ్లిక్ ప్రైవేట్ భాగస్వామ్యం లో పులివెందుల మున్సిపాలిటీ కి నిధులు అంటూ కల్లబొల్లి మాటలతో ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారు, చేయాలనే గట్టి సంకల్పం ఉంటే పెట్టుబడి పెట్టడానికి ముందుకు వచ్చే ప్రైవేట్ సంస్థ ఈ రోజు మీ ప్రక్కన ఎందుకు లేదు పులివెందుల వాటర్ గ్రిడ్ ప్రాజెక్ట్ కేంద్రప్రభుత్వం మానిటరింగ్ చేసే పని, దీనిని పులివెందుల ప్రజల కోసం ప్రత్యేకంగా తీసుకొచ్చిన ఘనత జగన్ మోహన్ రెడ్డి ది , ఒకసారి ప్రారంభం అయినా పథకాన్ని చంద్రబాబు ఆపాలని చూసిన ఆపలేని పరిస్థితి, అందుకే 80 శాతం జగన్ పూర్తి చేసిన పనులను ప్రారంభించి క్రెడిట్ చోరీ చేయాలని కూటమి నాయకులు తాపత్రయ పడుతున్నారు వైయస్ కుటుంబం తోనే పులివెందుల మున్సిపాలిటీ అభివృద్ధి జరిగింది అన్న మాట పులివెందుల ప్రజలకు అందరికి తెలిసిందే, పులివెందుల ప్రజల సహకారం తోనే రిమోట్ ప్రాంతంగా ఉన్న పులివెందుల ను మోడల్ మున్సిపాలిటీ గా అభివృద్ధి చేసింది వైయస్ కుటుంబమే, గత రెండున్నరయేళ్లు గా కూటమి ప్రభుత్వం పులివెందుల అభివృద్ధి కుంటుపడింది , ఒక్కటంటే ఒక్క ఇటుక కూడా వేయలేదు, ప్రతిపక్షం లో ఉన్న కోట్ల రూపాయల ఎంపీ నిధులతో అభివృద్ధి పనులు కొనసాగిస్తూ ఎంపీ జగన్ పులివెందుల పై చిత్తశుద్ధి ని నిరూపి ంచుకు ంటున్నారు.మెడికల్ కాలేజీ సీట్లు వెనక్కు పంపించి పులివెందుల ప్రజల పై చంద్రబాబు కు ఉన్న కక్ష ను మరోసారి నిరూపించుకున్నారు .దాదాపు రెండున్నర సంవత్సరాలు పూర్తి



అయిన ఒక్క రూపాయి పులివెందుల కు ఇవ్వని చంద్రబాబు ఇప్పుడు 20 కోట్లు అంటే నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరని,పులివెందుల లో ఎప్పుడు ఎన్నికలు వచ్చినా ప్రజలంతా వైయస్ కుటుంబం వైపే మొగ్గు చూపుతారని తెలిపారు. ఈ కార్యక్రమం లో మైనారిటీ నాయకులు నూరుల్లా భాస్కర్ రెడ్డి,, షబ్బీర్, బాబావలి, సుదర్శన్, భాషా తదితరులు పాల్గొన్నారు

# రూ.480 కోట్లతో పులివెందులకు సాగునీటి సరఫరా







-ప్రాజెక్టు పురోగతి పనులను పులివెందుల టిడిపి ఇన్చార్జి బీటెక్ రవితో కలిసి పరిశీలన

-జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి

పులివెందుల కదిలించే వార్తసెప్టెంబర్ 22:

పులివెందుల ప్రాంత ప్రజలకు తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం కల్పించే లక్ష్యంతో రూ.480 కోట్ల అంచనా వ్యయంతో పులివెందుల నియోజక వర్గం, లింగాల మండలం, పార్నపల్లి గ్రామం వద్ద చేపడుతున్న పులివెందుల తాగునీటి సరఫరా పథకం పనులను జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పులివెందుల టిడిపి ఇంచార్జ్ బీటెక్ రవి మరియు ఇతర నేతలతో కలిసి మంగళవారం పరిశీలించారు. త్వరలో పులివెందుల తాగునీటి సరఫరా పథకాను ప్రారంభించనున్న నేపధ్యంలో ప్రాజెక్టు నిర్మాణ పనులను పరిశీ లించి పనుల పురోగతిని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. పథకంలో చేపడుతున్న వివిధ పనులు, వాటి ప్రస్తుత స్థితిగతులు, పూర్తికి అవసరమైన చర్యలపై అధికారులతో సమీక్షించారు. ఈ పథకం ద్వారా పులివెందుల ప్రాంత ప్రజలకు నిరంతరాయంగా, సురక్షితమైన తాగునీటిని అందించేందుకు అవసరమైన అన్ని పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పనుల్లో నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని, నిర్మాణ పనులను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పులివెందుల టిడిపి ఇన్చార్జ్ బీటెక్ రవి, మార్కెట్ యార్డ్ చైర్మన్ గడ్డం అమర్నాథ్, ఆర్ డబ్ల్యూఎస్. శాఖ ఎస్.ఈ ఏడుకొండలు, డిపిఓ రామచంద్ర, డిఆర్డిఏ పిడి రాజ్యలక్ష్మి, మాజీ శాసన మండలిసభ్యులు శ్రీ రవీంద్రనాథ్ రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు, ఇంజనీరింగ్ అధికారులు, ప్రాజెక్టు సిబ్బంది మరియు ఇతర తెదేపా నేతలు తదితరులు పాల్గొన్నారు.

# దూర దృష్టి, సమగ్ర ప్రణాళికలతో మున్సిపాలిటీ అభివృద్ధి

-ప్రజాధనం వృధా కానివ్వం, ప్రతి పైసా పేదల సంక్షేమానికే

-వైఎస్సార్,జగన్‌లు సొంత నియోజకవర్గానికే తాగునీరు ఇవ్వలేకపోయారు

-ఆరు నెలల్లో అభివృద్ధి పనుల పూర్తి,అర్హులకు ఇంటి పట్టాలు, యాజమాన్య హక్కులు

-పులివెందుల నియోజకవర్గశీ టిడిపి ఇంచార్జ్ బీటెక్ రవి

పులివెందుల అర్బన్ కదిలించే వార్త సెప్టెంబర్ 22:

దూరదృష్టి సమగ్ర ప్రణాళికలతో పులివెందుల మున్సిపాలిటీ అభివృద్ధికి అడుగులు పడుతున్నాయని, ప్రజాధనం వృధా కానివ్వకుండా ప్రతి పైసా పేదల సంక్షేమానికే వినియోగిస్తామని, వైఎస్సార్,జగన్ ఇద్దరినీ ముఖ్యమంత్రులుగా గెలిపించిన పులివెందుల నియోజకవర్గానికి కనీసం తాగునీరు కూడా అందించలేకపోయారని,కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకే ఆ సమస్యను పరిష్కరించి చూపించామని టీడీపీ నేత బీటెక్ రవి స్పష్టం చేశారు.పులివెందుల మున్సిపాలిటీ కార్యాలయంలో మంగళవారం జరిగిన పట్టణ మౌలిక సదుపాయాల అభివృద్ధి లక్ష్యంగా రాష్ట్రవ్యాప్తంగా హైబ్రిడ్ యూటీ మోడల్ వర్చువల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న బీటెక్ రవి మాట్లాడుతూ పులివెందుల మున్సిపాలిటీని రాష్ట్రంలోనే ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు సమగ్ర ప్రణాళికలతో ముందుకు సాగుతున్నామని తెలిపారు.గత ఐదేళ్ల వైఎస్సార్‌సీపీ పాలనలో మున్సిపాలిటీ నిధులను ప్రజా అవసరాలకు కాకుండా ఇతర ప్రయోజనాలకు మళ్లించారని బీటెక్ రవి తీవ్రంగా విమర్శించారు. విగ్రహాలు, నిర్మాణాలను పదేపదే తొలగించి తిరిగి నిర్మించడం, మున్సిపల్ బస్టాండ్‌ను కూల్చివేయడం వంటి అనవసర పనులతో ప్రజాధనాన్ని





వృథా చేశారన్నారు.ఎర్రబల్లె చెరువుకు నీరివ్వలేని వారు బోటింగ్ పేరిట భారీగా ఖర్చులు చూపించారని, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పేరుతో రోడ్లు తవ్వి వదిలేయడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారని మండిపడ్డారు.అమృత్ పథకం ద్వారా పులివెందుల మున్సిపాలిటీతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో శాశ్వత తాగునీటి సరఫరా కోసం పనులు వేగవంతం చేశామని వెల్లడించారు. కలెక్టర్,సంబంధిత అధికారులు, మెగా సంస్థ ప్రతినిధులతో ప్రతి వారం సమీక్షలు నిర్వహిస్తూ ప్రాజెక్టును తుది దశకు చేర్చినట్లు వివరించారు.రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పులివెందుల అభివృద్ధికి ప్రత్యేకంగా నిధులు కేటాయిస్తున్నారని,రాణితోట, శ్రీరామ హాల్ ప్రాంతాల్లోని రోడ్డు సమస్యలతో పాటు మిగిలిపోయిన పనులను రాబోయే ఆరు నెలల్లో పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. పులివెందులలో పదేళ్లకు పైగా నివసిస్తున్న అర్హులైన పేద కుటుంబాలకు త్వరలోనే పూర్తిస్థాయి



యాజమాన్య హక్కులు కల్పిస్తామని ప్రకటించారు. నగరిగుట్టలోని సుమారు3,000 ఇళ్లతో పాటు రెండు జయమ్మ కాలనీలు,రాజారెడ్డి నగర్ కాలనీల సమస్యలను పరిశీలిస్తున్నాం అని ?హౌస్ నంబర్,కరెంట్ బిల్లులు ఉన్నప్పటికీ రికార్డుల్లో పేర్లు లేని సాంకేతిక సమస్యలను పరిష్కరిస్తాం అన్నారు.ఎంఆర్వో,మున్సిపల్ కమిషనర్,సబ్ రిజిస్ట్రార్‌లతో సమన్వయం చేసుకుని అర్హులకు రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేసి ?యాజమాన్య హక్కులు కల్పించడం ద్వారా ప్రజలు బ్యాంకు రుణాలు పొందేం దుకు,అవసరమైతే ఆస్తులను విక్రయించుకునేందుకు పూర్తి వెసులుబాటు కలుగుతుందని బీటెక్ రవి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ గడ్డం అమర్నాథ్, పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి, మహబూబ్ బాషా, విజయ్ కుమార్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, ప్రసాద్ రెడ్డి మరియు ఇతర తెదేపా నేతలు తదితరులు పాల్గొన్నారు.

# నులి పురుగుల నివారణపై అవగాహన కార్యక్రమం

కదిలించే వార్త ధర్మవరం సెప్టెంబర్ 22:

ధర్మవరం: పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో నులి పురుగుల నివారణపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్‌బీఎస్‌కే ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సునీల్ మాట్లాడుతూ సెప్టెంబర్ 25న నులి పురుగుల నివారణకు సంబంధించిన మాత్రలను పిల్లలకు అందజేయనున్నట్లు తెలిపారు. ఒక సంవత్సరం నుంచి రెండు సంవత్సరాల వయస్సు గల పిల్లలకు 250 మిల్లీగ్రాముల మాత్రలో సగం, 2 నుంచి 19 సంవత్సరాల వయస్సు గల వారికి 500 మిల్లీగ్రాముల ఒక మాత్ర ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలలు, కళాశాలల్లో పిల్లలకు మాత్రలను అందించాలని సూచించారు. డీఎంఓ డాక్టర్ చెన్నారెడ్డి చేతులు శుభ్రంగా కడుక్కోవడం (హ్యాండ్‌వాష్) యొక్క ప్రాధాన్యతను వివరించారు. నులి పురుగుల వల్ల రక్తహీనత, కడుపునొప్పి, జ్ఞాపకశక్తి తగ్గడం, దురద వంటి సమస్యలు ఏర్పడి ఆరోగ్యం క్షీణించే అవకాశం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో



పట్టణంలోని అన్ని యూపీహెచ్‌సీల వైద్యాధికారులు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, సూపర్‌వైజర్ అన్నా లక్ష్మీనారాయణ తదితరులు



పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గురుకుల పాఠశాలను ఆకస్మిక తనిఖీ

-రాష్ట్ర కన్స్యూమర్ విజిలెన్స్ కమిటీ మెంబర్

-పాఠశాలలో వసతులు, పరిశుభ్రతపై ఎస్.ఫరీదా హర్షం

-ప్రిన్సిపాల్,సిబ్బందికి ప్రశంసలు

-విద్యార్థులు ఉన్నతంగా చదివి మంచి మార్కులు సాధించాలి ఫరీదా





పులివెందుల కదిలించే వార్త సెప్టెంబర్ 22

పులివెందుల లోని స్థానిక డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గురుకుల బాలుర పాఠశాలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కన్స్యూమర్ విజిలెన్స్ కమిటీ మెంబర్ ఎస్.ఫరీదా మంగళవారం సాయంత్రం 5:30 గంటలకు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె పాఠశాలలోని మెస్ (భోజనశాల)ను పరిశీలించి, విద్యార్థులకు అందిస్తున్న ఆహార నాణ్యతను తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేశారు.అనంతరం విద్యార్థుల డార్మెటరీలను సందర్శించి,పరిసరాలు ఎంతో పరిశుభ్రంగా ఉండటాన్ని చూసి పాఠశాల వాతావరణాన్ని అభినందించారు. పాఠశాలను చక్కగా నిర్వహిస్తు న్నందుకు ప్రిన్సిపాల్ సి.నరసింహులు, కేర్ టేకర్ మల్లారెడ్డి,పీడీ బి.రామిరెడ్డితో పాటు పీఈటీలను ఆమె ప్రత్యేకంగా ప్రశంసించారు.ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడుతూ ప్రభుత్వం కల్పిస్తున్న వసతులను సద్వినియోగం చేసుకుంటూ క్రమశిక్షణతో చదువ ుకోవాలని,పరీక్షల్లో అత్యుత్తమ మార్కులు సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

## స్పోర్ట్స్ కోటా ఉపాధ్యాయులపై దాడి గర్హనీయం

-డీఎస్సీ--2025 నియామకాలపై న్యాయ విచారణ జరిపించాలి

-ప్రజా సమస్యలను పక్కనపెట్టి రాజకీయ ఆరోపణలు సరికాదు: డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి

వేంపల్లె సెప్టెంబరు 22 (కదిలించే వార్త):



విజయవాడలోని శాప్ కార్యాలయం వద్ద స్పోర్ట్స్ కోటా ఉపాధ్యాయులు, వైకాపా శ్రేణుల మధ్య చోటుచేసుకున్న ఉద్రిక్తతపై రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. నిరసనల్లో హింసకు తావులేకుండా ప్రజాస్వామ్య పద్ధతుల్లో సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. మంగళవారం వేంపల్లిలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. డీఎస్సీ--2025 స్పోర్ట్స్ కోటా నియామకాలపై సెప్టెంబరు 21న విజయవాడ శాప్ కార్యాలయం వద్ద ఇరువర్గాలు ఆందోళనలకు దిగడంతో ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయని తెలిపారు. నియామకాల్లో అక్రమాలు, నకిలీ క్రీడా ధ్రువపత్రాలు ఉన్నాయంటూ వైకాపా నేతలు ఆరోపణలు చేస్తున్నారని, మరోవైపు స్పోర్ట్స్ కోటా ద్వారా ఎంపికైన ఉపాధ్యాయులు తమకు అర్హతలు, అసలైన ధ్రువపత్రాలు ఉన్నాయని చెబుతున్నారని పేర్కొన్నారు. ఆరోపణలు, ప్రత్యారోపణలతో సమస్య మరింత జటిలం చేయకుండా డీఎస్సీ--2025 స్పోర్ట్స్ కోటా నియామకాలపై సమగ్ర న్యాయ విచారణ చేపట్టి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని తులసిరెడ్డి డిమాండ్ చేశారు. ప్రతి అభ్యర్థి అర్హత, క్రీడా ధ్రువపత్రాలను నిబంధనల ప్రకారం క్షుణ్ణంగా పరిశీలించి, అవకతవకలు లేదా నిబంధనల ఉల్లంఘన తేలితే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు.నిరసన కార్యక్రమాలను ప్రజాస్వామ్య, అహింసా మార్గాల్లో నిర్వహించుకోవాలని, సమస్య పరిష్కారం కోసం అవసరమైతే న్యాయస్థానాలను ఆశ్రయించాలని సూచించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే ఘటనలకు తావివ్వడం సరికాదన్నారు.

-ప్రజా సమస్యలపై దృష్టి సారించాలి

రాష్ట్రంలో కరవు పరిస్థితులు, తాగునీరు--సాగునీటి ఇబ్బందులు, పశుగ్రాసం కొరత, నిత్యావసర వస్తువులు, పెట్రోల్, డీజిల్, ఎరువుల ధరల పెరుగుదల వంటి సమస్యలపై ప్రభుత్వాలు దృష్టి సారించాలని తులసిరెడ్డి కోరారు. ప్రజా సమస్యలను పక్కనపెట్టి అధికార, ప్రతిపక్ష పార్టీలు పరస్పర ఆరోపణలకు ప్రాధాన్యం ఇవ్వడం వల్ల ప్రజలకు ప్రయోజనం ఉండదన్నారు. డీఎస్సీ--2025 స్పోర్ట్స్ కోటా నియామకాలపై వస్తున్న ఆరోపణలన్నింటినీ నిష్పాక్షికంగా పరిశీలించి, అర్హత ఉన్న అభ్యర్థులకు న్యాయం జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.వెలిగల్లు నుంచి నీటిని విడుదల చేసి వరి పంటను కాపాడాలి

## చక్రాయపేటకు 0.20 టీఎంసీ నీరు ఇవ్వాలి.. జడ్పీ సమావేశంలో జడ్పీటీసీ శివప్రసాద్‌రెడ్డి వినతి



చక్రాయిపేట సెప్టెంబరు 22 (కదిలించే వార్త):

చక్రాయపేట మండలంలో పాపాఘ్ని నది పరివాహక ప్రాంతంలోని రైతులు సాగు చేస్తున్న వరి పంటను కాపాడేందుకు వెలిగల్లు ప్రాజెక్టు నుంచి 0.20 టీఎంసీల నీటిని పాపాఘ్ని నదికి విడుదల చేయాలని చక్రాయపేట మండల జడ్పీటీసీ టీ. శివప్రసాద్‌రెడ్డి కోరారు. మంగళవారం జరిగిన కడప జిల్లా ప్రజా పరిషత్ సమావేశంలో ఆయన ఈ అంశాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు.పాపాఘ్ని నది చుట్టుపక్కల గ్రామాల్లో సుమారు 1,600 ఎకరాల్లో వరి పంటను రైతులు సాగు చేశారని తెలిపారు. ఈ ఏడాది తగిన వర్షాలు లేకపోవడంతో నదిలోని నీటి వనరులు ఎండిపోతున్నాయని, సాగునీరు అందక వరి పంట ఎండిపోయే పరిస్థితి నెలకొందని వివరించారు. రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని వెలిగల్లు ప్రాజెక్టు నుంచి నీటిని విడుదల చేసి పాపాఘ్ని నదిలోకి నీరు అందించాలని కోరారు.ఇదే విషయాన్ని ఈ వారం ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి దృష్టికి కూడా తీసుకెళ్లినట్లు శివప్రసాద్‌రెడ్డి తెలిపారు. తాగునీరు, సాగునీటి అవసరాలను తీర్చడంతో పాటు ప్రస్తుతం సాగులో ఉన్న వరి పంటను కాపాడేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరారు.

-5 వేల ఎకరాలకు ఉలవ విత్తనాలు కావాలి

మరోవైపు ఖరీఫ్ సీజన్‌లో సరైన వర్షాలు కురవకపోవడంతో చక్రాయపేట మండలంలో పెద్ద ఎత్తున భూములు బీడు భూములుగా మిగిలిపోయాయని తెలిపారు. ప్రస్తుతం రైతులు ప్రత్యామ్నాయ పంటగా ఉలవలు సాగు చేసుకునేందుకు ఆసక్తి చూపుతున్నారని చెప్పారు. మండలానికి సుమారు 5 వేల ఎకరాలకు సరిపడా ఉలవ విత్తనాలను మంజూరు చేయాలని జడ్పీటీసీ శివప్రసాద్‌రెడ్డి అధికారులను కోరారు. రైతులకు సాగునీరు, విత్తనాలు అందేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## అందరికీ మినిమం టైమ్ స్కేల్ వర్తింపజేయాలి

-ట్రిపుల్‌ఐటీ డైరెక్టర్‌కు సీఐటీయూ వినతి

వేంపల్లె సెప్టెంబరు 22 (కదిలించే వార్త):



ఇడుపులపాయ ట్రిపుల్‌ఐటీలో వివిధ విభాగాల్లో పనిచేస్తున్న ఉద్యోగులందరికీ మినిమం టైమ్ స్కేల్ (ఎంటీఎస్) వర్తింపజేయాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి బి. మనోహర్ కోరారు. ఈ మేరకు మంగళవారం ట్రిపుల్‌ఐటీ క్యాంపస్ డైరెక్టర్ ప్రొఫెసర్ జి. విజయ్ ప్రకాష్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు.ఏజెన్సీల ద్వారా పనిచేస్తున్న ఆఫీస్ బాయ్స్, సెక్యూరిటీ, శానిటేషన్, హౌస్ కీపింగ్, ల్యాబ్ అటెండర్లు, ప్లంబర్లు, గార్డియన్లు, ల్యాబ్ అసిస్టెంట్లు, అటెండర్లతో పాటు వివిధ విభాగాల్లో పనిచేస్తున్న ఉద్యోగులందరికీ మినిమం టైమ్ స్కేల్ వర్తింపజేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఉద్యోగులకు సంబంధించిన పీఆర్‌సీని అమలు చేయడంతో పాటు 2022--23 సంవత్సరానికి సంబంధించిన పెండింగ్ పీఆర్‌సీ బకాయిలను వెంటనే మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఉద్యోగులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను డైరెక్టర్ దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు. సీఐటీయూ నాయకుల వినతిపై డైరెక్టర్ విజయ్ ప్రకాష్ స్పందిస్తూ ఉద్యోగుల సమస్యలను పరిశీలించి పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు పాల్గొన్నారు.

# బ్రహ్మంగారిమఠంలో ఘనంగా పూర్వపు మఠాధిపతి వెంకటేశ్వర స్వామి ఆరాధనోత్సవాలు



బ్రహ్మంగారిమఠం కదిలించే వార్త సెప్టెంబర్ 22

జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి మఠంలో ఐదవ తరం, తొమ్మిదవ పూర్వపు మఠాధిపతి శ్రీశ్రీశ్రీ వెంకటేశ్వర స్వామి ఆరాధన మహోత్సవాలు మంగళవారం అత్యంత భక్తిశ్రద్ధల నడుమ ఘనంగా జరిగాయి. ప్రస్తుత మఠాధిపతి శ్రీశ్రీశ్రీ వీరధర్మజ వెంకటాద్రి స్వాముల వారి దివ్య ఆధ్వర్యంలో ఈ వేడుకలను నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా, పూర్వపు మఠాధిపతి శ్రీశ్రీశ్రీ వెంకటేశ్వర స్వామి మునిమనవడైన ప్రస్తుత మఠాధిపతి శ్రీ వీరధర్మజ వెంకటాద్రి స్వాముల వారు మఠం ప్రాంగణంలోని వెంకటేశ్వర స్వామి సమాధి వద్ద ప్రత్యేక అభిషేకాలు, దివ్య పూజా కార్యక్రమాలు జరిపారు. అనంతరం పూర్వపు మఠాధిపతి చిత్రపటానికి పూలమాలలు వేసి ప్రత్యేక ఆరాధనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రస్తుత మఠాధిపతి మాట్లాడుతూ, పూర్వపు మఠాధిపతి వెంకటేశ్వర స్వామి అందించిన ఆధ్యాత్మిక సేవలను, వారి మార్గదర్శకత్వాన్ని స్మరించుకున్నారు. ఈ ఆరాధన మహోత్సవంలో మఠాధిపతి సోదరులు దత్తాత్రేయ స్వామి, ఆస్థాన సిద్ధాంతులు, అర్చకులు, మఠం సిబ్బందితో పాటు పూర్వపు మఠాధిపతి శిష్యులు, విపరీతమైన సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులయ్యారు.

## ప్రజా ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించండి.కమిషనర్ ఎం.జయకృష్ణ.



తిరుపతి కార్పొరేషన్ కదిలించే వార్త 22 సెప్టెంబర్

తిరుపతిలో కొర్లగుంట ప్రజల అడగడానికి సమాధానము కమిషనర్ చెప్పారు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో వచ్చిన వినతులను సత్వరమే పరిష్కరించాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎం.జయకృష్ణ అధికారులు ఆదేశించారు. ప్రజల నుండి అందిన సమస్యలను మంగళవారం కమిషనర్ స్వయంగా పరిశీలించారు. టిడిపి ఇంచార్జి జెబి శ్రీనివాస్, బ్యాంక్ శాంతమ్మ పలువురు మహిళలు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా పి.కె. లేఔట్ లో నుండి ప్రజలు, వాహనాలు మెయిన్ రోడ్డులోకి వచ్చేందుకు దారి సౌకర్యం కల్పించాలని కోరారు. కొర్లగుంటలోని పలు వీధుల్లో గుంతల వలన వర్షం పడితే ఇండ్లలోకి నీరు వస్తున్నాయని, ద్విచక్ర వాహనాలు పడిపోతున్నాయని తెలిపారు. రోడ్లు వేసేందుకు, బోర్లు మరమ్మతులు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఎవ్వరూ కూడా రోడ్లపైన, కాలువల్లో చెత్త వేయకుండా చూడాలని తెలిపారు. ప్రతిరోజు మా సిబ్బంది వస్తున్నారని వారికి చెత్త ఇవ్వాలని తెలిపారు. నగర పరిశుభ్రతలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. వినాయక సాగర్ ను పరిశీలించి వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించి శుభ్రంగా ఉంచాలని సిబ్బందిని ఆదేశించారు. కమిషనర్ వెంట మునిసిపల్ ఇంజినీర్ తులసి కుమార్, సర్వేయర్ గురువా రెడ్డి, శానిటరీ సూపర్ వైజర్ సుమతి, తదితరులు ఉన్నారు

## హంస వాహనంపై దర్శనమిచ్చిన శ్రీ రంగనాథ స్వామి





పులివెందుల కదిలించే వార్త సెప్టెంబర్ 22

పులివెందుల వెలసిన శ్రీరంగనాథ స్వామి వారి నూలుపూజ ఉత్సవాలలో భాగంగా మంగళవారం స్వామివారు హంస వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. శ్రీదేవి భూదేవి సమేత స్వామివారిని ఉభయ దారులు, భక్తులు పెద్ద సంఖ్యల హాజరై దర్శించుకున్నారు. ఉదయం యధావిధిగా స్వామివారికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ఆలయ మాజీ చైర్మన్ చింతకుంట సుధీకర్ రెడ్డి,ఆలయ ఈవో కెవి రమణ ,చల్ల వంశీయులు నారాయణస్వామి, చంద్రశేఖర్ నాయుడు పలువురు భక్తులు, ప్రముఖులు స్వామివారిని దర్శించుకున్నారు.

**-నేడు శ్రీ రంగనాథ స్వామి వారి కళ్యాణం.**

నూలు పూజా ఉత్సవాల్లో భాగంగా బుధవారం శ్రీ రంగనాథ స్వామి, శ్రీదేవి భూదేవి అమ్మవార్ల కళ్యాణోత్సవం చల్లా వంశీయుల సహకారంతో నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈ ఓ కే వి రమణ పేర్కొన్నారు .ఉదయం స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు అనంతరం ఉదయం 9 గంటల నుంచి కళ్యాణోత్సవం నిర్వహిస్తారన్నారు. మధ్యాహ్నం 12 గంటల నుంచి అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ఉంటుందని ఈ కార్యక్రమానికి అందరూ విచ్చేయాలని ఆలయ ఈవో తెలిపారు.

## మున్సిపాలిటీ 40 వార్డుల ఫోటో ఓటర్ల జాబితా విడుదల



పులివెందుల, కదిలించే వార్త సెప్టెంబర్ 22

మున్సిపల్ సాధారణ ఎన్నికలను పురస్కరించుకుని రాష్ట్ర ఎన్నికల సంఘం జారీ చేసిన ఆదేశాల మేరకు పులివెందుల పురపాలక సంఘం పరిధిలోని 40 వార్డులకు సంబంధించిన వార్డుల వారీ ఫోటో ఓటర్ల జాబితాను మంగళవారం విడుదల చేసినట్లు మున్సిపల్ కమిషనర్ ఒక ప్రకటనలో తెలిపారు?రాష్ట్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్ (నెం. 401/SEC-F1/2026-2, ‌ûB: 15.09. 2026) ఆదేశాల ప్రకారం ఈ జాబితాను సిద్ధం చేసి ప్రచురించడం జరిగిందన్నారు.స్థానిక ప్రజలు,ఓటర్ల పరిశీలన నిమిత్తం ఈ 40 వార్డుల ఫోటో ఓటర్ల జాబితాలను పులివెందుల పురపాలక సంఘ కార్యాలయం, తహసీల్దార్ కార్యాలయం, రెవెన్యూ డివిజనల్ అధికారి (RDా) కార్యాలయాల నోటీసు బోర్డులలో అందుబాటులో ఉంచామని పేర్కొన్నారు.సంబంధిత వార్డుల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ పేర్లను సరిచూసుకోవాలని ఆయన సూచించారు.

# వైభవంగా శ్రీవారి రథోత్సవం భక్తిశ్రద్ధలతో రథాన్ని లాగిన భక్తులు









**-గోవిందనామస్మరణతో మారుమోగిన తిరుమాడ వీధులు**

తిరుమల కదిలించే వార్త 22 సెప్టెంబర్

తిరుమల శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో ఎనిమిదో రోజైన మంగళవారం ఉదయం 7 నుంచి 9 గంటల వరకు ఉభయదేవేరులతో కూడిన శ్రీమలయప్పస్వామివారి రథోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. వేలాది మంది భక్తులు భక్తిశ్రద్ధలతో పాల్గొని రథాన్ని లాగి స్వామివారి అనుగ్రహాన్ని పొందారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఉభయదేవేరులతో కూడిన శ్రీమలయప్పస్వామివారిని మహోన్నత రథంపై అధిష్ఠింపజేసి తిరుమాడ వీధుల్లో ఊరేగించారు. స్వామివారు రథంపై విహరిస్తుండగా భక్తులు అడుగడుగునా హారతులు సమర్పిస్తూ, “గోవిందా.. గోవిందా” అంటూ భక్తిపారవశ్యంలో మునిగిపోయారు.

**-గోవిందనామస్మరణతో తిరుమాడ వీధులు మారుమోగాయి**

అనాదికాలం నుంచి రాజులకు రథసంచారం ప్రసిద్ధమైంది. యుద్ధాల్లోనూ రథాలను విరివిగా ఉపయోగించినట్లు భారతాది ఇతిహాసాలు, పురాణాలు వివరిస్తున్నాయి. శ్రీహరి గరుడధ్వజుడై నాలుగు గుర్రాలతో కూడిన రథంపై విహరిస్తాడని ఆర్ష గ్రంథాలు పేర్కొంటున్నాయి. ప్రసిద్ధ దేవాలయాల్లో ఉత్సవమూర్తులను రథంపై అధిష్ఠింపజేసి ఊరేగించే సంప్రదాయం ఆగమశాస్త్ర సమ్మతంగా కొనసాగుతోంది.

**-“రథస్థం కేశవం దృష్ట్వా పునర్జన్మ న విద్యతే”**

తిరుమల శ్రీవారి రథోత్సవం విశిష్టమైన ఆధ్యాత్మిక ప్రాధాన్యాన్ని సంతరించుకుంది. “రథస్థం కేశవం దృష్ట్వా పునర్జన్మ న విద్యతే” అనే ఆర్షవాక్యం రథంపై కొలువుదీరిన శ్రీకేశవుని దర్శనం పరమపవిత్రమైనదని తెలియజేస్తోంది. భక్తులు రథానికి కట్టిన తాళ్లను పట్టుకుని స్వామివారి రథాన్ని ముందుకు లాగుతూ భక్తి పరవశ్యంలో మునిగిపోయారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, రథోత్సవం సురక్షితంగా జరిగేలా టీటీడీ అధికారులు విస్తృత ఏర్పాట్లు చేశారు.

**-రథోత్సవంలో అంతర్లీనమైన ఆత్మతత్త్వం**

రథోత్సవానికి విశిష్టమైన తాత్త్విక సందేశం కూడా ఉంది. కఠోపనిషత్తులో ఆత్మను రథికుడిగా, శరీరాన్ని రథంగా, బుద్ధిని సారథిగా, మనస్సును పగ్గాలుగా, ఇంద్రియాలను గుర్రాలుగా అభివర్ణించారు. ఇంద్రియాలకు విషయాలే మార్గాలుగా పేర్కొంటూ ఆత్మ--అనాత్మ వివేకాన్ని ఉపదేశించింది. రథోత్సవం భక్తులకు ఈ ఆధ్యాత్మిక తత్త్వాన్ని గుర్తుచేస్తుంది. భక్తులు రథాన్ని లాగుతున్నప్పటికీ, సకల జీవుల్లో అంతర్యామిగా ఉన్న పరమాత్మ తన భక్తులను అనుగ్రహిస్తూ తన రథాన్ని తానే నడిపిస్తున్నాడనే భావన ఈ ఉత్సవంలో అంతర్లీనంగా ఉంది. ఈ కార్యక్రమంలో తిరుమల శ్రీశ్రీశ్రీ పెద్దజీయర్‌స్వామి, తిరుమల శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్‌స్వామి, టీటీడీ ఛైర్మన్ బీ.ఆర్. నాయుడు, ఈవో ముద్దాడ రవిచంద్ర, పలువురు బోర్డు సభ్యులు, అదనపు ఈవో సి.హెచ్. వెంకయ్య చౌదరి, జేఈవో డా. ఎ. శరత్, ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, సీవీఎస్వో మురళీకృష్ణ, ఎస్వీబీసీ ఛైర్మన్ శ్రీధర్ వర్మ, ఇంజినీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తిరుపతి జిల్లాలో రూ.206 కోట్ల విలువైన పనులను ప్రారంభించిన సీఎం చంద్రబాబు నాయుడు





తిరుపతి కదిలించే వార్త 22 సెప్టెంబర్

తిరుపతిలో పట్టణాల రూపురేఖలు మార్చేలా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పోరేషన్లల్లో వివిధ అభివృద్ధి పనులను కుప్పం నుంచి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రారంభించారు. మౌలిక వసతుల కల్పనలో భాగంగా పట్టణ స్థానిక సంస్థలల్లో రూ.11,359 కోట్ల విలువైన పనులకు, 123 మున్సిపాలిటీల్లో రూ.7469 కోట్ల పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...రాష్ట్రంలోని పట్టణ ప్రాంతాల్లో మౌలిక వసతులను మరింత బలోపేతం చేసేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ (హామ్) పనులకు శ్రీకారం చుట్టిందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 123 మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో సుమారు రూ.5,800 కోట్ల వ్యయంతో వివిధ అభివృద్ధి పనులను రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్నట్లు తెలిపారు. తిరుపతి జిల్లా పరిధిలో సుమారు రూ.206 కోట్ల విలువైన పనులు ప్రారంభమవుతున్నాయని, ఒక్క తిరుపతి నగరపాలక సంస్థ పరిధిలోనే రూ.106 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ పనుల ద్వారా పట్టణ ప్రాంతాల్లో నాణ్యమైన రహదారుల నిర్మాణం, సెంట్రల్ మీడియాన్ల ఏర్పాటు, డ్రైనేజీ వ్యవస్థల అభివృద్ధి, స్ట్రీట్ లైటింగ్ తదితర మౌలిక వసతులను సమగ్రంగా అభివృద్ధి చేయనున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ విధానంలో అభివృద్ధి పనుల అంచనా వ్యయంలో 40 శాతం నిధులను ప్రభుత్వం ముందస్తుగా సమకూర్చగా, మిగిలిన 60 శాతం మొత్తాన్ని కాంట్రాక్టర్ పెట్టుబడిగా సమకూర్చుతారని కలెక్టర్ తెలిపారు. కాంట్రాక్టర్ సమకూర్చిన మొత్తాన్ని ప్రభుత్వం నిర్ణయించిన నిబంధనల మేరకు వడ్డీతో సహా విడతల వారీగా చెల్లించే విధానం అమల్లో ఉంటుందని పేర్కొన్నారు. ఈ విధానం ద్వారా ప్రభుత్వంపై ఒకేసారి అధిక ఆర్థిక భారం పడకుండా, అవసరమైన పట్టణ మౌలిక వసతుల పనులను వేగవంతంగా చేపట్టి పూర్తి చేసే అవకాశం ఉంటుందని కలెక్టర్ తెలిపారు.కమిషనర్ జయకృష్ణ మాట్లాడుతూ తిరుపతి నగరంలో అభివృద్ధి పనులకు 106 కోట్ల రూపాయల పనులు మంజూరు చేశారని తెలిపారు. ఈ నిధులతో నగరంలో రహదారుల నిర్మాణం, సెంట్రల్ మీడియన్ల ఏర్పాటు, డ్రైనేజీ వ్యవస్థల అభివృద్ధి, స్ట్రీట్ లైటింగ్ తదితర మౌలిక వసతులను అభివృద్ధి చేస్తామని తెలిపారు. అభివృద్ధి పనులను చేస్తున్న తమకు నగర ప్రజలు నగర పరిశుభ్రతలో సహకరించాలని తెలిపారు. స్వచ్ఛ తిరుపతి సాధించేందుకు అందరూ కంకనబద్దులు కావాలని పిలుపునిచ్చారు. స్వచ్ఛ తిరుపతి సాధనలో అందరూ భాగస్వాములు అవుతామని కమిషనర్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ శారదా దేవి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, హెల్త్ ఆఫీసర్ యువ అన్వేష్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అశ్వ వాహనంపై కల్కి అలంకారంలో శ్రీమలయప్ప స్వామివారి దివ్యదర్శనం.





తిరుమల కదిలించే వార్త 22 సెప్టెంబర్

తిరుమల శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో ఎనిమిదో రోజైన మంగళవారం రాత్రి అశ్వ వాహనంపై కల్కి అలంకారంలో శ్రీమలయప్ప స్వామివారు భక్తులకు దివ్యదర్శనమిచ్చారు. అశ్వ వాహనానికి ముందు గజరాజులు నడుస్తుండగా, భక్త బృందాల భజనలు, కోలాటాలు, జీయ్యంగార్ల ఘోష, మంగళవాయిద్యాల నడుమ వాహనసేవ అత్యంత వైభవంగా జరిగింది. విశేష సంఖ్యలో తరలివచ్చిన భక్తులు అడుగడుగునా కర్పూర హారతులు సమర్పిస్తూ గోవిందనామస్మరణతో స్వామివారిని దర్శించుకున్నారు.

**-ఇంద్రియ నియంత్రణకు అశ్వ వాహనం సందేశం**

ఉపనిషత్తులు ఇంద్రియాలను గుర్రాలతో పోలుస్తాయి. అశ్వాన్ని అధిరోహించిన పరమాత్మ ఇంద్రియాలను నియమించే నియామకుడిగా ఈ వాహనసేవ ద్వారా తెలియజేస్తున్నారు. కృష్ణయజుర్వేదం పరమాత్మను అశ్వ స్వరూపంగా తెలియజేస్తుంది.కల్కి స్వరూపంలో అశ్వ వాహనంపై విహరించిన శ్రీమలయప్ప స్వామివారు కలియుగ దోషాలకు దూరంగా ఉండి, నామసంకీర్తనను ఆశ్రయించి భగవంతుని అనుగ్రహం పొందాలని భక్తులకు ప్రబోధిస్తున్నట్లు ఈ వాహనసేవ అంతరార్థాన్ని తెలియజేస్తోంది. ఈ వాహనసేవలో తిరుమల పెద్దజీయర్‌స్వామి,చిన్నజీయర్‌స్వామి, టీటీడీ ఈవో ముద్దాడ రవిచంద్ర, పలువురు బోర్డు సభ్యులు, అదనపు ఈవో వెంకయ్య చౌదరి, సీవీఎస్వో మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కుప్పం గడ్డపై కృష్ణమ్మ పరవళ్లు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో కలిసి జలహారతి ఇచ్చిన చిత్తూరు ఎంపీ శ్రీ దగ్గుమళ్ళ ప్రసాద రావు



చిత్తూరు కదిలించే వార్త 22 సెప్టెంబర్

చిత్తూరు జిల్లాలో కుప్పం నియోజకవర్గ పర్యటనలో భాగంగా రెండో రోజు మంగళవారం నాడు ఆంధ్రప్రదేశ్ గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కుప్పం పరిధిలోని పరమసముద్రం వద్ద గల హంద్రీ-నీవా (HNSS) బ్రాంచ్ కాలువ వద్దకు చేరుకుని, కుప్పం ప్రాంతానికి చేరిన కృష్ణా జలాలకు వేద మంత్రోచ్చారణల మధ్య పసుపు, కుంకుమ, పూలు సమర్పించి అత్యంత వైభవంగా జలహారతి ఇచ్చారు. ఈ చారిత్రాత్మక మరియు భావోద్వేగ ఘట్టంలో గౌరవ ముఖ్యమంత్రి వారితో పాటు చిత్తూరు పార్లమెంట్ సభ్యులు శ్రీ దగ్గుమళ్ళ ప్రసాద రావు పాల్గొని, కృష్ణమ్మకు సాష్టాంగ ప్రణామం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాద రావు మాట్లాడుతూ... దశాబ్దాలుగా తీవ్ర కరవుతో, తాగు, సాగునీటి ఎద్దడితో అల్లాడుతున్న కుప్పం నియోజకవర్గానికి కృష్ణా జలాలు రావడం ఒక అద్భుతమైన చారిత్రాత్మక ఘట్టమని అభివర్ణించారు. శ్రీశైలం నుంచి వందల కిలోమీటర్ల మేర ప్రయాణించి కృష్ణమ్మ కుప్పం చివరి ఆయకట్టు భూములకు చేరడం వెనుక ముఖ్యమంత్రి పట్టుదల, దార్శనికత ఎంతో ఉన్నాయని కొనియాడారు. కృష్ణా జలాల రాకతో కుప్పం ప్రాంతం ‘స్వర్ణ కుప్పం’గా మారి, సస్యశ్యామలం కాబోతోందని ఎంపీ గారు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు మరియు భారీ సంఖ్యలో స్థానిక రైతులు, ప్రజలు పాల్గొని కృష్ణమ్మకు ఘన స్వాగతం పలికారు.

# అశ్వ వాహన సేవలో అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు






**-ఏడు రాష్ట్రాల నుంచి 21 కళాబృందాలు.. 539 మంది కళాకారుల సాంస్కృతిక సందడి**
**-భక్తి.. కళ.. సంస్కృతి సమ్మేళనంతో శోభాయమానమైన తిరుమాడ వీధులు**

**తిరుమల కదిలించే వార్త 22 సెప్టెంబర్**

తిరుమల శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో చివరి వాహనసేవగా జరిగిన అశ్వ వాహన సేవలో మంగళవారం సాయంత్రం వివిధ రాష్ట్రాల కళాకారుల సాంస్కృతిక ప్రదర్శనలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. కళాకారుల కళారూపాలతో తిరుమాడ వీధులు భక్తిభావంతో, ఆధ్యాత్మిక సందడితో కళకళలాడాయి శ్రీవారి వాహనసేవను వీక్షించేందుకు తరలివచ్చిన భక్తులను అలరిస్తూ కళాకారులు కోలాటం, చెక్కభజనలు, కర్రసాము, తప్పెటగుళ్ళ, డప్పు వాయిద్యాలు, భరతనాట్యం తదితర జానపద, శాస్త్రీయ కళారూపాలను ప్రదర్శించారు. సంప్రదాయ జానపద కళలతోపాటు శాస్త్రీయ నృత్య ప్రదర్శనలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. తిరుమాడ వీధుల్లో కళాబృందాలు ఉత్సాహభరితంగా ప్రదర్శనలు ఇస్తుండగా భక్తులు ఆసక్తిగా తిలకించారు. కళాకారుల నృత్యాలు, వాయిద్యాల నాదాలు వాహనసేవకు మరింత శోభను చేకూర్చాయి.



భక్తి, కళ, సంస్కృతి సమ్మేళనంతో తిరుమాడ వీధులు ఆధ్యాత్మిక వైభవాన్ని సంతరించుకున్నాయి. ఏడు రాష్ట్రాల నుంచి కళాబృందాల ప్రదర్శనలు ఈ వాహనసేవలో ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక, సిక్కిం, ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్, తెలంగాణ రాష్ట్రాల నుంచి 21 కళాబృందాలకు చెందిన 539 మంది కళాకారులు పాల్గొని తమ కళా ప్రదర్శనలతో భక్తులను అలరించారు.



# ధర్మవరం పట్టణ అభివృద్ధికి.. హ్యామ్‌తో రూ.43 కోట్లతో రోడ్లు, డివైడర్లు, పార్కులు, వీధి దీపాలు

**-హ్యామ్‌తో ధర్మవరం పట్టణానికి భారీ మౌలిక వసతుల బలం.. రూ.43 కోట్ల పనులకు శ్రీకారం**
**-ధర్మవరం పట్టణలో.. 27 కి.మీ. మేర సీసీ, బీటీ రోడ్ల నిర్మాణం, రహదారులు, డ్రైనేజీ, తాగునీరు, పారిశుద్ధ్యం, పార్కులు, వీధి దీపాల అభివృద్ధికి ప్రాధాన్యం**

**ధర్మవరం, కదిలించే వార్త, సెప్టెంబర్ 22:--**

రాష్ట్రవ్యాప్తంగా పట్టణ మౌలిక వసతుల అభివృద్ధిలో భాగంగా హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ (హెచ్ఏఎం) కింద చేపట్టనున్న అభివృద్ధి పనులకు మంగళవారం కుప్పం నుంచి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా ధర్మవరం పట్టణానికి సంబంధించిన రూ.43 కోట్ల విలువైన హ్యామ్ అభివృద్ధి పనులకు కూడా శ్రీకారం చుట్టారు. మంత్రి సత్యకుమార్ యాదవ్ సూచన మేరకు ధర్మవరం పట్టణంలోని శ్రీ మారుతి రాఘవేంద్ర కళ్యాణ మండపం నందు నిర్వహించిన వర్చువల్ కార్యక్రమంలో ఆయన నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు, మున్సిపల్ ఈఈ సాయి కృష్ణ, డీఈలు వీరేష్, ప్రభాకర్ దాస్, ఇతర మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ.. ధర్మవరం పట్టణ అభివృద్ధికి రూ.43 కోట్ల విలువైన హెచ్ఏఎం పనులు మంజూరు




కావడం ఎంతో కీలకమైనది తెలిపారు. ఈ నిధులతో పట్టణంలోని రోడ్లు, డివైడర్లు, పార్కులు, వీధి దీపాలు తదితర మౌలిక వసతులను మరియు ఇందులో భాగంగా పట్టణంలో సుమారు 25 కిలోమీటర్ల మేర సీసీ రోడ్లు, 2 కిలోమీటర్ల మేర బీటీ రోడ్ల నిర్మాణ పనులు మంజూరు చేసినట్లు ఆయన వివరించారు. పట్టణ ప్రజల అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతులను మెరుగుపరిచే దిశగా మంత్రి సత్యకుమార్ యాదవ్ సూచనల మేరకు కృషి కొనసాగుతుందని చెప్పారు. హెచ్ఏఎం కింద చేపట్టే ఈ రూ.43 కోట్ల పనులు ధర్మవరం పట్టణ రూపురేఖలను మరింత



మెరుగుపరిచేందుకు దోహదపడతాయని హరీష్ బాబు పేర్కొన్నారు. ధర్మవరం పట్టణాన్ని మరింత సౌకర్యవంతమైన, పరిశుభ్రమైన, మౌలిక వసతులతో కూడిన అభివృద్ధి చెందిన పట్టణంగా తీర్చిదిద్దే దిశగా మంత్రి సత్య కుమార్ యాదవ్ నిరంతరం చర్యలు కొనసాగిస్తున్నారని హరీష్ బాబు స్పష్టం చేశారు... ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు రాజా రెడ్డి, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఓబులేష్, బీజేపీ పట్టణ అధ్యక్షులు జింక చంద్ర, బీజేపీ వార్డు ఇంచార్జ్‌లు, తదితర ఎన్డీఏ కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# దైవం లాంటి గురువులపై దాడులు దుర్మార్గం.. టిడిపి నగర అధ్యక్షుడు సుధాకర్ యాదవ్

**-అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేసిన అనంతపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు**

**అనంతపురం, కదిలించే వార్త, సెప్టెంబర్ 22 :**

గురువులను దైవంగా కొలిచే సమాజం మనదని, అలాంటి గురువులపై వైసీపీ కార్యకర్తలు దాడులకు పాల్పడటం దారుణమని అనంతపురం నగర టిడిపి అధ్యక్షుడు సుధాకర్ యాదవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతపురం నగరంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద టిడిపి నాయకుల కార్యకర్తలు నిరసన వ్యక్తం చేశారు. వైసిపికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా నగర అధ్యక్షుడు సుధాకర్ యాదవ్, టిడిపి ప్రధాన కార్యదర్శి ఫిరోజ్ అహ్మద్ లు మాట్లాడుతూ గురు బ్రహ్మ, గురు విష్ణు, గురు దేవో మహేశ్వర అంటూ గురువులను దైవంగా భావించే సంప్రదాయం మనదన్నారు. అలాంటి గురువులపై గొడవలకు దిగడం, దాడులు చేయడం సమంజసం కాదన్నారు. వైసీపీ అధినేత జగన్ ప్రోత్సాహంతోనే కొందరు కార్యకర్తలు ఉపాధ్యాయులపై దాడులకు పాల్పడుతున్నారని నాయకులు ఆరోపించారు. ముందు జగన్ రెడ్డి



2025 మెగా డీఎస్సీలో గ్రూప్-1 పోస్టుల ముఠాలపై చర్చకు రావాలని సవాల్ విసిరారు. వైసీపీ కార్యకర్తలను జగన్ రెడ్డి పావులుగా ఉపయోగించుకుంటున్నారని ఆమె విమర్శించారు. పార్టీ నాయకుల మాటలు నమ్మి ఉపాధ్యాయులపై దాడులకు తెగబడితే ప్రభుత్వం సహించబోదని స్పష్టం చేశారు. 2025 మెగా డీఎస్సీలో



టీచర్ అభ్యర్థులు రేయింబవళ్లు కష్టపడి తమ లక్ష్యాన్ని సాధించారన్నారు. కష్టపడి ఉద్యోగాలు సాధించిన టీచర్ అభ్యర్థుల మనోభావాలను దెబ్బతీసేలా వ్యవహరించవద్దని హెచ్చరించారు. ఉపాధ్యాయుల గౌరవాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందని నాయకులు పేర్కొన్నారు.

# వాస్తవాలు మాట్లాడితే మాజీ ఎమ్మెల్యే, మాజీ మేయర్ కు రోషం పొడుచుకొస్తోంది





**-గత ఇదేళ్లలో డంపింగ్ యార్డ్, వంకర టింకర రోడ్లతో కోట్లు కాజేశారు**
**-వైసిపి నేతలపై అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ఆగ్రహం**
**-హైబ్రిడ్ యాన్యుటి మోడల్ (నాబీ) పథకం ద్వారా 50కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన**
**-జగన్ రెడ్డి నగరపాలక సంస్థల నిధులను పక్కదారి పట్టించాడన్న దగ్గుపాటి**
**-ఉపాధ్యాయులపై దాడులు చేసిన వైసీపీ గూండాలు మూల్యం చెల్లించుకుంటారన్న ఎమ్మెల్యే**

**అనంతపురం, కదిలించే వార్త, సెప్టెంబర్ 22 :**

వాస్తవాలు మాట్లాడితే మాజీ ఎమ్మెల్యే, మాజీ మేయర్ కు రోషం పొడుచుకొస్తోందని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆగ్రహం వ్యక్తం చేశారు. హైబ్రిడ్ యాన్యుటి మోడల్ (నాబీ) పథకం ద్వారా అనంతపురం నగరపాలక సంస్థ పరిధిలో 50కోట్ల అభివృద్ధి పనులకు జరిగిన శంకుస్థాపన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. నాబీ మోడల్‌లో తొలిసారిగా రాష్ట్ర వ్యాప్తంగా ముఖ్యమంత్రి చంద్రబాబు రూ.11,359 కోట్ల పనులను వర్చువల్ ప్రారంభించారు. 26 జిల్లాల్లో 106 నియోజకవర్గాల్లోని.. 123 మున్సిపాలిటీల్లో పనులు ఒకేసారి ప్రారంభించారు. ఇందులో భాగంగా అనంతపురం మున్సిపల్ కార్యాలయంలో జరిగిన ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, మున్సిపల్ కమిషనర్ జస్వంత్ కుమార్, ఇతర అధికారులు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు. 50 కోట్ల రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్లలో 1300కోట్లతో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామన్నారు. అనంతపురం నగరంలో ఓల్డ్ టౌన్ సహా అన్ని ప్రాంతాలకు ప్రతి రోజు తాగునీరు అందించడంతో పాటు మురుగునీరు శుద్ధి చేసే విధంగా భారీ శుద్ధి కేంద్రాన్ని రూ.107.71 కోట్లతో ప్రారంభించామన్నారు. ఇప్పుడు తాజాగా విడుదల చేసిన 50కోట్ల రూపాయాలతో రోడ్లు, పార్కులు, డివైడర్లు, వీధి లైట్లను ఏర్పాటు చేయనున్నట్టు చెప్పారు. వచ్చే నెలలో 160కోట్ల రూపాయలతో డ్రైనేజీల నిర్మాణాలు చేపడతామని తెలిపారు. గత ఐదేళ్లలో ఒక్క రోజు కూడా ఇలాంటి పనులు చేయలేదన్నారు. పైగా గతంలో నగరపాలక సంస్థకు వచ్చే డబ్బును కూడా దారి మళ్లించారన్నారు. మళ్లీ ఆ నిధులు కోసం అడుక్కోవాల్సిన పరిస్థితి ఉండేదన్నారు. ఇలా ప్రతి ఏటా వంద కోట్ల రూపాయలు నగరపాలక సంస్థ నుంచి పోయేవన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు వచ్చాక.. స్థానిక సంస్థల నుంచే వచ్చే ఆదాయాన్ని అక్కడే వినియోగించుకునేలా జీఓ ఇచ్చారన్నారు. 62డివిజన్లలోనూ ప్రస్తుతం మేము చేసిన అభివృద్ధి పనులు కనిపిస్తున్నాయన్నారు. అయితే ఇలాంటి వాస్తవాలు చెబితే మాజీ ఎమ్మెల్యే, మాజీ మేయర్ కు రోషం పొడుచుకొస్తోందన్నారు. డంపింగ్ యార్డ్, వంకర టింకర రోడ్లతో కోట్లు కొల్లగొట్టారన్నారు. చేతనైతే మీరు చేసిన వాటి గురించి చెప్పుకోవాలన్నారు. వారు ఇలాగే మాట్లాడితే మా కార్యకర్తలే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో మేము 62 డివిజన్లు, 4పంచాయతీల్లో క్లీన్ స్వీప్ చేస్తామన్నారు. మరోవైపు మెగా డీఎస్సీ ద్వారా ఎలాంటి వివాదాలకు తావులేకుండా 16347ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేస్తే.. వైసీపీ నాయకులు దాని పై విషం చిమ్ముతున్నారన్నారు. పైగా విజయవాడలో శాప్ కార్యాలయం వద్ద వైసీపీ నాయకులు ఉపాధ్యాయులపై దాడి చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తల్లి, తండ్రి తర్వాత మన దేవుళ్లుగా పూజించే ఉపాధ్యాయులను దూషిస్తూ.. కోడిగుడ్లతో దాడులు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ దాడి చేసిన వైసీపీ గూండాలు తగిన మూల్యం చెల్లించుకుంటారన్నారు. వైసీపీ వారికి కచ్చితంగా వచ్చే ఎన్నికల్లో ఆ 11స్థానాలు కూడా మిగలవని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నగర అధ్యక్షుడు సుధాకర్ యాదవ్, ప్రధాన కార్యదర్శి ఫిరోజ్ అహ్మద్, టిడిపి నాయకులు రాజారావు, తొండపునాటి రమేష్, చేపలహరి, సాకే లక్ష్మీ నరసింహ, పొట్లూరి కేశవ నాయుడు, గోపాల్ గౌడ్, ఇస్మాయిల్, నెట్టెం బాలకృష్ణ, కాయగూరల శ్రీధర్, మోహన్ కుమార్, డైరెక్టర్లు పి ఎల్ ఎన్ మూర్తి, పరమేష్, కొండన్న, దాసరి చంద్రకళ, ప్రశాంతి, గీతాంజలి,

## గౌతమ్ రెడ్డిపై లాఠీచార్జ్‌ను ఖండించిన వైఎస్ఆర్ టీయూసీ




**కడప సెప్టెంబర్ 22 కదిలించే వార్త**

డీఎస్సీ స్పోర్ట్స్ కోటా నియామకాల్లో అక్రమాలను నిరసిస్తూ విజయవాడలోని సాప్ కార్యాలయం వద్ద శాంతియుతంగా ఆందోళన చేస్తున్న వైఎస్ఆర్ టీయూసీ రాష్ట్ర అధ్యక్షులు డా. పూనూరు గౌతమ్ రెడ్డిపై పోలీసులు లాఠీచార్జ్ చేయడాన్ని వైఎస్ఆర్ టీయూసీ నాయకులు తీవ్రంగా ఖండించారు. ఈ ఘటనపై కడప ఉమ్మడి జిల్లా అధ్యక్షులు ఎం. జాషువా, నగర అధ్యక్షులు ఎన్. నాగరాజు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీ. శ్రీధర్ తదితరులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం కడప నగరం జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వారు మీడియాతో మాట్లాడుతూ డీఎస్సీ స్పోర్ట్స్ కోటా నియామకాల్లో అవకతవకలపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని, శాంతియుతంగా నిరసన తెలిపే హక్కును గౌరవించాలని డిమాండ్ చేశారు. సమస్యపై చర్చించకుండా ఆందోళనకారులపై పోలీసు చర్యలు తీసుకోవడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జాయింట్స్ కార్యదర్శి ఎస్ మధుసూదన్ రెడ్డి కడప నగర ప్రధాన కార్యదర్శి ఫయాజ్ ఖాన్ గమలాపురం మండల అధ్యక్షులు లింగారెడ్డి పాల్గొన్నారు.

## జిల్లాను అభివృద్ధిలో పరుగులు పెట్టించాము

**-జడ్పీ చైర్మన్ రామ్ గోవిందరెడ్డి**

**కడప సెప్టెంబర్ 22 కదిలించే వార్త**



జిల్లాను అభివృద్ధి పథంలో పరుగులు పెట్టించామని జిల్లా పరిషత్ చైర్మన్ రామ గోవిందరెడ్డి తెలిపారు. మంగళవారం జిల్లా పరిషత్ ఐదేళ్ల కాల ముగింపు సందర్భంగా ప్రతి జిల్లా పరిషత్ త్ సభ్యు లను ఘనంగా సన్మానించారు. సభ్యులు కూడా చివరి సమావేశంలో ఒకరినొకరు తమ అనుభవాలను నెమరు వేసుకుంటూ, బాధను సంతోషాన్ని వ్యక్తపరిచారు. ఈ ముగింపు సమావేశానికి జడ్పీ సీఈఓ తోపాటు ఉద్యోగస్తులు హాజరై చైర్మన్, వైస్ చైర్మన్ ల ను సభ్యులను ఘనంగా సన్మానించారు. అనంతరం ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ నాకిచ్చిన 18 నెలల కాలంలో ఎంతో అభివృద్ధి చేశామని తెలిపారు. మా జిల్లా పరిషత్ కు సంబంధించిన 154 మందికి ప్రమోషన్ కల్పించామని 47 మందికి కారుణ్య నియామకాలు అందించామని 10 తాలూకాలకు 72 కోట్ల నిధులతో రోడ్లు, డ్రైనేజీ బిల్డింగులకు తన శక్తి వంచన లేకుండా పనిచేశానని తెలిపారు. పార్టీలతో సంబంధం లేకుండా జిల్లా అభివృద్ధిని ధ్యేయంగా పనిచేస్తూ అందరి మండలాలను పొందామని తెలిపారు. తక్కువ కాలంలోనే ఎక్కువ పనులు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ఎంపీపీలు నాయకులు ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## కూటమి అభివృద్ధితోనే స్థానిక ఎన్నికల్లో విజయం

**-బిజెపి ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి**

**కడప సెప్టెంబర్ 22 కదిలించే వార్త**



కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చూసి ప్రజలు స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమికి మద్దతుగా నిలుస్తారని బీజేపీ ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి అన్నారు. మంగళవారం ఆర్అండ్‌బీ గెస్ట్‌హౌస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం విద్య, వైద్యం, సంక్షేమ రంగాలకు ప్రాధాన్యత ఇస్తూ ప్రజలకు అన్ని విధాలా మేలు చేస్తోందన్నారు. ప్రభుత్వ పాలనపై ప్రజలు సంతృప్తిగా ఉన్నారని పేర్కొన్నారు. ఎన్నికలు జరిగితేనే కేంద్రం నుంచి నిధులు అందుతాయని తెలిపారు. వివేకానందరెడ్డి కుటుంబానికి అవసరమైన ఆర్థిక సహాయాన్ని అప్పటి ముఖ్యమంత్రి జగన్ సమకూర్చారని ఆరోపించారు. కూటమి నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ఓట్లు అభ్యర్థిస్తారని చెప్పారు. జిల్లాలో ప్రస్తుతం 48 శాతం నీటి లభ్యత ఉందని ఆదినారాయణరెడ్డి తెలిపారు. రానున్న నాలుగు రోజుల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారని, వర్షాల పరిస్థితిని పరిశీలించిన అనంతరం కరువుపై నిర్ణయం తీసుకుంటామని పేర్కొన్నారు. మంత్రి నారా లోకేష్ త్వరగా రెడ్‌బుక్‌ను తెరవాలని ఆయన కోరారు. వైఎస్ వివేకానందరెడ్డి కుమార్తె వైఎస్ సునీత రాజకీయాల్లోకి వస్తే తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని ఆదినారాయణరెడ్డి ప్రకటించారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు జంగాకి వెంకటసుబ్బారెడ్డి, బీరం శ్రీధర్‌రెడ్డి, చేకూరి శారద, బొమ్మన సుబ్బరాయుడు, లక్ష్మీనారాయణరెడ్డి, కళ్యాణ్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

## పూర్వీకుల ఆస్తిని తమకు ఇప్పించాలని బాధితుడి విజ్ఞప్తి

**-బాధితుడు మలిరెడ్డి సుదర్శన్ రెడ్డి**

**కడప సెప్టెంబర్ 22 కదిలించే వార్త**



తమ పూర్వీకులకు చెందిన వ్యవసాయ భూమిని తమకు ఇప్పించి న్యాయం చేయాలని చాపాడు మండలం తిప్పిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన సుదర్శన్ రెడ్డి అధికారులను, ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం కడపలోని వైఎస్ఆర్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. చెన్నూరు మండలం చిన్న మాసుపల్లె గ్రామంలో తమ పూర్వీకులు నివసించేవారని, అక్కడ సర్వే నంబర్ 437లో 2 ఎకరాల 9 సెంట్లు, సర్వే నంబర్ 434లో 72 సెంట్ల వ్యవసాయ భూమి తమ పూర్వీకులకు ఉందని సుదర్శన్ రెడ్డి తెలిపారు. ఈ భూమి కడప నగరంలోని గ్లోబల్ కాలేజీ సమీపంలో ఉందని పేర్కొన్నారు. కొన్ని సంవత్సరాల క్రితం తమ తండ్రి రామకృష్ణారెడ్డి నుంచి సొసైటీ పేరుతో చెప్పి కొమ్మ ప్రవీణ, భార్య కొమ్మ సోమశేఖర్ రెడ్డి పేరుతో భూమిని రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని ఆయన ఆరోపించారు. ఈ విషయంపై తండ్రిని ప్రశ్నించగా, తనకు తెలియదని, మైకంలో తనతో సంతకం చేయించుకున్నారని చెప్పినట్లు తెలిపారు. భూమి విషయంలో ప్రశ్నించినప్పుడు తనను బెదిరించినట్లు కూడా సుదర్శన్ రెడ్డి ఆరోపించారు. ఈ స్థలానికి సంబంధించిన వివాదం గత 14 సంవత్సరాలుగా కోర్టులో కొనసాగుతోందని తెలిపారు. కోర్టు వివాదంలో ఉన్నందున ప్రజలు ఈ స్థలంలో ఎలాంటి నిర్మాణాలు చేపట్టడం, కొనుగోలు చేయడం వంటివి చేయవద్దని సుదర్శన్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ వ్యవహారంపై అధికారులు, ప్రభుత్వం స్పందించి తమకు న్యాయం చేయాలని కోరారు.

## పులివెందుల తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా మరో ముందడుగు



**బీటెక్ రవి పులివెందుల కదిలించే వార్త సెప్టెంబర్ 22**

పులివెందుల ప్రాంత ప్రజలకు నిరంతరాయంగా, సురక్షితమైన తాగునీటిని అందించేందుకు లింగాల మండలం పార్నపల్లి గ్రామం వద్ద రూ.480 కోట్ల అంచనా వ్యయంతో చేపడుతున్న పులివెందుల తాగునీటి సరఫరా పథకం పనులను కడప జిల్లా కలెక్టర్ డా. చెరుకూరి శ్రీధర్ తో కలిసి బీటెక్ రవి పరిశీలించారు. ంజలజీవన్ పథకం ప్రారంభానికి ముందుగా పనుల పురోగతిని సమీక్షించి, మిగిలిన పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటికి కుళాయి పథకం పనులు శరవేగంగా సాగుతున్నాయి..ఎమ్మెల్యే అమిలినేని

☞ మున్సిపాలిటీ అభివృద్ధి చెందాలంటే 5 నుంచిం 10 ఏళ్ళు పడుతుంది

☞ బీటీపీతో పాటు, పేరూరు, పోలవరం, హంద్రీనీవా పనులను ఆపింది వైసీపీ ప్రభుత్వమే

☞ బీటీపీ ఆపింది వైసీపీ ప్రభుత్వమే అది తెలియకుండా రంగయ్య కాంట్రాక్టర్ ఎమ్మెల్యే కదా అని మాట్లాడటం హాస్యాస్పదం

☞ తిమ్మసముద్రం ఇండస్ట్రీయల్ పార్కు నుంచి నూతిమడుగు వరకు 40 కోట్లతో రోడ్డు మంజూరు

☞ వాల్మీకి సర్కిల్ రాష్ట్రంలోనే లేని విధంగా సర్వాంగా సుందరంగా తీర్చిదిద్దుతున్నాం

☞ మున్సిపాలిటీ అభివృద్ధికి హైబ్రిడ్ యాన్యూటీ మోడల్ ద్వారా 200.87 కోట్లతో వర్చువల్ గా ప్రారంభించిన ముఖ్యమంత్రి

☞ 2019 నుంచి 24 వరకు పనిచేసిన మంత్రి ఏనాడు కాలనీల్లో పర్యటించలేదు

☞ కనకదాసు విగ్రహం ఏర్పాటు చేయాలని అదే సామాజిక వర్గానికి చెందిన మంత్రి ఒక్క సారి కూడా ఆలోచించలేదు

☞ కమీషనర్ తప్పుగా నివేదికలు ఇవ్వడం వలనే డంప్ యార్డు పనులు ఆలస్యం అవుతున్నాయి..

☞ డంప్ యార్డు ఉన్న స్థలం కూడా ఏమైనా కబ్జాకు గురైందేమో అన్న సందేహంతోనే రీ సర్వే చేయిస్తున్నాం

☞ కళ్యాణదుర్గం పట్టణంలోనే స్వంత ఇల్లు కట్టుకుంటా...













**కళ్యాణదుర్గం నియోజకవర్గం, కదిలించే వార్త, సెప్టెంబర్ 22 :**

ఎన్నికల ముందు చెప్పిన విధంగానే ప్రధాని నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ సాహకారంతో ప్రతి ఇంటికి కుళాయి ఇచ్చి నీటిని అందించే పథకాన్ని 179 కోట్లతో ప్రారంభించాం ఆపనులు కూడా శరవేగంగా సాగుతున్నాయని, అంతే కాకుండా రోడ్ల నిర్మాణాలకు కూడా నిధులు తీసుకువచ్చి అభివృద్ధికి శ్రీకారం చుట్టామని, మున్సిపాలిటీ పూర్తిగా అభివృద్ధి చెందాలంటే మరో 5 నుంచి 10 ఏళ్ల సమయం పడుతుందని పేర్కొన్నారు..నేడు రాష్ట్ర వ్యాప్తంగా 26 జిల్లాల్లో 123 మున్సిపాలిటీలలో హైబ్రిడ్ యాన్యూటీ మోడల్ ద్వారా అభివృద్ధి కోసం 11,360 కోట్ల రూపాయలతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా వర్చువల్ విధానంలో ప్రారంభం కాగా మున్సిపాలిటీలోని విద్యానగర్ నందు ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు ముఖ్యఅతిథిగా పాల్గొనగ టీడీపీ నాయకులు మున్సిపల్ అధికారుల సమక్షంలో ఘనంగా శంకుస్థాపన మహోత్సవాన్ని నిర్వహించారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమిలినేని మాట్లాడుతూ నాకు ఎలాంటి స్వార్థం లేదని కేవలం మీకు సేవ చేయడం కోసమే పనిచేస్తానని, 19 కోట్ల రూపాయలతో 8.5 కిలోమీటర్ల రోడ్లు, అందమైన మున్సిపల్ కాంప్లెక్స్ కోసం 2.40 కోట్లు, నగరానికి దగ్గర్లో మరో రెండు పార్కుల నిర్మాణం కోసం 1.40 కోట్ల రూపాయలతో చేపడుతున్నామని, ఇప్పటికే ప్రజలకు ఆహ్లాదాన్ని అందించే నగరవనం అందుబాటులోకి వచ్చిందని పేర్కొన్నారు..ఈ ప్రాంత వాసులే నాకు దేవుళ్ళతో సమానమని విద్యానగర్ లో మీ అందరి ముందు ఉండటం నా అదృష్టంగా బావిస్తున్నానని, గతంలో మంత్రిగా పనిచేసిన ఉషాశ్రీ ఏ రోజు కూడా కాలనీల్లో పర్యటించి వారితో మాట్లాడిన దాకలాలు కూడా లేవని అన్నారు.. వైసీపీ అల్లరి మూకలు, రౌడీ షీటర్లు నిన్నటి రోజున ఉపాధ్యాయుల బస్సుపై దాడి చేయడం, అల్లర్లు సృష్టించడం చాలా దారుణమన్నారు.. ఇక అనుకున్న సమయానికి బీటీపీ పూర్తి చేసి నీళ్లు ఇస్తే ముఖ్యమంత్రి ఫోటో ప్రతి రైతు పెట్టుకుంటారు అని చెప్పగా తప్పకుండా పూర్తి చేస్తామని చెప్పారన్నారు.

# ధర్మవరం పట్టణ సమగ్ర అభివృద్ధికి రూ.242.28 కోట్ల మేర అభివృద్ధి పనులు

-కుప్పం నుంచి రాష్ట్రవ్యాప్తంగా హ్యామ్ పనులకు సీఎం చంద్రబాబు శ్రీకారం.. అమరావతి నుంచి వర్చువల్‌గా పాల్గొన్న మంత్రి సత్యకుమార్ యాదవ్

-హ్యామ్‌తో ధర్మవరం అభివృద్ధికి.. రూ.43 కోట్లతో రోడ్లు, డివైడర్లు, పార్కులు, వీధి దీపాలు

-ధర్మవరం రోడ్లకు మహర్దశ.. 25 కి.మీ. సీసీ, 2 కి.మీ. బీటీ రోడ్లకు రూ.43 కోట్లు.. హ్యామ్ కింద మరో రూ.43 కోట్ల పనులు...

-ధర్మవరం పట్టణ రహదారులకు భారీ నిధులు.. 27 కి.మీ. మేర సీసీ, బీటీ రోడ్ల నిర్మాణం

-రహదారులు, డ్రైనేజీ, తాగునీరు, పారిశుద్ధ్యం, పార్కులు, వీధి దీపాల అభివృద్ధికి ప్రాధాన్యం

-అమృత్ పథకాలతో పట్టణ తాగునీటి వ్యవస్థకు మరింత బలోపేతం

-అమృత్ 2.0, అమృత్ ఫేజ్--ఐ, ఫేజ్--2తో తాగునీటి వ్యవస్థకు మరింత బలోపేతం

-రహదారులు, డ్రైనేజీ, తాగునీరు, వాటర్ ట్రీట్‌మెంట్, ఈఎల్ఎస్ఆర్‌లపై ప్రత్యేక దృష్టి

-ఇప్పటికే రూ.104.28 కోట్ల విలువైన పనులు పురోగతిలో.. మరిన్ని పనులు టెండర్, పరిపాలనా అనుమతుల దశలో మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడి..

**అమరావతి, కదిలించే వార్త, సెప్టెంబర్ 22:--**

స్వర్ణాంధ్ర--2047 విజన్‌లో భాగంగా, రాష్ట్రవ్యాప్తంగా 123 పట్టణ స్థానిక సంస్థల్లో రూ.11,359 కోట్లతో హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ (హ్యామ్), ఇతర పథకాల కింద చేపట్టనున్న పట్టణ మౌలిక వసతుల అభివృద్ధి ప్రాజెక్టులను మంగళవారం కుప్పం నుంచి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా శ్రీకారం చుట్టిన కార్యక్రమంలో రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖామాత్యులు, ధర్మవరం ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్ అమరావతి నుంచి వర్చువల్‌గా పాల్గొన్నారు. ఇందులో భాగంగా రూ.43 కోట్ల హ్యామ్ నిధులతో ధర్మవరం పట్టణాభివృద్ధికి సంబంధించిన రోడ్లు, డివైడర్లు, పార్కులు, వీధి దీపాల అభివృద్ధి పనులతో పాటు ధర్మవరం పురపాలక సంఘ పరిధిలో సురక్షితమైన తాగునీటి సరఫరా, పంపింగ్ వ్యవస్థలు, ఈఎల్ఎస్ఆర్‌లు, డ్రైనేజీ వ్యవస్థ, వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్లు, పారిశుద్ధ్య సదుపాయాలు తదితర అవసరమైన మౌలిక వసతులను అందుబాటులోకి తీసుకురావడం లక్ష్యంగా ప్రభుత్వం వివిధ పథకాల ద్వారా గణనీయమైన నిధులను కేటాయించి పనులను చేపడుతోందని మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు.

**-లిహ్యామ్ (హైబ్రిడ్ యాన్యుటీ మోడల్) కింద ధర్మవరం పట్టణానికి రూ.43 కోట్ల పనులు**

రాష్ట్రవ్యాప్తంగా పట్టణ మౌలిక వసతుల అభివృద్ధిలో భాగంగా ధర్మవరం మున్సిపాలిటీకి కూడా హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ (హ్యామ్) కింద రూ.43 కోట్ల విలువైన పనులు కేటాయించబడినట్లు మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. ధర్మవరం పురపాలక సంఘం ప్రగతి నివేదిక ప్రకారం ఈ నిధులతో రోడ్లు, డివైడర్లు, పార్కులు, వీధి దీపాలకు సంబంధించిన అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం ఈ పనులు టెండర్ దశలో ఉన్నట్లు నివేదికలో నమోదైందని మంత్రి సత్యకుమార్ యాదవ్ వివరించారు. కుప్పం నుంచి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హ్యామ్ పనులకు శ్రీకారం చుట్టిన నేపథ్యంలో ధర్మవరం పట్టణానికి కేటాయించిన ఈ రూ.43 కోట్ల పనులు కూడా పట్టణ మౌలిక వసతుల అభివృద్ధిలో కీలకంగా నిలవనున్నాయని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పట్టణ మౌలిక వసతుల కోసం హ్యామ్ విధానాన్ని వినియోగించడం ద్వారా మున్సిపాలిటీలపై తక్షణ ఆర్థిక భారం తగ్గిస్తూ పెద్ద ఎత్తున మౌలిక వసతుల పనులను చేపట్టే అవకాశం ఏర్పడుతుందని తాజా నివేదికలు పేర్కొంటున్నాయని మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు.

**-పట్టణ మౌలిక వసతుల అభివృద్ధికి రూ.43 కోట్ల అర్బన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ నిధులు**

అర్బన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ పథకం కింద కూడా ధర్మవరం పట్టణ అభివృద్ధికి రూ.43 కోట్ల నిధులు మంజూరయ్యాయని మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. ఇందులో భాగంగా పట్టణంలో సుమారు 25 కిలోమీటర్ల మేర సీసీ రోడ్లు, 2 కిలోమీటర్ల మేర బీటీ రోడ్ల నిర్మాణ పనులు మంజూరు చేసినట్లు ఆయన వివరించారు. రహదారి మౌలిక వసతులను మెరుగుపరచడం ద్వారా ప్రజల రాకపోకలకు మరింత సౌకర్యం కల్పించడమే లక్ష్యమని మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు.


**-లిబీపీఎస్ ఌ ఎల్ఆర్ఎస్ నిధులతో రూ.3.90 కోట్లతో 13 పనులు పూర్తి**

బీపీఎస్ ఌ ఎల్ఆర్ఎస్ నిధుల ద్వారా ధర్మవరం పట్టణంలో 13 అభివృద్ధి పనులు చేపట్టి, మొత్తం రూ.390.00 లక్షలు అంటే రూ.3.90 కోట్ల వ్యయంతో పనులను పూర్తి చేసినట్లు మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. లిలి15వ ఆర్థిక సంఘం నిధులతో రూ.4.19 కోట్లతో 17 పనులు పూర్తి

15వ ఆర్థిక సంఘం నిధుల కింద సీసీ కాలువలు మరియు ఇతర మౌలిక వసతులకు సంబంధించిన 17 అభివృద్ధి పనులను రూ.419.73 లక్షలు అంటే రూ.4.19 కోట్లకు పైగా వ్యయంతో పూర్తి చేసినట్లు మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు. అదేవిధంగా 2024--25, 2025--26 సంవత్సరాలకు సంబంధించి 15వ ఆర్థిక సంఘం కింద మరో రూ.367.41 లక్షల విలువైన అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు పంపినట్లు ఆయన వివరించారు.

**-తాగునీటి సరఫరా వ్యవస్థ బలోపేతానికి రూ.2.54 కోట్లతో డీఐ కే9 పైప్‌లైన్**

ఆహుడా మరియు పురపాలక సంఘ సాధారణ నిధుల ద్వారా ధర్మవరం పట్టణ తాగునీటి సరఫరా వ్యవస్థను మెరుగుపరచడానికి డీఐ కే9 పైప్‌లైన్ ఏర్పాటు పనులకు రూ.254.64 లక్షలు అంటే రూ.2.54 కోట్ల మేర నిధులతో టెండర్ ప్రక్రియ పూర్తి చేసినట్లు మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. భవిష్యత్ తాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని సరఫరా వ్యవస్థను మరింత బలోపేతం చేయడానికి ఈ పనులు ఉపయోగపడతాయని ఆయన పేర్కొన్నారు.



**-అమృత్ ఫేజ్--ఐ కింద రూ.17.57 కోట్ల పనులు.. 90 శాతం పూర్తి**

అమృత్ ఫేజ్--ఐ కింద రూ.1,757 లక్షలు అంటే రూ.17.57 కోట్లు మంజూరు కాగా, ఇందిరమ్మ కాలనీ, సిద్ధయ్య గుట్ట ప్రాంతాల్లో ఈఎల్ఎస్ఆర్‌ల నిర్మాణం, యర్రగుంట ప్రాంతంలో నూతన పంప్‌హౌస్ నిర్మాణం, మోటర్ల ఏర్పాటు వంటి పనులు చేపట్టినట్లు మంత్రి సత్యకుమార్ యాదవ్ వివరించారు. ఈ పనుల్లో ప్రస్తుతం సుమారు 90 శాతం పనులు పూర్తయ్యాయని ఆయన తెలిపారు.

**-అమృత్ ఫేజ్--2 కింద రూ.11.18 కోట్ల ప్రజారోగ్య మౌలిక వసతులు**

అమృత్ ఫేజ్--2 (పబ్లిక్ హెల్త్) కింద రూ.1,118 లక్షలు అంటే రూ.11.18 కోట్లు మంజూరయ్యాయని మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు. మారుతినగర్ ప్రాంతంలో నూతన ఈఎల్ఎస్ఆర్, జోన్--2 పంపింగ్ మెయిన్, డెలివరీ లైన్ల నిర్మాణానికి అనుమతులు మంజూరయ్యాయని, ఈ పనులు ప్రస్తుతం సుమారు 90 శాతం పూర్తయ్యాయని ఆయన వివరించారు.

**-అమృత్ 2.0 కింద రూ.31.73 కోట్ల సమగ్ర తాగునీటి ప్రాజెక్టు**

అమృత్ 2.0 కింద రూ.3,173 లక్షలు అంటే రూ.31.73 కోట్లు విలువైన సమగ్ర తాగునీటి ప్రాజెక్టుకు అనుమతులు మంజూరయ్యాయని మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. ఇందులో రోజుకు 10 ఎంఎల్‌డీ సామర్థ్యం కలిగిన వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్, రాంనగర్, గిర్రాజు కాలనీ, శాంతినగర్ ప్రాంతాల్లో ఈఎల్ఎస్ఆర్‌ల నిర్మాణం, అవసరమైన పైప్‌లైన్ల ఏర్పాటు వంటి పనులు ఉన్నాయని ఆయన వివరించారు. ఈ ప్రాజెక్టు ద్వారా ధర్మవరం పట్టణ తాగునీటి సరఫరా వ్యవస్థను మరింత బలోపేతం చేయడంతో పాటు భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా నీటి సరఫరా మౌలిక వసతులను అభివృద్ధి చేసే అవకాశం ఏర్పడుతుందని మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు.

**-పురపాలక సంఘ సాధారణ నిధులతో 58 పనులు పూర్తి**

పురపాలక సంఘ సాధారణ నిధుల ద్వారా సీసీ రోడ్లు, కాలువలు మరియు ఇతర మౌలిక వసతులకు సంబంధించి 58 అభివృద్ధి పనులు చేపట్టి, మొత్తం రూ.222.73 లక్షలు అంటే రూ.2.23 కోట్లకు పైగా వ్యయంతో పూర్తి చేసినట్లు మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. లిలిసద్భావన భవనానికి రూ.50 లక్షలు ఎంపీ ల్యాడ్స్ నిధుల కింద ధర్మవరం పట్టణంలో సద్భావన భవనం నిర్మాణానికి రూ.50 లక్షలు మంజూరైనట్లు మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. లిలిఎస్‌బీఎం 2.0 కింద రూ.21.68 కోట్లతో పారిశుద్ధ్య మౌలిక వసతులు ధర్మవరం పట్టణంలో ఘన, ద్రవ వ్యర్థాల నిర్వహణకు కూడా ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. పురపాలక సంఘం ప్రగతి నివేదిక ప్రకారం ఎస్‌బీఎం 2.0 కింద రూ.21.68 కోట్ల మేర నిధులు కేటాయించబడి, సంబంధిత పనులు పురోగతిలో ఉన్నాయని ఆయన పేర్కొన్నారు.

**-రాష్ట్ర ప్రభుత్వ కేటాయింపులతో రోడ్లు, డ్రైన్ల అభివృద్ధి**

రాష్ట్ర ప్రభుత్వ కేటాయింపుల కింద రూ.5.20 కోట్ల విలువైన రోడ్లు, డ్రైన్లు, పూడికతీత తదితర పనులు పురోగతిలో ఉన్నట్లు ధర్మవరం పురపాలక సంఘం ప్రగతి నివేదికలో పేర్కొనబడిందని మంత్రి సత్యకుమార్ యాదవ్ వివరించారు. లిలియూఐడీఎఫ్--4 కింద రూ.72 కోట్లు, యూసీఎఫ్ ఫేజ్--2 కింద రూ.23 కోట్లు పట్టణ తాగునీటి సరఫరా, డ్రైనేజీ వ్యవస్థలను మరింత బలోపేతం చేయడానికి యూఐడీఎఫ్--4 కింద రూ.72 కోట్ల విలువైన పనులు పరిపాలనా అనుమతుల దశలో ఉన్నాయని, యూసీఎఫ్ ఫేజ్--2 కింద డ్రైనేజీ పనులకు రూ.23 కోట్ల విలువైన పనులు కూడా పరిపాలనా అనుమతుల దశలో ఉన్నాయని మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు.

**-ధర్మవరం పట్టణ అభివృద్ధికి మొత్తం రూ.242.28 కోట్ల మేర సమగ్ర ప్రణాళిక**

ధర్మవరం మున్సిపాలిటీ పరిధిలో తాగునీటి సరఫరా, మురుగునీటి పారుదల, రోడ్లు, డివైడర్లు, పార్కులు, వీధి దీపాలు, పారిశుద్ధ్యం తదితర కీలక పట్టణ మౌలిక వసతుల కోసం అమృత్ 2.0, ఎస్‌బీఎం 2.0, రాష్ట్ర ప్రభుత్వ కేటాయింపులు, హ్యామ్, యూఐడీఎఫ్--4, యూసీఎఫ్ ఫేజ్--2 తదితర పథకాల కింద మొత్తం రూ.242.28 కోట్ల మేర కేటాయింపులు/పనుల వివరాలు ఉన్నాయని మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు. ఇందులో ప్రస్తుతం జరుగుతున్న పనులు, టెండర్ దశలో ఉన్న పనులు, పరిపాలనా అనుమతుల దశలో ఉన్న పనులు ఉన్నాయని ఆయన తెలిపారు. ప్రగతి నివేదిక ప్రకారం ప్రస్తుతం జరుగుతున్న పనుల విలువ రూ.104.28 కోట్లు కాగా, హ్యామ్ కింద రూ.43 కోట్లు టెండర్ దశలో, యూఐడీఎఫ్--4 కింద రూ.72 కోట్లు, యూసీఎఫ్ ఫేజ్--2 కింద రూ.23 కోట్లు పరిపాలనా అనుమతుల దశలో ఉన్నట్లు మంత్రి సత్యకుమార్ యాదవ్ వివరించారు.

**-పట్టణ ప్రజల జీవన ప్రమాణాల మెరుగుదలే లక్ష్యం**

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ధర్మవరం పట్టణ ప్రాంతాల్లో ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను వేగవంతంగా కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు. ధర్మవరం పట్టణానికి సంబంధించిన వివిధ పథకాల కింద మంజూరైన, పురోగతిలో ఉన్న, టెండర్ మరియు పరిపాలనా అనుమతుల దశలో ఉన్న పనులను సమన్వయంతో ముందుకు తీసుకెళ్లి ప్రజలకు వీలైనంత త్వరగా ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. తన నిరంతర పర్యవేక్షణతో ధర్మవరం పట్టణ అభివృద్ధికి సంబంధించిన పనులను వేగవంతంగా పూర్తి చేయడంతో పాటు, పట్టణ ప్రజల అవసరాలకు అనుగుణంగా రహదారులు, డ్రైనేజీ, తాగునీరు, పారిశుద్ధ్యం, పార్కులు, వీధి దీపాలు తదితర మౌలిక వసతులను మరింత మెరుగుపరిచే దిశగా చర్యలు కొనసాగుతాయని ఆయన స్పష్టం చేశారు. ధర్మవరం పట్టణాన్ని సక్రమమైన, సౌకర్యవంతమైన, పరిశుభ్రమైన మరియు ఆధునిక మౌలిక వసతులతో కూడిన అభివృద్ధి చెందిన పట్టణంగా తీర్చిదిద్దే దిశగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలకు ప్రజల సహకారం అవసరమని మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు.

# గురువులపై దాడిచేసిన గొడ్డలిపార్టీ రౌడీ బ్యాచ్ ఎక్కడున్నా వదలం!















- నాపై కోపం ఉంటే తేల్చుకుందాం...రా... టీచర్ల జోలికొస్తే సహించేది లేదు!
- డేట్, టైమ్ ఫిక్స్ చేయి...డిఎస్సీతోపాటు ఎపిపిఎస్సీ, కల్తీ మద్యంపై కూడా చర్చిద్దాం
- నీతి,నిజాయితీలతో బతికిన కుటుంబం మాది... చంద్రబాబుపై ఒక్కటైనా నిరూపించగలిగారా?
- ప్రతిపక్షంలో ఉన్నపుడే భయపడలేదు... ఇప్పుడు భయపడతామా జగన్?!
- రాప్తాడు నియోజకవర్గ పార్టీ కార్యకర్తల సమా

## వేశంలో టిడిపి వర్కింగ్ ప్రెసిడెంట్ లోకేష్

**రాప్తాడు నియోజకవర్గం, కదిలించే వార్త, సెప్టెంబర్ 22 :**

రాప్తాడు: నిన్న శాప్ కార్యాలయం వద్ద విద్యనేర్పే గురువులపై గొడ్డలిపార్టీ రౌడీమూకలు విచక్షణారహితంగా గుడ్లతో దాడిచేశారు. ఈ దాడిలో పాల్గొన్న రౌడీ బ్యాచ్ లో ఏ ఒక్కరినీ వదలిపెట్టం. ఎపిలోనే కాదు, అండమాన్ లో ఉన్నా, ఆస్ట్రేలియా వెళ్లినా పట్టుకొచ్చి జైల్లో వేస్తామని తెలుగుదేశం పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ స్పష్టం చేశారు. రాప్తాడు అసెంబ్లీ నియోజకవర్గ కార్యకర్తల సమన్వయ సమావేశంలో తెలుగుదేశం పార్టీ నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ మాట్లాడుతూ... జగన్ టెన్త్ క్లాస్ తప్పాడు. అందువల్లే టీచర్లపై కక్ష పెంచుకున్నాడు. నిన్న ఉపాధ్యాయులపై రౌడీమూకలను ఉసిగొల్పాడు. ప్రతిపక్షంలో ఉన్నపుడే మేం భయపడలేదు, ఇప్పుడు భయపడతామా? నీతి, నిజాయితీగా బతికిన కుటుంబం మాది. చంద్రబాబుపై తప్పుడు కేసులు పెట్టి 53రోజులు జైలులో పెట్టారు, ఒక్కటైనా నిరూపించ గలిగారా? ఆయనపై పెట్టిన ఒక్క కేసుకూడా నిలబడలేదు. నాపై కోపం ఉంటే నేరుగా రా... టైమ్, డేట్ ఫిక్స్ చెయ్యి, తేల్చుకుందాం. కల్తీ మద్యం, ఎపిపిఎస్సీపై కూడా చర్చిద్దాం. నాపై కోపం ఉంటే నాతో తేల్చుకో. అంతేగానీ ఉపాధ్యాయుల జోలికొస్తే సహించేది లేదని లోకేష్ హెచ్చరించారు.



**-అబద్దానికి ప్యాంటు,షర్టు వేస్తే జగన్!**

అబద్దానికి ప్యాంటు, షర్టు వేస్తే వచ్చే రూపమే జగన్. నిజం చెబితే తల వెయ్యి ఒక్కలు అవుతుందని ఆయనకు శాపం ఉంది. అందుకే ఎప్పుడూ నిజాలు మాట్లాడడు. అయిదేళ్లు ఒక్క డిఎస్సీ ప్రకటించలేదు, ఒక్క జాబ్ క్యాలెండర్ లేదు. ఒక్క ఉద్యోగం ఇవ్వలేదు. 2019 ఎన్నికలకు ముందు నిరుద్యోగ యువతకు ఇచ్చి ఏ ఒక్క హామీని జగన్ నెరవేర్చలేదు. బాబు గారు తొలి సంతకం డిఎస్సీ పైనే చేశారు. దానిని ముందుకు సాగనీయకుండా చేసేందుకు వైసిపి నాయకులు 300 కేసులు వేశారు. ఎక్కడా కోర్టు తప్పుపట్టలేదు. 150రోజుల్లో 16వేల టీచర్ పోస్టులు భర్తీచేశాం. వారందరికీ అమరావతిలో అపాయింట్ మెంట్ లెటర్ ఇచ్చాం. ఏడాది తర్వాత ఇప్పుడు వచ్చి అవినీతి జరిగింది అంటున్నారు.

**-స్థానిక సంస్థల ఎన్నికల్లో నూరుశాతం గెలవాలి**

గత సార్వత్రిక ఎన్నికల్లో 94శాతం సీట్లతో ఘనవిజయం సాధించాం. రాబోయే లోకల్ బాడీ ఎన్నికల్లో నూటికి నూరుశాతం గెలిపించుకోవాల్సిన బాధ్యత కార్యకర్తలదే. వచ్చేనెలలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ కేడర్ సిద్ధంకావాలి. రెండున్నరేళ్ల తర్వాత ప్రజల వద్దకు వెళ్తున్నాం. కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమాలపై ప్రజల్లో చైతన్యం తేవాలి. రాబోయే ఎన్నికల్లో ప్రతి ఓటు కీలకమైంది. చిన్నచిన్న విభేదాలను పక్కనపట్టి ముందుకెళదాం. విజయం కోసం కలసికట్టుగా ముందుకు సాగుదాం. అన్నిస్థానాల్లో కూటమి అభ్యర్థులు గెలిపించేందుకు కార్యకర్తలంతా కార్యోన్ముఖులు కావాలి. డిల్లీనుంచి గల్లీ వరకు ఒకే ప్రభుత్వం ఉంటేనే అభివృద్ధి సాధ్యం. రాష్ట్రంలో టిడిపి, బిజెపి, జనసేన కూటమి ప్రభుత్వం ఉండటం వల్ల మనం కోరిన అన్ని కోర్కెలు ప్రధాని తీరుస్తున్నారు. రాష్ట్రాభివృద్ధి కోసం కలసికట్టుగా ముందుకెళ్లాలి. నోక్రాస్ ఫైర్, నో మిస్ ఫైర్, నో విడాకులు. మనది ఒక పెద్ద కుటుంబం. కుటుంబం అన్నాక సమస్యలు ఉంటాయి. కూర్చొని మాట్లాడుకుని పరిష్కరించుకుందాం.

**-గొడ్డలి పార్టీ అనుబంధ విభాగాలు వేరు!**

మనకు తెలుగు యువత, తెలుగు మహిళ, తెలుగు విద్యార్థి వంటి అనుబంధ విభాగాలు ఉన్నాయి. వైసిపి వాళ్లకు కూడా కొన్ని విభాగాలు ఉన్నాయి. అవి గొడ్డలి, గంజాయి, హిట్ అండ్ రన్, మహిళలను అవమానించడం, టీచర్లపై దాడిచేయడం వంటివి వారి విభాగాలు. మనపార్టీలో పరిటాల శ్రీరామ్ లాంటి అద్భుతమైన యువ నాయకత్వం ఉంది. ప్రజలకు సేవే చేసే నాయకత్వం మనది. వారి పార్టీలో హిట్ అండ్ రన్ లో జైలుకెళ్లిన వాడొకడు, భూకబ్జాలు, నకిలీ పత్రాలు సృష్టించిన వాడు మరొకడు, వరకట్నం కోసం భార్యను వేధించేవాడొకడు ఉన్నారు. గొడ్డలి పార్టీ నాయకత్వానికి, టిడిపి లీడర్ షిప్ కి తేడా ప్రజలు గమనించాలి. చంద్రబాబు మాకు ఓర్పు నేర్పడం వల్లే ఓపిగ్గా ఉన్నాం. లేకపోతే వైసిపి నాయకుల కథ మరోలా ఉండేది. ఎన్టీఆర్, చంద్రబాబు నేర్పిన క్రమశిక్షణ వల్లే నాలుగున్నర దశాబ్దాలుగా ప్రజాసేవలో ముందుకు సాగుతున్నాం. మరో వందేళ్లు ప్రజలకుసేవ చేసేలా పార్టీని పటిష్టం చేసుకోవాల్సిన బాధ్యత మనందరిపైనా ఉంది.

**-రాష్ట్రాభివృద్ధికి ప్రభుత్వ కొనసాగింపు అవసరం**

రాష్ట్రం సర్వతో ముఖాభివృద్ధి సాధించాలంటే ప్రభుత్వ కొనసాగింపు చాలా అవసరం. అహంకారం, ఇగొ వద్దు. 1985 తర్వాత గెలవని నియోజకవర్గంలో 2019లో తొలిసారి ఓడిపోయా. అయిదేళ్లు కష్టపడి ప్రజలతో మమేకమై, వారి మనసు గెలుచుకున్నా. రాష్ట్ర చరిత్రలో మూడవ అత్యధిక మెజారిటీతో గెలిచా. సంక్షేమం, అభివృద్ధితోపాటు ప్రజల మనసు గెలిస్తేనే ఎన్నికల్లో విజయం సాధించగలం. ఏవైనా సమస్యలు ఉంటే కూర్చుని మాట్లాడుకోండి. మీరిచ్చిన ఫీడ్ బ్యాక్ వల్లే కొత్త పెన్షన్లు ఇవ్వాలని నిర్ణయించాం. ప్రజల్లో చైతన్యం తెస్తే మళ్లీ భారీ మెజారిటీతో గెలుస్తాం. వరుసగా ఒకే ప్రభుత్వం రావడం వల్లే ఒరిస్సా, గుజరాత్ లో అభివృద్ధి చెందాయి. రాష్ట్రంలో ఒకసారి మాత్రమే, అది కూడా చంద్రబాబు గారివల్లే వరుసగా టిడిపి గెలిచింది. ప్రతిరూపాయి ఆదాయంలో 94పైసలు జీతాలకే సరిపోతోంది. ఆదాయాన్ని పెంచడంతోపాటు పెద్దఎత్తున సంక్షేమాన్ని అందిస్తున్నాం. వృద్ధులకు 4వేల పెన్షన్, స్త్రీశక్తి, దీపం, నేతన్నల సేవలో, ఆటోవాల సేవలో తదితర పథకాలు అందిస్తున్నాం. ఆర్థిక ఇబ్బందులున్నా సంక్షేమాన్ని ముందుకు తీసుకెళ్తున్నాం.

**-సేవాభావం అనంతపురం బ్లడ్ లోనే ఉంది**

మెడపై కత్తిపెట్టినా ఎత్తిన పసుపు జెండా దించకుండా పోరాడే కార్యకర్తలు టిడిపికే సొంతం. రాప్తాడుకు వచ్చినపుడు నాకు ఘనస్వాగతం పలికిన టిడిపి కార్యకర్తలకు పేరుపేరునా నమస్కారాలు. కళల కాణాచి లేపాక్షి, నెట్టికంటి ఆంజనేయస్వామి ఆలయం, ప్రశాంతి నిలయం కొలువై ఉన్న నేల ఉమ్మడి అనంతపురం జిల్లా. లవ్ ఆల్ సర్వ్ ఆల్ అన్న సత్యసాయి జన్మించిన నేల అనంతపురం. నేను ఒకేసారి ఆయనను కలిశాను. దశాబ్దాల తర్వాత కూడా బాబా ఏ ఆలోచనతో సంస్థను స్థాపించారో ఇటీవల అక్కడ అదే క్రమశిక్షణ, పట్టుదల చూశా. ప్రజలకోసం దశాబ్దాల క్రితం స్థాపితమైన ఆర్ డిటి అనంతపురానికి అద్భుతమైన సేవలందిస్తోంది. సేవ మన బ్లడ్ లోనే ఉంది. అందుకే అన్న ఎన్టీఆర్ అనంతపురం జిల్లాను సొంతం చేసుకున్నారు. హిందూపూర్ ఎమ్మెల్యేగా గెలిపించి ముఖ్యమంత్రిని చేశారు. హరికృష్ణ, బాల మామయ్యలను శాసనసభకు పంపిన ఘనత అనంతపురం జిల్లాదే.

**-పరిటాల కుటుంబంతో దశాబ్దాల అనుబంధం**

పరిటాల కుటుంబంతో మా కుటుంబ అనుబంధం దశాబ్దాల నాటిది. అన్యాయం జరిగిన చోట ఎదురొడ్డి నిలబడాలన్నది ఇరు కుటుంబాల ధ్యేయం. మహిళల జోలికొస్తే తోలు తీయాలన్న లక్ష్యంతో పనిచేశాం. భూస్వాములతో పోరాడి నిరుపేదలకు భూమి పంచారు పరిటాల శ్రీరాములయ్య. ఫ్యాక్షన్ కు ఫుల్ స్టాప్ పెట్టారు పరిటాల రవీంద్ర. తనకు ప్రమాదం ఉందని తెలిసినా కార్యకర్తలను వెంటాడి చంపితే అండగా వెళ్లి, ప్రాణాలను కోల్పోయారు. కాంగ్రెస్, వైసిపిల హయాంలో ఉమ్మడి అనంతపురంలో 164మంది కార్యకర్తలను కోల్పోయాం. చంద్రబాబు గారు కార్యకర్తలు ఫ్యాక్షన్ వైపు వెళ్లకుండా ఎన్టీఆర్ ట్రస్ట్ స్కూలు ఏర్పాటుచేశారు. ప్రతివారం ఎన్టీఆర్ మోడల్ స్కూలుకు వెళ్లి పిల్లల్లో ధైర్యం నింపారు. వారిని ప్రయోజకులను చేసిన ఘనత చంద్రబాబుది.

**-అవినీతిలో "తోపు" కేడర్ ను ఇబ్బందిపెట్టాడు!**

2019 నుంచి 24వరకు రాప్తాడులో ఒక గొడ్డలిపార్టీ దొంగ... అవినీతిలో తోపు టిడిపి కేడర్ ను ఇబ్బంది పెట్టాడు. తప్పుడు కేసులు బనాయించాడు. ఒక్కసారి నిర్ణయం తీసుకుంటే తగ్గేది లేదు, కార్యకర్తలు ఎదురొడ్డి పోరాడారు. ఎన్ని కేసులు పెట్టినా భయపడలేదు. నాపై 23కేసులు పెట్టారు. పోరాటం మన బ్లడ్ లో ఉంది. రాప్తాడు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసింది తెలుగుదేశం. వైసిపి హయాంలో ఒక్క అభివృద్ధి లేదు. ఒకవైపు దాడులు, మరో వైపు అవినీతి రాజ్యమేలాయి. ప్రజల ఆశీర్వాదంతో తిరిగి సునీతమ్మను గెలిపించిన ఘనత రాప్తాడు ప్రజలది. మనమంతా ప్రజలకు అండగా నిలబడాలి. కలసికట్టుగా పోరాడాలి. జాకీ లాంటి సంస్థలను గత ప్రభుత్వంలో తరిమేశారు. ప్రశ్నిస్తే కేసులు పెట్టారు. పార్టీ కేడర్ పై పెట్టిన దొంగ కేసులు తొలగించే బాధ్యత నాది. ఇప్పటికే 80శాతం తప్పుడు కేసులు తొలగించాం. కొన్ని కోర్టువరకు వెళ్లాయి. న్యాయనిపుణుల సహకారంతో ఎన్నికల్లోపు ఆ కేసులు కూడా తీయించే బాధ్యత నాది.

**-కార్తకర్తే అధినేత నినాదం ఆచరణలో చూపుతున్నాం!**

ఇటీవల కేంద్ర కార్యాలయంలో జరిగిన లీడర్ షిప్ కాంక్లేవ్ లో ప్రతి సమావేశంలో జై కార్యకర్త అనాలని పిలుపునిచ్చాం. 2025 కడప మహానాడులో కార్యకర్తే అధినేత నినాదాన్ని తీసుకోవడమేగాక, ఆచరణలో అమలుచేస్తున్నాం. నేను, బాబు గారు ఏ కార్యక్రమానికి వెళ్లినా కార్యకర్తను కలిశాకే వెళ్తున్నాం. తోట చంద్రయ్య, అంజిరెడ్డి తాత, మంజుల, చెన్నుపాటి గాంధీ మనకు స్ఫూర్తి ప్రదాతలు. మెడపై కత్తి పెట్టి వారి నాయకుడికి జై కొట్టమంటే చంద్రయ్య జై చంద్రబాబు అని ప్రాణాలొదిలారు. చట్టాన్ని సవరించి, చంద్రయ్య కుమారుడికి ప్రభుత్వ ఉద్యోగం ఇచ్చిన ఘనత తెలుగుదేశం పార్టీది. కార్యకర్తల త్యాగాలను చంద్రబాబు మరువరు. కార్యకర్తల కోసం ప్రమాద బీమా తెచ్చాం. దేశంలో ఎక్కడా లేనివిధంగా రూ.175 కోట్లు కార్యకర్తలకు అందించి ఆదుకున్నాం. కార్యకర్తల ఆరోగ్యం చూసుకునే బాధ్యత నాది. క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్చార్జిలకు రక్తపరీక్షలు చేయిస్తే 75శాతం మందికి ఆరోగ్యం సరిగాలేదు. అందరూ పరీక్షలు చేయించుకోండి. ఆరోగ్యం బాగుంటే కుటుంబసభ్యులు బాగుంటారు, పార్టీ బాగుంటుంది. ఆరోగ్య సమస్యలున్న వారికి మందులు కూడా ఉచితంగా అందిస్తాం.

**-కష్టపడి పనిచేస్తే పదవులు వెదుక్కుంటూ వస్తాయి**

పార్టీలో సంస్కరణల కోసం నేను పార్టీలో అంతర్గతంగా పోరాటం చేశా. జిల్లా నుంచి పార్లమెంటు పార్టీ వ్యవస్థ కోసం మూడు పొలిట్ బ్యూరో సమావేశాల్లో నా వాదన విన్పించా. సీనియర్లు, జూనియర్లను గౌరవిస్తాం. పనిచేసే వారిని గుర్తిస్తాం. అందుకే మై టిడిపి యాప్ తెచ్చాం. మీరు చేస్తున్న ప్రతి కార్యక్రమం అప్ డేట్ చేయండి. రాష్ట్రవ్యాప్తంగా 45రోజుల్లో డోర్ టు డోర్ చేసిన ఘనత మన పార్టీది. మీరు ప్రజల చుట్టూ తిరగండి, పదవులు మిమ్మల్ని వెదుక్కుంటూ వస్తాయి. పనిచేయకుండా పదవులు రావాలంటే కుదరదు. పార్టీ ఇచ్చిన కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాలి. కార్యకర్తలంతా గుర్తు పెట్టుకోవాలి. ఆర్థిక ఇబ్బందులున్నా సంక్షేమ పథకాలను ముందుకు తీసుకెళ్తున్నాం. 10వేల పోస్టులతో మెగా జాబ్ క్యాలెండర్ ప్రకటించాం. ఫైటర్ జెట్ నుంచి రాయల్ ఎన్ ఫీల్డ్ వరకు ఎన్నో పరిశ్రమలు రాయలసీమకు తెచ్చాం. నిజం గడపదాటేసరికి అబద్ధం ప్రపంచాన్ని చుట్టి వస్తుంది, మనం చేసిన అభివృద్ధి, సంక్షేమంతోపాటు గొడ్డలిపార్టీ తప్పుడు ప్రచారాలను సమర్థవంతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత పార్టీ కార్యకర్తలపై ఉంది. పార్టీ పిలుపు ఇచ్చిన ప్రతి ప్రోగ్రామ్ చేయండి, మిమ్మల్ని వెదికి నామినేటెడ్ పదవులు ఇస్తాం. వడ్డెర సామాజికవర్గానికి చెందిన రమాదేవిని ఎమ్మెల్సీని చేశాం. ఆమె అడగకపోయినా వెదికి బాబుగారు పదవి ఇచ్చారు. మండలపార్టీ అధ్యక్షురాలు, క్లస్టర్ ఇన్చార్జి ని పొలిట్ బ్యూరో సభ్యులను చేశాం. మీరు చేసే కార్యక్రమాలు పార్టీకి తెలియజేయండి. మిమ్మల్ని గుర్తించే బాధ్యత మాది.

**అప్పర్ పెన్నార్ నిర్వాసితులకు పరిహారం అందిస్తాం**

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రాజెక్టుల వారీగా ఒక్కొక్కటిగా పూర్తిచేస్తూ వెళ్తున్నాం. వెలుగొండ నిర్వాసితులకు 800 కోట్లు చెల్లించడమేగాక ఆ ప్రాజెక్టును పూర్తిచేసి, 7 టిఎంసిల నీరు అందించిన ఘనత మన ప్రభుత్వానిది. ఒక్కొక్కటిగా అన్ని ప్రాజెక్టులూ పూర్తిచేస్తాం. అప్పర్ పెన్నార్ రైతులకు పరిహారం అందజేస్తాం. ఇరిగేషన్ మంత్రితో మాట్లాడి నిధులు కేటాయిస్తాం. మన ప్రాంతానికి పరిశ్రమలు, ఉద్యోగాలు రావాలి. పెట్టుబడులు తేవడంలో స్థానిక నాయకత్వానికి కూడా బాధ్యత ఉంది. విద్యాశాఖకు సంబంధించి సునీతమ్మ చేసిన అభ్యర్థనలను ప్రాధాన్యత క్రమంలో పూర్తిచేస్తామని మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో మంత్రి ఎస్.సవిత, హిందూపూర్ ఎంపి బికె పార్థసారధి, ఎమ్మెల్యే పరిటాల సునీత, ధర్మవరం ఇన్చార్జి పరిటాల శ్రీరాం, హిందూపురం పార్లమెంటు పార్టీ ప్రెసిడెంట్ ఎంఎస్ రాజు, ప్రధాన కార్యదర్శి హనుమప్ప, జోనల్ కోఆర్డినేటర్ రెడ్డెప్పగారి శ్రీనివాసరెడ్డి, జిల్లాపార్టీ ఎన్నికల పరిశీలకులు ఏరాసు ప్రతాపరెడ్డి, సోమిశెట్టి వెంకటేశ్వర్లు, రాప్తాడు నియోజకవర్గ అబ్జర్వర్ పద్మలతారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి నారా లోకేష్ కు స్వాగతం పలికిన, ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్



**పుట్టపర్తి, కదిలించే వార్త, సెప్టెంబర్ 22 :**
ఉమ్మడి అనంతపురం జిల్లా పర్యటనకు విచ్చేసిన తెలుగుదేశం పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, ఐటి మరియు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ని పుట్టపర్తి విమానాశ్రయ నందు సహచర ప్రజాప్రతినిధులతో కలిసి స్వాగతం పలికిన అనంతపురం శాసనసభ్యులు దగ్గుపాటి ప్రసాద్

## మంత్రి నారా లోకేష్ కు స్వాగతం పలికిన

**-రాష్ట్ర కార్యదర్శి పత్తికొండ నియోజకవర్గం అబ్జర్వర్ వడ్డే సిమెంట్ పోలన్న**



**శ్రీ సత్య సాయి జిల్లా,, కదిలించే వార్త, సెప్టెంబర్ 22 :**
ఉమ్మడి అనంతపురం జిల్లా పర్యటనకు విచ్చేసిన తెలుగుదేశం పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, ఐటి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ని పుట్టపర్తి విమానాశ్రయ నందు ఘన స్వాగతం పలికిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి పత్తికొండ నియోజకవర్గం అబ్జర్వర్ వడ్డే సిమెంట్ పోలన్న

## మంత్రి నారా లోకేష్ కు స్వాగతం పలికిన, జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, ఆర్టీసీ జోనల్ చైర్మన్ పూల నాగరాజు



**పుట్టపర్తి, కదిలించే వార్త, సెప్టెంబర్ 22 :**
ఉమ్మడి అనంతపురం జిల్లా రాప్తాడు నియోజకవర్గ పర్యటనకు విచ్చేసిన తెలుగుదేశం పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, ఐటి మరియు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ని పుట్టపర్తి ఎయిర్ పోర్ట్ నందు సహచర ప్రజాప్రతినిధులతో కలిసి స్వాగతం పలికిన అనంతపురం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, ఆర్టీసీ జోనల్ చైర్మన్ పూల నాగరాజు

**మంత్రి నారా లోకేష్ కు స్వాగతం పలికిన, సహచర ప్రజాప్రతినిధులతో కలిసి స్వాగతం పలికిన అనంతపురం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, ఆర్టీసీ జోనల్ చైర్మన్ పూల నాగరాజు**





**పుట్టపర్తి, కదిలించే వార్త, సెప్టెంబర్ 22 :**
ఉమ్మడి అనంతపురం జిల్లా రాప్తాడు నియోజకవర్గ పర్యటనకు విచ్చేసిన తెలుగుదేశం పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, ఐటి మరియు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ని పుట్టపర్తి ఎయిర్ పోర్ట్ నందు సహచర ప్రజాప్రతినిధులతో కలిసి స్వాగతం పలికిన అనంతపురం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, ఆర్టీసీ జోనల్ చైర్మన్ పూల నాగరాజు

## శ్రీవారి దివ్య ప్రసాదం స్వీకరించిన వైయస్సార్సీపీ అనంతపురం జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ పెమ్మక చెన్నకేశవరెడ్డి.







**గుంతకల్లు, కదిలించే వార్త, సెప్టెంబర్ 22:**
తిరుమల తిరుపతి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆశీస్సులు, దివ్య ప్రసాదాన్ని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అనంతపురం జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ పెమ్మక చెన్నకేశవరెడ్డి కి గుంతకల్లు నియోజకవర్గ విద్యార్థి విభాగం అధ్యక్షులు నక్కా నారప్ప ఘనంగా అందజేశారు. ఈ సందర్భంగా తిరుపతి పుణ్యక్షేత్రం నుండి తెచ్చిన శ్రీవారి లడ్డూ ప్రసాదాన్ని చెన్నకేశవరెడ్డి కి అందించి, శాలువా కప్పి సత్కరించారు. స్వామి వారి కృపతో చెన్నకేశవరెడ్డి మరిన్ని ప్రజా సేవ కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించాలని, నియోజకవర్గంలో పార్టీని మరింత ముందుకు తీసుకెళ్లాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సుదర్శన్ రెడ్డి పరమేష్ మరియు పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు విద్యార్థి విభాగం సభ్యులు పాల్గొని శ్రీవారి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## ఈవీఎం గోడౌన్ల వద్ద పటిష్టమైన భద్రత ఉండాలి

**-జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్..**
**-ఈవీఎం గోడౌన్లను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్..**



**అనంతపురం, కలెక్టరేట్, కదిలించే వార్త, సెప్టెంబర్ 22 :**
ఈవీఎం గోడౌన్ల వద్ద పటిష్టమైన భద్రత ఉండాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఆదేశించారు. మంగళవారం అనంతపురం నగరంలోని పాత ఆర్డీఓ కార్యాలయం కాంపౌండ్ పక్కనున్న ఈవీఎం గోడౌన్లను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు త్రైమాసిక తనిఖీల్లో భాగంగా ఈవీఎంలను భద్రపరిచిన గోడౌన్లను జిల్లా కలెక్టర్ తనిఖీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఈవీఎం గోడౌన్ వద్ద భద్రతా చర్యలను, లాక్ బుక్ లను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈవీఎం గోడౌన్ల వద్ద లోటుపాట్లు లేకుండా భద్రతా చర్యలను చేపట్టాలని, ఏ ఇబ్బంది లేకుండా చూసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ ఏ.మాలోల, ఎన్నికల విభాగం డిప్యూటీ తహసిల్దార్ కనకరాజ్, వైఎస్ఆర్సిపి ప్రతినిధి శ్రీనివాసరావు, ఆమ్ ఆద్మీ ప్రతినిధి మసూద్ వలి, కాంగ్రెస్ ప్రతినిధి ఇమామ్, సిపిఐ(ఎం) ప్రతినిధి రామాంజనేయులు, బిజెపి శ్యామ్ ప్రసాద్, సీనియర్ అసిస్టెంట్ శామ్యూల్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు న్యాయం చేసింది, చేయబోయేది కూడా టీడీపీనే













**-వడ్డెర్లను గుర్తించిన ఏకైక పార్టీ టీడీపీ.. ఎమ్మెల్యే దగ్గుపాటి**
**-వడ్డెర్ల ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్**
**-రమాదేవి కి ఎమ్మెల్సీ పదవి ద్వారా ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారు..ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్**

**అనంతపురం, కదిలించే వార్త, సెప్టెంబర్ 22 :**
బీసీలకు గతంలో న్యాయం చేసింది.. రేపు న్యాయం చేసేది తెలుగుదేశం పార్టీ మాత్రమేనని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. అనంతపురం నగర శివారులోని ఎంవైఆర్ ఫంక్షన్ హాల్లో ఎమ్మెల్సీ దళవాయి రమాదేవి ఆధ్వర్యంలో జరిగిన వడ్డెర్ల ఆత్మీయ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వడ్డెర్లకు అత్మీయ శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే ఇటీవల ఎమ్మెల్సీగా నియమితులైన రమాదేవి ని ప్రత్యేకంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన గెలుపులో వడ్డెర్ల పాత్ర కూడా ఎంతో ఉందన్నారు. ఆ రోజు అనంతపురంకి కొత్తగా వచ్చిన తనను ఆదరించిన వారిలో వడ్డెర్లు కూడా ఉన్నారన్నారు. వడ్డెర సమాజానికి మన రాష్ట్ర అభివృద్ధిలో ఎంతో గొప్ప పాత్ర ఉందని... రోడ్లు, భవనాలు, చెరువులు, కాలువలు, రాయి పనులు, నిర్మాణ రంగం---ఇలా ఎన్నో రంగాల్లో వడ్డెర సోదరులు తమ శ్రమతో రాష్ట్ర అభివృద్ధికి తోడ్పడ్డారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని ప్రభుత్వం వడ్డెర్ల సంప్రదాయ వృత్తిని గుర్తించి, వారికి ఆర్థికంగా ఎదగడానికి అవకాశాలు కల్పించే దిశగా నిర్ణయాలు తీసుకుంటోందన్నారు. క్వారీ రంగంలో వడ్డెర్లకు తీసుకొచ్చిన 33 శాతం ప్రత్యేక కేటాయింపు ద్వారా వారి సంప్రదాయ వృత్తికి ఒక కొత్త ఆర్థిక బలం కల్పించే ప్రయత్నం జరుగుతోందన్నారు. అదేవిధంగా ఆదరణ-3 ద్వారా ఆధునిక పనిముట్లు, యంత్రాలు అందించడం, బీసీ యువతను స్వయం ఉపాధి, ఎంఎస్ఎంఈ రంగాల వైపు తీసుకెళ్లే చర్యలు కూడా ఎంతో ఉపయోగకరంగా ఉంటాయన్నారు. వడ్డెర్ల పిల్లలు ఉన్నత విద్య చదవాలని.. ఇంజనీర్లు, డాక్టర్లు, ప్రభుత్వ అధికారులు, వ్యాపారవేత్తలు కావాలన్నారు. వడ్డెర సమాజం కూడా రాజకీయంగా, సామాజికంగా, ఆర్థికంగా మరింత బలపడాలన్నారు. అందుకే ఎన్నికలలో వడ్డెర కులానికి ఇచ్చిన మాట ప్రకారం వడ్డెర ఆడబిడ్డకు ఎమ్మెల్సీ పదవి కేటాయించారన్నారు. స్థానిక సంస్థల్లో బీసీలకు 34% రిజర్వేషన్ కల్పిస్తోందని.. ఇది బీసీల పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు కి, మంత్రి నారా లోకేష్ కి, టీడీపీకి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు.

## ప్లాస్టిక్ వినియోగంపై విస్తృత తనిఖీలు -- రూ.1 లక్ష 49 వేల కు పైగా జరిమానాలు







**అనంతపురం, కార్పొరేషన్, కదిలించే వార్త, సెప్టెంబర్ 22 :**
అనంతపురము నగరంలో నిషేధిత సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగం, విక్రయాలపై మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నగరం మొత్తం విస్తృతంగా తనిఖీలు జరిపారు. మున్సిపల్ కమిషనర్ ఆదేశాల మేరకు, మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ డా. రాజా రవీంద్రనాథ్ చౌదరి ఆధ్వర్యంలో పాతూరు ప్రాంతంలో ప్లాస్టిక్ తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో సుమారు 15 దుకాణాలను తనిఖీ చేసి, నిషేధిత సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగం, విక్రయాలకు సంబంధించి నిబంధనల మేరకు చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా రూ.1 లక్ష 49 వేల కు పైగా జరిమానాలు విధించారు. ఈ సందర్భంగా మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ మాట్లాడుతూ, అనంతపురము నగరాన్ని ప్లాస్టిక్ రహిత నగరంగా తీర్చిదిద్దే దిశగా నగరంలోని అన్ని ప్రాంతాల్లో తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని తెలిపారు. నిషేధిత సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను వినియోగించడం, విక్రయించడం చేయకుండా వ్యాపారులు సహకరించాలని సూచించారు. ఇకపై కూడా ప్లాస్టిక్ వినియోగం, విక్రయాలపై కఠినంగా తనిఖీలు నిర్వహించి, నిబంధనలు ఉల్లంఘించే వారిపై జరిమానాలతో పాటు నిబంధనల ప్రకారం తదుపరి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు, వ్యాపారులు ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి పర్యావరణ పరిరక్షణకు సహకరించాలని, స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన అనంతపురము నగర నిర్మాణంలో భాగస్వాములు కావాలని మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ విజ్ఞప్తి చేశారు. ఈ తనిఖీలకు నగరంలోని 6 సర్కిల్ లకు సంబంధించిన శానిటరీ ఇన్స్పెక్టర్లు మరియు సంబంధిత శానిటేషన్ సెక్రటరీలు పాల్గొనడం జరిగినది.

## గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న యువ క్రికెటర్లను గుర్తించడమే లక్ష్యం





**-అందుబాటులో ఉన్న వనరులను సద్వినియోగం చేసుకోండిలి**
**-మచ్చా రామలింగారెడ్డి -చైర్మన్, క్రికెట్ అభివృద్ధి కమిటీ, =ఃు**

**అనంతపురం, కదిలించే వార్త, సెప్టెంబర్ 22 :**
జిల్లాలో ప్రతిభ ఉన్న యువ క్రికెటర్లు ఎందరో ఉన్నారనిఅనంతపురం జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ప్రతిభ ఉన్న యువ క్రికెటర్లను గుర్తించి ప్రోత్సహించి వారిని రాష్ట్రస్థాయి జాతీయస్థాయి క్రికెటర్లను తయారు చేయాలన్న లక్ష్యంతోనే ఆర్డిటి సంస్థ ఆధ్వర్యంలో రూరల్ క్రికెట్ టాలెంట్ హంట్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతున్నదని ప్రతిభ ఉన్న యువ క్రికెటర్లందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని ఉపయోగించుకోవాలని మచ్చా రామలింగారెడ్డి చైర్మన్ ఆర్డిటి క్రికెట్ డెవలప్మెంట్ కమిటీ పిలుపునిచ్చారు గ్రామీణ ప్రాంతాల్లోని ఉద్భవిస్తున్న క్రికెట్ ప్రతిభను గుర్తించి, వారిని తీర్చిదిద్ది, వారికి అండగా నిలిచేందుకు 'రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్ట్' (=ఃు) చేపట్టిన 'రూరల్ క్రికెట్ టాలెంట్ హంట్' కార్యక్రమం, అందుబాటులో ఉన్న వనరులను వినియోగించుకోవడం మరియు క్రమం తప్పకుండా క్రికెట్ సాధన చేయడం యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెబుతోందని =ఃు క్రికెట్ అభివృద్ధి కమిటీ చైర్మన్ మచ్చ రామలింగ రెడ్డి తెలిపారు. ఈ ఎంపిక కార్యక్రమంలో ఆత్మకూరు =ఃు ిూాజ కృష్ణయ్య, సెలెక్టర్లు డి. ప్రదీప్, ఎస్.జె. షకీర్, ఎస్. ప్రవీణ్ కుమార్ రెడ్డి, =ఃు కోఆర్డినేటర్ ప్రవీణ్ మరియు కోచ్ జి. హరినాథ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా, మొత్తం 40 మంది అభ్యర్థులు ఎంపిక ప్రక్రియకు హాజరయ్యారని మచ్చ రామలింగ రెడ్డి తెలిపారు. అనంతపురంలో శిక్షణా శిబిరాలు మరియు మ్యాచ్‌లను నిర్వహించడం ద్వారా గ్రామీణ ప్రతిభను గుర్తించి వారి నైపుణ్యాలను మెరుగుపరచడానికి =ఃు కట్టుబడి ఉందని, క్రీడాకారులు ఈ అవకాశాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని ముఖ్య అతిథి సూచించారు. ఆత్మకూరులో సహజసిద్ధమైన క్రీడా ప్రతిభ పుష్కలంగా ఉందని, అథ్లెటిక్స్ ద్వారా చాలా మంది ప్రభుత్వ ఉద్యోగాలు సాధించారని ఆత్మకూరు =ఃు ిూాజ కృష్ణయ్య పేర్కొన్నారు; అలాగే అనంతపురంలో క్రీడల అభివృద్ధికి =ఃు సమర్థవంతంగా కృషి చేస్తోందని ఆయన అన్నారు. క్రీడల పట్ల తనకు వ్యక్తిగత ఆసక్తి ఉందని మోంచో ఫెర్రర్ పేర్కొంటూ, అనంతపురం మరియు సత్యసాయి జిల్లాల్లో జరుగుతున్న అద్భుతమైన కృషిని ప్రశంసించారు; గ్రామీణ ప్రాంతాల్లోని దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు ఈ 'టాలెంట్ హంట్' ఎంతో ప్రయోజనకరమైన కార్యక్రమమని ఆయన అభిప్రాయపడ్డారు. శుభాకాంక్షలు.

# విద్యార్థులను ఆప్యాయంగా పలకరించిన మంత్రి లోకేష్





**-మధ్యాహ్న భోజనం నాణ్యతపై ఆరా**

**ధర్మవరం, కదిలించే వార్త, సెప్టెంబర్ 22 :**
ధర్మవరం: అనంతపురం జిల్లా రాప్తాడు పర్యటన ముగించుకుని పుట్టపర్తి విమానాశ్రయానికి బయలుదేరిన విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్.. దారిమధ్యలో శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాల వద్ద వేచి ఉన్న విద్యార్థులను చూసి తన కాన్వాయ్ ను నిలిపారు. పాఠశాల నుంచి ఇంటికి తిరిగి వెళ్తున్న విద్యార్థులతో కొంత సమయం గడిపారు. వారితో ఆప్యాయంగా మాట్లాడారు. పాఠశాలలో మధ్యాహ్న భోజనం, చిక్కీ నాణ్యత ఎలా ఉందని ఆరా తీశారు. గతంలో కంటే బాగుందని విద్యార్థులు సమాధానం ఇచ్చారు. ఈ సందర్భంగా విద్యార్థుల యోగక్షేమాలను మంత్రి అడిగి తెలుసుకున్నారు. బాగా చదువుకుని తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఈ సందర్భంగా మంత్రి ఆకాంక్షించారు.

# తమ్ముడు పరిటాల శ్రీరామ్ కు మొదట బర్త్ డే విషెష్ చెప్పింది నేనే







**-మంత్రి నారా లోకేష్**

**రాప్తాడు నియోజకవర్గం, కదిలించే వార్త, సెప్టెంబర్ 22 :**

రాప్తాడు సభలో మంత్రి నారా లోకేష్ ఆసక్తికర వ్యాఖ్యలు ఉదయం లేవగానే మొదటి మెసేజ్ నా తమ్ముడు శ్రీరామ్ కు పెట్టాను ఎన్టీఆర్, పరిటాల విగ్రహాల ఆవిష్కరించడం నా అదృష్టం నాకు ఈ అవకాశాన్ని కల్పించిన నాతల్లి పరిటాల సునీతకు కృతజ్ఞతలు నా వెంట నడిచిన నా తమ్ముడు శ్రీరామ్ ను ఎప్పటికీ గుర్తుంటాడు ధర్మవరంలో మా కార్యకర్తలు నాపై చూపిన ప్రేమ.. చేతి మీద గాట్ల రూపంలో ఉన్నాయి రాప్తాడులో మా కార్యకర్తలు అలా చేయకుండానే స్వాగతం పలికారు పరిటాల శ్రీరామ్ కు బర్త్ డే విషెష్ చెప్పడం మర్చిపోయానని కొందరు నాతో అన్నారు కానీ ఉదయం లేవగానే ఆయనకు మెసేజ్ పెట్టిన సంగతి వారికి తెలియదు

## పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి నేతృత్వంలో మంత్రి నారా లోకేష్‌కు పుట్టపర్తి విమానాశ్రయంలో టీడీపీ శ్రేణులు ఘన స్వాగతం




**పుట్టపర్తి, కదిలించే వార్త, సెప్టెంబర్ 22:**

రాష్ట్ర యువ నేత రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కు పుట్టపర్తి విమానాశ్రయంలో పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి నేతృత్వంలో టీడీపీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. మంగళవారం ఉదయం 8.45 గంటలకు పుట్టపర్తి సత్యసాయి విమానాశ్రయానికి చేరుకున్న మంత్రి నారా లోకేష్‌కు ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పుష్పగుచ్ఛం అందించి సాదరంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి అనంతపురం జిల్లాకు చెందిన రాష్ట్ర మంత్రి సవితమ్మ ,హిందూపురం ఎంపీ పార్థసారథి ,ఎమ్మెల్యేలు ఎమ్మెస్ రాజు, దగ్గుపాటి వెంకటప్రసాద్ బండారు శ్రావణి ,ఎంపీ, ఎమ్మెల్సీలు, మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ చౌదరి ,టీడీపీ ప్రజాప్రతినిధులు ముంటిమడుగు కేశవరెడ్డి, ఆలం నరస నాయుడు కూటమి పార్టీల ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొని మంత్రి నారా లోకేష్‌కు ఘన స్వాగతం పలికారు. మంత్రి నారా లోకేష్‌కు స్వాగతం పలికేందుకు పుట్టపర్తి నియోజకవర్గం నుంచి పెద్ద సంఖ్యలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, తెలుగు తమ్ముళ్లు విమానాశ్రయానికి తరలివచ్చారు. దీంతో సత్యసాయి పుట్టపర్తి విమానాశ్రయ పరిసర ప్రాంతాలు సందడిగా మారాయి. నారా లోకేష్ రాక సందర్భంగా పుట్టపర్తి నియోజకవర్గ టీడీపీ శ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది. నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి ఆయనకు ఘన స్వాగతం పలికారు.

# జర్నలిస్టుల కోసం పుట్టపర్తిలో ఉచిత మెగా వైద్య శిబిరం

**-శ్రీ సత్యసాయి జిల్లాలో సెప్టెంబర్ 26న ప్రత్యేక కార్యక్రమం**
**-వైదేహి, స్విమ్స్, బసవతారకం ఆసుపత్రుల నిపుణులచే వైద్య పరీక్షలు**
**-క్యాన్సర్ ప్రారంభ గుర్తింపునకు ప్రత్యేక స్క్రీనింగ్ పరీక్షలు**
**-రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ గారి ప్రత్యేక సహకారంతో**
**-జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్**

**పుట్టపర్తి, కదిలించే వార్త, సెప్టెంబర్,22:**

సమాజ శ్రేయస్సు కోసం నిరంతరం శ్రమించే జర్నలిస్టుల ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరియు గౌరవనీయ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ గారి ప్రత్యేక సహకారంతో పుట్టపర్తిలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నారు. ఈ వైద్య శిబిరం 2026, సెప్టెంబర్ 26న పుట్టపర్తిలోని 'సాయి ఆరామం ఫంక్షన్ హాల్' నందు ఉదయం నుండి ప్రారంభమవుతుంది. ఈ మెగా వైద్య శిబిరంలో దేశంలోనే ప్రముఖ వైద్య సంస్థలైన వైదేహి హాస్పిటల్ (బెంగళూరు), స్విమ్స్ - SVIMS (తిరుపతి), మరియు బసవతారకం ఇండో-అమెరికన్ క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్ కు చెందిన పలువురు ప్రముఖ స్పెషలిస్ట్ మరియు సూపర్ స్పెషలిస్ట్ వైద్య నిపుణులు పాల్గొని జర్నలిస్టులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి, తగిన సలహాలు మరియు సూచనలు అందించనున్నారు. జర్నలిస్టుల ఆరోగ్య స్థితిని సమగ్రంగా పరిశీలించడానికి ఈ క్రింది ముఖ్యమైన పరీక్షలు ఉచితంగా నిర్వహించబడతాయి. CG,2D Echo,X-Ray Ultrasound Scan, Mammography ఇతర వివిధ స్పెషాలిటీ మరియు సూపర్ స్పెషాలిటీ వైద్య తనిఖీలు క్యాన్సర్ స్క్రీనింగ్‌కు ప్రత్యేక ప్రాధాన్యత,ప్రస్తుత కాలంలో పెరుగుతున్న ఆరోగ్య సమస్యలను దృష్టిలో ఉంచుకుని, ఈ శిబిరంలో క్యాన్సర్ వ్యాధిని ప్రారంభ దశలోనే గుర్తించే (Early Detection & Screening) ఉచిత ప్రత్యేక పరీక్షలకు ప్రాధాన్యత ఇస్తున్నారు. బసవతారకం మరియు ఇతర ఆసుపత్రుల నిపుణులు అందించే ఈ స్క్రీనింగ్ ద్వారా అవసరమైన వారికి తదుపరి వైద్య చికిత్సలపై స్పష్టమైన మార్గదర్శకత్వం చేస్తారు. జర్నలిస్టులందరికీ ఆహ్వానం: వృత్తిగత ఒత్తిడిలో తమ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేసే ప్రింట్, ఎలక్ట్రానిక్ మరియు డిజిటల్ మీడియా జర్నలిస్టులు ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరుతున్నారు.



శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్

# ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం పై... జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్లతో కలిసి సమీక్షించిన సత్యసాయి జిల్లా ప్రత్యేక అధికారి శ్రీనివాసులు ఐఏఎస్




**పుట్టపర్తి, కలెక్టరేట్, కదిలించే వార్త, సెప్టెంబర్ 22:**

శ్రీ సత్యసాయి జిల్లాకు ఓటర్ల జాబితా సవరణపై రాష్ట్ర ఎన్నికల సంఘం నియమించిన ప్రత్యేక అధికారి, ఉద్యానవన మరియు పట్టు పరిశ్రమల శాఖ డైరెక్టర్ డా. కె. శ్రీనివాసులు, ఐఏఎస్ మంగళవారం జిల్లాలో పర్యటించారు. ఈ సందర్భంగా జిల్లాలో జరుగుతున్న ఓటర్ల జాబితా (ఎలక్టోరల్ రోల్) ప్రత్యేక సవరణ కార్యకలాపాలను, సంబంధిత రికార్డులను ఆయన సవివరంగా పరిశీలించి సమగ్ర సమీక్ష నిర్వహించారు

పోలింగ్ కేంద్రాల తనిఖీ: ᐟర్యటనలో భాగంగా రోల్ అబ్జర్వర్ ముందుగా 157-హిందూపురం అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని చిలమత్తూరు మండలం, కోడూరు పోలింగ్ కేంద్రం ((PS No.. 283) ను సందర్శించారు. అనంతరం 158-పెనుకొండ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని గోరంట్ల మండలం పోలింగ్ కేంద్రం (PS No. 247) ను తనిఖీ చేశారు. ఈ కేంద్రాల్లో క్షేత్రస్థాయిలో జరుగుతున్న ఓటర్ల నమోదు, మార్పులు, చేర్పుల ప్రక్రియను ఆయన నేరుగా పరిశీలించారు.

నోటీసుల జారీ ඏ విచారణ ప్రక్రియ: ఫారమ్‌లకు సంబంధించి క్షేత్రస్థాయి విచారణలు మరియు నోటీసుల బట్వాడా. క్లెయిమ్‌లు ඏ అభ్యంతరాలు: కొత్త ఓటర్ల దరఖాస్తులు, తొలగింపులు, సవరణలపై వచ్చిన క్లెయిమ్‌లు మరియు అభ్యంతరాల స్వీకరణ. ఆధార పత్రాల సేకరణ: సహాయ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారులు (AEROs) మరియు బిఎల్‌ఓలు సేకరిస్తున్న నమూనాలు, ఆధారాల పరిశీలన. రిజిస్టర్ల నిర్వహణ: క్షేత్రస్థాయిలో బిఎల్‌ఓలు, అధికారులు నిర్వహిస్తున్న సంబంధిత రిజిస్టర్లను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఇఆర్‌ఓలు, ఏఇఆర్‌ఓలతో ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం: పోలింగ్ కేంద్రాల తనిఖీ అనంతరం, రోల్ అబ్జర్వర్ జిల్లాలోని అందరు ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారులు (EROs) మరియు అసిస్టెంట్ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారులతో (AEROs) ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. సమయపాలన ඏ గడువు: నోటీసులు, క్లెయిమ్‌లు మరియు అభ్యంతరాల విచారణ శాతాన్ని పెంచి, ఎన్నికల సంఘం నిర్దేశించిన గడువులోగా 100ల% పరిష్కరించాలని జ=ాలకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఆర్ఓ లాగిన్ పత్రాల పరిశీలన: లాగిన్ నందు అందుబాటులో ఉన్న విచారణ పత్రాలను పరిశీలించి, ఎక్కడా అస్పష్టతకు తావులేకుండా పత్రాలు, ఆధారాలు స్పష్టంగా ఉన్నాయో లేదో నిర్ధారించుకోవాలని సూచించారు. నిబంధనల అమలు: ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం లేకుండా ఎన్నికల కమిషన్ నిర్దేశించిన విధివిధానాలు (SOPs) మరియు కాలపరిమితులను ఖచ్చితంగా పాటించాలి. పారదర్శకత: అర్హులైన ప్రతి పౌరుడికి ఓటు హక్కు కల్పించడం, అనర్హుల దరఖాస్తులను నిబంధనల ప్రకారం నిరాకరించడం ద్వారా ఓటర్ల జాబితా యొక్క ఖచ్చితత్వం మరియు సమగ్రతను కాపాడాలని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎలక్టోరల్ విభాగ అధికారులు, సంబంధిత నియోజకవర్గాల ERO\T, AEROలు, మరియు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## ఈనెల 23, 24వ తేదీలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు అనంతపురం జిల్లా పర్యటన..

**-జిల్లాలో పర్యటించనున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు ఉండవల్లి గాంధీ బాబు, చల్లా మధుసూదన్ రావు..**
**- జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్..**



**అనంతపురం, కలెక్టరేట్, కదిలించే వార్త, సెప్టెంబర్ 22**

ఈనెల 23, 24వ తేదీలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు అనంతపురం జిల్లాలో పర్యటించనున్నారని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ (APSCPCR) సభ్యులు ఉండవల్లి గాంధీ బాబు, చల్లా మధుసూదన్ రావు జిల్లా పర్యటనకు రానున్నారని తెలిపారు. ఈనెల 23వ తేదీన ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 01:00 గంట వరకు ట్రైబల్ వెల్ఫేర్ హాస్టల్స్, ఐసిడిఎస్ కేంద్రాలు, కేజీబీవీలు మరియు సిసిఐలను తనిఖీ చేస్తారు. మధ్యాహ్నం 01:30 గంటల నుంచి 02:00 గంటల వరకు ఎన్జీవోలతో ఇంటరాక్ట్ అవుతారు. మధ్యాహ్నం 02:00 గంటల నుంచి సాయంత్రం 05:00 గంటల వరకు జిల్లాలో అంగన్వాడీ కేంద్రాలు, హెల్త్ సెంటర్లను తనిఖీ చేస్తారు మరియు ప్లాంటేషన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. రాత్రికి వారు జిల్లాలో బస చేస్తారు. - ఈనెల 24వ తేదీన ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 01:00 గంట వరకు జిల్లాలో ప్రభుత్వ మరియు ప్రైవేట్ పాఠశాలలను తనిఖీ చేస్తారు. మధ్యాహ్నం 02:00 గంటల నుంచి సాయంత్రం 05:00 గంటల వరకు అనంతపురం కలెక్టరేట్ లో ఉమెన్ డెవలప్మెంట్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్, జువైనల్ జస్టిస్ బోర్డ్, ఫుడ్ సేఫ్టీ, డిఎంహెచ్ఓ, డిసిహెచ్ఎస్, డిఇఓ, పిడి ఎస్ఎస్ఏ, రెవెన్యూ శాఖ, పిఆర్, ఎంఎయుడి, విద్యాశాఖ, సోషల్ వెల్ఫేర్, బీసీ వెల్ఫేర్, ఎస్టీ, ఎస్సీ వెల్ఫేర్, మైనార్టీ వెల్ఫేర్, లేబర్, విభిన్న / వార్డు చైల్డ్ మ్యారేజ్ ప్రివెన్షన్ మైనార్టీ కమిటీ, పోలీస్, ఆర్టీవో రూరల్, వాటర్ సప్లై, మున్సిపల్, పంచాయతీరాజ్, తదితర శాఖల జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహిస్తారు. అనంతరం 05:30 గంటలకు అనంతపురం జిల్లా నుంచి బయలుదేరి అన్నమయ్య జిల్లాకు వెళతారు.

ప్రస్తుత వాతావరణ పరిస్థితులలో వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులు రైతులకు కొండంత భరోసా కల్పించాలి

# జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్



**పుట్టపర్తి, కదిలించే వార్త, సెప్టెంబర్ 22:**

ప్రస్తుత వర్షపాత పరిస్థితుల్లో వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులు రైతులకు సంపూర్ణ భరోసా కల్పించాలని గౌరవ జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ గారు స్పష్టం చేశారు. మంగళవారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలు నందు జిల్లాలో గత మూడు రోజులుగా కురుస్తున్న సానుకూల వర్షాల నేపథ్యంలో వ్యవసాయ మరియు అనుబంధ శాఖల అధికారులతో ఆయన ప్రత్యేక సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.

**-ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...**

వర్షాలను సద్వినియోగించుకుని రైతులు ఏ ఒక్క పొలాన్నీ ఖాళీగా ఉంచకుండా, ప్రత్యామ్నాయ పంటలైన ఉలవ, పెసర, అలసంద మరియు జొన్న పంటలు వేసుకునేలా చూడాలి. వీటికి సంబంధించిన విత్తనాలను అన్ని రైతు సేవా కేంద్రాలలో వెంటనే సిద్ధంగా ఉంచి, పంపిణీ ప్రారంభించాలి. ఇకపై రైతు సేవా కేంద్రమే "టోటల్ పాయింట్" గా వ్యవహరిస్తుంది. ప్రతి సంక్షేమ, సాంకేతిక కార్యక్రమం ఇక్కడి నుంచే పర్యవేక్షించబడుతుంది. అధికారులు రైతులకు నిరంతరం అందుబాటులో ఉంటూ సలహాలు అందించాలి. వ్యవసాయంలో డ్రోన్ల వినియోగం మరియు కృత్రిమ మేధ (AI) సాంకేతికతను రైతులకు చేరువ చేయాలి. నీటి నిల్వ పెంచేందుకు మైక్రో ఇరిగేషన్, ఇంకుడు గుంతల ప్రాముఖ్యతను వివరిస్తూ రైతులు తమ అనుకూలత ప్రకారం వాటిని నిర్మించుకునేలా ప్రోత్సహించాలి.ప్రతి మండల వ్యవసాయ అధికారి తమ పరిధిలోని కనీసం ఒక రైతుచేత ఆత్యుత్తమ ఆధునిక సాగు పద్ధతులను ఆచరింపజేసి, ఆ వివరాలను సమగ్రంగా డాక్యుమెంట్ చేయాలి.నేల సారాన్ని కాపాడేందుకు బయోచార్ (Biochar) వాడకాన్ని విస్తృతంగా ప్రోత్సహించాలి. ప్రతి మండలంలో పంటలలో దీని వినియోగాన్ని ప్రత్యక్షంగా చూపించి మిగిలిన రైతుల్లో అవగాహన పెంచాలి. ఐసిడిపి శాఖ సహకారంతో ఖాళీ భూముల్లో భూసార రక్షణకు హాఫ్ మూన్ (Half-Moon) మోడల్ వర్క్ ప్రోత్సహించాలి.ప్రస్తుత వర్షాలతో రబీ సీజన్ ఆశాజనకంగా మారనుంది. ఇప్పటి నుంచే పంటల ఉత్పాదకతను పెంచేందుకు అవసరమైన అన్ని రకాల చర్యలు తీసుకోవాలి.ఉద్యానవన శాఖ ద్వారా పాలిహౌస్లు, నర్సరీలు మరియు ఇంకుడు గుంతల ఏర్పాటుకు ప్రాధాన్యం ఇవ్వాలి. పట్టు పరిశ్రమ శాఖ తక్కువ ఖర్చుతో కూడిన షెడ్ల నిర్మాణంపై రైతుల్లో పెద్ద ఎత్తున ప్రచారం కల్పించాలి.రైతు మిత్ర గ్రూపులను మరింత బలోపేతం చేసి, సేవలందించడం వేగవంతం చేయాలి. శాఖల వారీగా అధికారులకు నిర్దిష్ట లక్ష్యాలను (Targets) నిర్దేశించి, వాటి సాధనకు కృషి చేయాలని ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి కృష్ణయ్య, ఐసిడిపి అధికారి విజయకుమార్, పశు సంవర్ధక శాఖ అధికారి బ్రహ్మేదేవ, పట్టు పరిశ్రమ శాఖ అధికారి శోభారాణి,నీటిపారుదల శాఖ అధికారి గురుమూర్తితో పాటు జిల్లా వ్యాప్తంగా ఉన్న సహాయ వ్యవసాయ సంచాలకులు (ADA), ఉద్యాన శాఖ అధికారులు మరియు వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ (APSSDC) ఆధ్వర్యంలో మరియు ప్రభుత్వ డిగ్రీ కళాశాల, సహకారంతో శ్రీ సత్యసాయి జిల్లాలోని బుక్కపట్నం లోని మరియు ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు నిరుద్యోగ యువత కోసం 24-09-2026 తేదీన జాబ్ మేళా నిర్వహించబడుతుంది.**

**శ్రీ సత్య సాయి జిల్లా., కదిలించే వార్త, సెప్టెంబర్ 22 :**

ఈ జాబ్ మేళాలో మొత్తం 10 కంపెనీలు పాల్గొంటున్నాయి. 10th, Inter, Diploma, Degree, PG అర్హత కలిగిన, 18--35 సంవత్సరాల మధ్య వయస్సు ఉన్న అభ్యర్థులు హాజరు కావచ్చు. అభ్యర్థులకు నెలకు ?15,000--?25,000 వరకు జీతం లభిస్తుంది. ఉద్యోగావకాశాలు Penukonda, Hindupur, Palasamudram, Ananthapur, Bangalore ప్రాంతాలలో ఉంటాయన్నారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు కింది లింక్ ద్వారా నమోదు చేసుకోవాలి: https://naipunyam.ap.gov.in/dashboard/module-drilldown?cardTypeRresume&fromPageRhome-page&keyRResume ఆసక్తి కలిగిన యువతీ, యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగ పరచుకోవాలని జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి హరికృష్ణ తెలియజేశారు ఇతర వివరాలకు క్రింది నెంబర్ 7981541994 ను సంప్రదించగలరు. జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ కార్యాలయం శ్రీ సత్య సాయి జిల్లా.



Printed, Published, Owend by Neeruganti Shashikala& Printed at Sreenivasa Offset Printers D.No 12-73-A, Sai Nagar, Anantapur (DE)APTEL/RNI NO/2021/81405 & Published at D. NO. 12-73-A, Sal Nagar. Anantapur. ANANTAPUR (DE).(A.P) Editior Neeruganti Shashikala Cell: 6303427710